17-2Pg1exHMNWJQE.qxd:17-2Pg1exHMNWJQE.qxd 01/01/01 9:45 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు, fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-2-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 16 పేజీలు: 12 వెల: 6.50

హిందూ సమాజం ఐక్యంగా ఉండాలి: భగవత్ 9లో

అమెరికా మద్దతు లేకుంటే మనుగడ కష్టమే

## కొత్త బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం

- జలవనరుల శాఖనుంచి రూ. 26,977 కోట్ల ప్రతిపాదనలు
- కార్యాలయాల్లో ఫైళ్ల క్లియరెన్స్ వేగం పెంచాలి
- వాట్సప్ గవర్నెన్స్‌కు అన్ని శాఖల సహకారం అవసరం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** బడ్జెట్‌లో అన్నిరంగాలకు పూర్తి ప్రాధాన్యతను కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని దృష్టిలో ఉంచుకుని,రాష్ట్ర ఫైనాన్స్ పరిస్థితులను బేరీజు వేసుకుని నూతన ఆర్థిక ప్రణాళిక ఉంటుందన్నారు.ఆ మేరకు ఆయన మీడియాతో ఇష్టాగోష్టిలో వెల్లడించారు.బడ్జెట్‌లో నిధులు అధికంగా కేటాయించాలని జలవనరుల శాఖ నుంచి వత్తిడి ఉందన్నారు.పోలవరంతో సహా నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పనుల కోసం ఒత్తిడి పెరుగుతోంది. ఇందుకు సంబంధించి ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిల నుండి 1,785 పనులను తక్షణమే చేపట్టాలని కోరుతూ అధికారులకు లేఖలు అందినట్లు సమాచారం ఉందన్నారు.. వీటిని పూర్తి చేయడానికి రూ.26,977 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారన్నారు.

ఇటీవల ఈ ప్రతిపాదనలను జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి తమ దృష్టికి కూడా తీసుకుని వచ్చారన్నారు. అందువలన పూర్తిస్థాయిలో పరిశీలించేందుకు మంత్రుల కమిటీని వేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మంత్రులకు సహకరించేందుకు కార్యదర్శులతో మరో కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ కమిటీలు తమ దృష్టికి వచ్చిన వినతుల్లో తక్షణం చేయాల్సిన పనులు ఏమిటన్న అంశాన్ని పరిశీలించనున్నాయని తెలిపారు. జిల్లాలు, నియోజక వర్గాల ప్రాధాన్యతలో ఏ పనులు చేపట్టాలనేది కార్యదర్శుల కమిటీ సిఫార్సు చేస్తుందన్నారు. ప్రతిపాదనల్లో ఒంగోలు సిఇ పరిధిలో రెండు పనులకు రూ.40 కోట్లు అవసరం అవుతాయని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెకు(ఎన్ఎస్‌పి) కాలువల కింద 16 పనులకు రూ.94 కోట్లు, కర్నూలు సిఇ పరిధిలో 10 పనులకు రూ.4,997 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదనలు ప్రభుత్వానికి అధికారులు సమర్పించారు.

మైనర్ ఇరిగేషన్(ఎంఐ) పరిధిలో 131 పనులకు రూ.3,764 కోట్లు, కృష్ణా డెల్టా సిస్టమ్స్ పరిధిలో 664 పనులకు రూ.6,405 కోట్లు, గోదావరి డెల్టా సిస్టమ్స్ పరిధిలో 867 పనులకు రూ.4,297 కోట్లు అవసరం ఉంటుందని ప్రతిపాదనలు ఇచ్చారు. నార్త్ కోస్ట్ పరిధిలో 16 పనులకు రూ.2.4 కోట్లు, కడప సిఇ పరిధిలో మూడు పనులకు రూ.41 కోట్లు, అనంతపురం పరిధిలో 20 పనులకు రూ.5,761 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదనలు వచ్చాయి. తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలో 56 పనులకు రూ.1,571 కోట్లు మొత్తంగా రూ.26,977 కోట్లు అవసరం ఉంటుందన్నది అధికారులు అంచనా! ఆర్థికశాఖ మాత్రం తక్షణ అవసరాలకు మాత్రమే నిధులను సర్దుబాటు చేస్తామని చెప్పినట్లు సమాచారం.ఇదే విషయాన్ని సిఎం చంద్రబాబు పరోక్షంగా >>2

## వచ్చేస్తోంది.. ఐపిఎల్ 2025



మార్చి 22 నుంచి మే 25దాకా 65 రోజుల్లో 74 మ్యాచ్‌లు

హైదరాబాద్‌లో ఏడు, వైజాగ్‌లో రెండు మ్యాచ్‌లు

షెడ్యూల్ విడుదల చేసిన ఐపిఎల్

**ముంబయి, ఫిబ్రవరి 16:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ 2025 18వ ఎడిషన్ పూర్తిస్థాయి షెడ్యూలు విడుదలచేసారు. మార్చి 22నుంచి మే 25వరకూ ఐపిఎల్ 2025 సీజన్ క్రికెట్ అభిమానులను అలరిస్తోంది. మొత్తం74 మ్యాచ్‌లు 65 రోజులపాటు జరుగుతాయని ఐపిఎల్ కమిటీ ప్రకటించింది. తొలిమ్యాచ్ మార్చి 22న డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కత్తా నైట్‌రైడర్, రాయల్ ఛాలెంజర్స్ మధ్య ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభం అవుతుంది. అలాగేమార్చి 23న ఉప్పల్ వేదికగా హైదరాబాద్ రాజస్థాన్ జట్లమధ్య పోరు ఉంటుంది. విశాఖలోని అంతర్జాతీయ క్రికెట్ మైదానానికి రెండు మ్యాచ్‌లు కేటాయిస్తూ ఐపిఎల్ కమిటీ నిర్ణయించింది. మార్చి 24న ఢిల్లీ, లక్నో, మార్చి 30న ఢిల్లీ హైదరాబాద్ జట్లమ్యాచ్‌లు ఈస్టేడియంలో జరుగుతాయి. కొత్తవేదికల్లోకూడా మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఐపిఎల్ 2025 సీజన్‌లో గతంలోవలే 10 వేదికల్లో జరుగుతాయి. అలాగే ఈసారి ఐపిఎల్ మ్యాచ్‌లకు >>2

## దళితుల సంక్షేమమే లక్ష్యం

### వారి హక్కులు హరించిన గత ప్రభుత్వం

దళిత యువకుని కిడ్నాప్ చేసిన వల్లభనేని సాక్ష్యాలతో దొరికాడు..

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోండి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** దళితుల సంక్షేమాన్ని గత ప్రభుత్వ విస్మరించడంతో పాటుగా,వారిపై అక్రమదాడులు చేయించిందని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మాజీ సిఎం జగన్ దళితులపట్ల నిర్లక్ష్యంతో వ్యవహరించారన్నారు.అరాచకాలను ప్రశ్నించిన, దళితులపై జగన్ పార్టీ నాయకులు అక్రమ కేసులు పెట్టి, చట్టవిరుద్ధంగా వారిపై దాడులు చేసారన్నారు. అక్కడితో ఆగకుండా వారిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేసారన్నారు. దళితుల హక్కుల గురించి, సంక్షేమగురించి మాట్లాడే హక్కు జగన్‌కు ఎక్కడిదన్నారు. వల్లభనేని వంశీ ఒక దళిత యువకుడిని కిడ్నాప్ చేసి,చిత్రహింసలకు గురి చేసాడన్నారు.ఈ ఘటనలో వంశీకి అండగా జగన్ నిలవడం పలు అనుమానాలకు ఆస్కారం ఇస్తుందన్నారు. పక్కా సాక్షాలతో వంశీ దొరికాడని దీనికి జగన్ ఏం బదులు చెబుతాడన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో సిఎం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, కార్యకర్తల సంక్షేమంపై ప్రధానంగా చర్చించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు సమావేశంలో చంద్రబాబు నిర్ణయించారు.

ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. నేరస్థులు రాజకీయ ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికే పెనుముప్పు అని సిఎం పునరుద్ఘాటించారు.. రాష్ట్రంలో గత 5 ఏళ్ల ప్రజాస్వామ్యం ఖూనీ చేసిన వారు ఇప్పుడు కొత్త దారులు వెతుక్కుంటున్నారని అన్నారు. ఒక అబద్ధాన్ని పదే పదేచెప్పి నిజమని నమ్మించాలన్నది వారి తాపత్రయమని మండిపడ్డారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు వారు వెనుకాడరని స్పష్టం చేసారు.

నా దళితులు నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలని వెల్లడించారు. ఆటవిక రాజ్యంలోనే దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరుగుతాయని మనది ప్రజాస్వామ్యం, ఇక్కడంతా చట్టపరంగానే పరిపాలన సమర్థంగా నడుస్తుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్ని సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ మెజారిటీతో ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌లను గెలిపించాలని తెలిపారు. పార్టీ కార్యకర్తల సంక్షేమంపై సిఎం ఆరా తీశారు. ఇప్పటి వరకూ కార్యకర్తల సంక్షేమానికి ఎంత ఖర్చు పెట్టింది, చెల్లించాల్సినవి ఇంకెన్ని ఉన్నాయనే అంశాలను చర్చించారు.

బిసిలపై దాడులు, హత్యలు చేసిన వారిపై విచారణ వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ అంశాన్ని తమ మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. సబ్ కమిటీ నివేదిక రాగానే బిసి రక్షణ చట్టాన్ని అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 2014- 19 మధ్య నాటి టిడిపి ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13కాపు భవనాలను మంజూరు >>2



18 మంది మృతికి కారణమైన న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లోని తొక్కిసలాట దృశ్యం - '5' లో

## న్యూఢిల్లీ ఘటనతో.. యుపి, బీహార్, ఎంపి రైల్వే స్టేషన్లకు అలర్ట్

### రద్దీ క్రమబద్ధీకరణకు చర్యలు

**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 16:** మహాకుంభ్‌మేళాకు వచ్చేభక్తుల తొక్కిసలాటతో 18 మంది మృతిచెందిన సంఘటనతో యూపిలోని మహాకుంభ్ నగర్‌కు వచ్చేయాత్రీకుల భద్రతకు రైల్వేశాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. మహాకుంభ్ నగర్‌కు వచ్చే యాత్రీకుల వాహనాలను దూరప్రాంతాల్లోనే నిలిపివేస్తున్నారు. బలసాన్, బైర్వానా, సోట్టియాగ్, దర్భంగాల సమీపంలో భారీరద్దీ ఏర్పడింది. 15 నిమిషాల జర్నీకి మూడు గంటలుపడుతోంది. మహాకుంభ్‌కు వచ్చే మధ్యప్రదేశ్ రేవా వాహనాలు ప్రయాగరాజ్‌కు వస్తున్నవి కూడా 24 గంటల సమయం పడుతోంది. ఇదిలా ఉంటే న్యూఢిల్లీ స్టేషన్‌లో >>2




- UDGAM పోర్టల్‌పై నమోదు చేసుకోండి.
- ఖాతాదారుని పేరు, బ్యాంక్(ల) పేరు మరియు జన్మదినం, ప్యాన్ కార్డ్ మొదలైనటువంటి వివరాలను ఉపయోగించి వెతకండి.

UDGAM అనేది ఒక అన్వేషణ సౌకర్యం మాత్రమే. క్లెయిమ్ చేయబడని డిపాజిట్లను ఆయా బ్యాంక్(ల) నుండే క్లెయిమ్ చేసుకోవలసి ఉంటుంది.

UDGAM పోర్టల్‌పై బ్యాంక్‌ల జాబితా లభిస్తుంది.

మరిన్ని వివరాల కొరకు https://rbikehtahai.rbi.org.in/ud సందర్శించండి
ఈ సందేశంపై అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకి వ్రాయండి

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in



కృష్ణవేణి నాటి చిత్రం ఇప్పటి చిత్రం

## అలనాటి మేటినటి కృష్ణవేణి కన్నుమూత

**తడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తెలుగు ప్రజల ఆరాధ్యదైవం నందమూరి తారకరామారావుకు మొట్టమొదటి పారితోషికం తన చేతులు మీదుగా అందించిన చిత్తజల్లు కృష్ణవేణి శత వసంతాలు పూర్తి చేసుకున్న తర్వాత ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో వయోభారంతో >>2

## వస్త్ర ఎగుమతుల లక్ష్యం రూ.9 లక్షల కోట్లు

### భారత్ టెక్స్ సభలో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** వస్త్రపరిశ్రమ ఎగుమతులు పెంచడమే లక్ష్యంగా కేంద్రం కార్యాచరణ అమలు చేస్తోందని, ఈరంగంలో వార్షిక ఎగుమతులను 2030 కంటే ముందే రూ.9 లక్షల కోట్ల లక్ష్యం సాధించగలమని ప్రధాని నరేంద్రమోడీ ధీమా వ్యక్తంచేసారు. రాజధానిలో ఈనెల 14నుంచి 17వరకూ జరుగుతున్న భారత్ టెక్స్ కార్యక్రమంలో ఆయన ఆదివారం పాల్గొని మాట్లాడారు. టెక్స్‌టైల్స్ రంగానికి బ్యాంకులు సహకారం అందించాలని దీనివల్ల ఉపాధి పెంచేందుకు సహకరించాలనికోరారు. ప్రపంచంలోనే ఆరో అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా >>2

## 'నెయ్యి' టెండర్లలో 'రింగ్ మాస్టర్'లు ఎవరు?

### ఇద్దరు ముఖ్యులకు నోటీసులు జారీ

కేసు నేడు కొత్తమలుపు తిరిగే అవకాశం, మరికొందరు అరెస్టు?



**తిరుమల, ఫిబ్రవరి 16ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారిలడ్డూల తయారీకి అవసరమైన నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకుని చివరకు కల్తీనెయ్యి పంపిన కేసు విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కల్తీనెయ్యి పాపంలో ఎవరున్నారనే అంశంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టిన సిబిఐ సిట్ అధికారులు ఇప్పటికే పాత్రధారులైన ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తర ప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒ అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాలను అరెస్టుచేయడం, ఐదురోజులు కస్టడీకి తీసుకోవడం తెలిసిందే.వీరిని తిరుపతి అలిపిరిలోని పాత ఎస్వీబిసి కార్యాలయం ప్రాంగణం భవనంలోని పైఅంతస్థులో ప్రత్యేక గదుల్లో ఉంచి వేర్వేరుగా సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురలీరాంభా ప్రశ్నలతో కూడిన విచారణ చేపట్టారు. విచారణలో చాలావరకు పొంతనలేని సమాధానాలు ఇవ్వడం, తమకు గుర్తులేదు, అప్పట్లో ఎవరో చెప్పారు, మేం నెయ్యిపంపాము అనే వివరాలు ఇవ్వడంతో సిబిఐ సిట్ అధికారులు ఖంగుతినే పరిస్థితి నెలకొంది. >>2

## వేసవిలో విద్యుత్ కోతలుండవు..

### - సిఎస్ విజయానంద్

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ దృష్ట్యా నాణ్యమైన కరెంటు సరఫరా అందించేందుకు కలిసి కట్టుగా చర్యలు చేపట్టాలని విద్యుత్ సంస్థలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశించారు. విద్యుత్ సంస్థల అధికారులతో విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు. వేసవికాలంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 13,700 మెగావాట్లకు చేరుకోనుందని, రోజువారీ డిమాండ్ 260 మిలియన్ యూనిట్లు (ఎంయు) పెరుగుతుం దన్నారు. దీనిని అందుకునేందుకు జెన్‌కో ప్రధానపాత్రపోషించాలని చెప్పారు. బొగ్గు కొనుగోలు, రవాణా విషయంలో >>2



ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద ఆదివారం అత్యధికంగా పుణ్యస్నానాలకు వచ్చిన భక్తులు

# వేసవిలో విద్యుత్ కోతలుండవు..

>> ప్రభుత్వం జెన్‌కోకు పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రిడ్ డిమాండ్‌లో 5053 శాతం వరకు విద్యుత్ సరఫరా చేయడంలో జెన్‌కో చేసిన నిరంతర కృషిని విజయానంద్ ప్రశంసించారు. అదనంగా స్వాప్ ఒప్పందాలు, ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్లు, స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్ల ద్వారా అవసరమైన విద్యుత్‌ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రానున్న ఆరేళ్లలో పునరుత్పాదక విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని సాధించేందుకు రాష్ట్రం ప్రణాళికలు రూపొందించిందని వెల్లడించారు. రూ.85,727 కోట్ల విలువైన పర్యావరణ అనుకూల విద్యుత్ ప్రాజెక్టులు ఇప్పటికే ఆమోదించబడ్డాయని పేర్కొన్నారు. వీటిలో 1,376 మెగావాట్ల సోలార్, విండ్ ప్రాజెక్టులు, మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్, 11,000 టన్నుల బయోగ్యాస్ ఉత్పత్తి కూడా ఉన్నాయన్నారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్) పథకం కింద 1000 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్‌ను మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆర్‌డిఎస్‌ఎస్‌లో భాగంగా ఎపిఇపిడిసిఎల్, ఎపిసిపిడిసిఎల్ పరిధిలో ఏర్పాటుచేసిన స్మార్ట్ మీటర్లను సేవనర్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్‌తో అనుసంధానించాలని అధికారులకు సూచించారు. పిఎం సూర్యఘర్ కింద 9,702 రూఫ్‌టాప్ సోలార్‌ప్లాంట్లు అమలయ్యాయని తెలిపారు. పిఎం కుసుమ్ పథకంలో భాగంగా లక్ష సోలార్ పంపుసెట్లు రాష్ట్రానికి మంజూరయ్యాయని, వీటిని వేగవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టులను నిర్ణీత గడువులోపు పూర్తిచేసి రాష్ట్రాన్ని క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెన్‌కో ఎండి కెవిఎన్ చక్రధర్ బాబు, ట్రాన్స్‌కో జెఎండి కీర్తి చేకూరి, డిస్కంల సిఎండిలు ఎ పృధ్వీతేజ్, ఎకెవి భాస్కర్, కె సంతోషరావు, ఇంధన శాఖ డిప్యూటీసెక్రటరీ బిపిబి కుమార్ రెడ్డి నెడ్‌క్యాప్ ఎండి ఎం కమలాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర ఎగుమతుల లక్ష్యం రూ.9 లక్షల కోట్లు

>>ఉన్న భారత్ గత ఏడాది ఏడుశాతం వృద్ధినమోదు చేసిందన్నారు. ప్రస్తుతం రూ.3 లక్షల కోట్లుగా వార్షిక ఎగుమతుల్ని 2030నాటికి రూ.9 లక్షలకోట్లకు పెంచడమే టార్గెట్‌గా పెట్టుకున్నట్లు తెలిపారు. భారత్ టెక్స్ 2025లో 120కిపైగా దేశాలు పాల్గొంటున్నాయని ప్రధాని అన్నారు. భారత్ హైగ్రేడ్ కార్బన్ ఫైబర్ తయారీ దశలో ముందుకు సాగుతోందని వస్త్రరంగంలో నైపుణ్యం కలిగినప్రతిభావంతులను తయారు చేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక వస్త్రరంగంపై దృష్టిపెట్టామన్నారు. ప్రధాన పత్తిరకాల ఉత్పాదకతను పెంచేందుకు కేంద్రం రూ.500 కోట్లతో కాటన్‌మిషన్‌ను ప్రకటించింది. అంతేకాకుండా 2025-26 బడ్జెట్‌లో జౌళి మంత్రిత్వశాఖకు కేంద్ర బడ్జెట్‌లో రూ.5272 కోట్లు కేటాయించింది. గతార్థిక సంవత్సరంతోపోలిస్తే ఇది 19శాతం అధికం అని ప్రధాని వెల్లడించారు.

# అన్ని రంగాలకు ప్రాధాన్యం

>> ప్రస్తావించారు. సిఎం చంద్రబాబు ఆర్థిక ఇబ్బందులు నేపథ్యంలో కొత్త ప్రతిపాదనలు ఏవీ పంపొద్దని ఆర్థికశాఖ అధికారులు స్పష్టం చేసినట్లు తెలిసింది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆర్థికేతర హామీలు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించామన్నారు. ఏ పనులను నిధులు లేవని పనులు ఆపవద్దని చెప్పామన్నారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టడానికి అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఉగాది రోజున పీ4 విధానాన్ని ప్రారంభిస్తామని సిఎం తెలిపారు. ఒక పౌరుడు ఒక ఆలయానికి వెళ్లాలనుకుంటే వాట్సప్‌లోనే ఆలయంలో దర్శనం, ఆర్జిత సేవలు పొందడం, వసతి పొందడం, రవాణా అన్నీ కూడా వాట్సప్‌లో అనుసంధానమవ్వాలన్నారు.
ఇవన్నీ చేయాలంటే ఆయా శాఖలు తమ ఐటీ విభాగాలను సాంకేతికంగా మెరుగుపరుచుకుని తమకు తగిన సహకారం అందివ్వాలని సూచించారు. అందరి భాగస్వామ్యం, సహకారంతోనే దీన్ని విజయవంతం చేయగలుగుతామన్నారు. వాట్సప్ ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయాలంటే ఆయా శాఖల సహకారం చాలా అవసరమన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చాలా కీలక ప్రక్రియ అన్నారు. అధికారులు తమ శాఖల్లో ఈ దిశగా సాంకేతికపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వంలో అన్ని సేవలు ఆన్‌లైన్ చేయాలన్నదే తమ ఆశయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రేషన్ కార్డుల మొదలు అన్నీ కూడా ప్రజలకు చాలా సులభంగా ఆన్‌లైన్‌లోనే అందించే దిశగా దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.
ఇక ఈఆఫీసులో ఫైళ్ల క్లియరెన్స్ ప్రక్రియ కూడా వేగవంతం చేయాలని సిఎం చంద్రబాబు ఉన్నత అధికారులను వర్చువల్‌గా ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఈఆఫీసులో ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెరగాలని సిఎం అన్నారు. ఫైళ్లు ఎక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనే దానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకుని, ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలని సూచించారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను 6 నెలలు, సంవత్సరం వరకు ఉంచుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.

# దళితుల సంక్షేమమే లక్ష్యం

>> చేసిందని అందులో 5 భవనాల నిర్మాణాలను ప్రారంభించామని మిగిలిన వాటిని గత ప్రభుత్వం నిలిపేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసిందని తెలిపారు. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు సిఎంకు వివరించారు.
నిర్మాణంలో ఉన్న 42 కావు కమ్యూనిటీ హాళ్లు కూడా వేగంగా పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు. ఎస్సీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని సిఎం అన్నారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టళ్లలో 13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతుల్లో మరో 6 వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

**బిల్లులు చెల్లించాలని ఆదేశం:**

విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటమ్స్ అందించలేదని, 18 కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా ఈ ప్రక్రియ మార్చి 3వ వారం నాటికి పూర్తవ్వాలన్నారు.
పెండింగ్‌లో ఉన్న ట్యూటర్ల గౌరవ వేతనానికి సంబంధించి 485 హాస్టళ్లలో 2024 మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన 2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న 2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి 4.35 కోట్లు చెల్లించాలని సిఎం ఆదేశించారు. శాసనమండలి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీలతో గెలిచేందుకు ఆయా నియోజకవర్గాల పరిధిలో మంత్రులు, ఎంపీలు, ఎంఎల్ఏలు సంఘటితంగా కృషి చేయాలన్నారు. మనం అధికారంలోకి వచ్చిన తరువాత ఎలాంటి పాలన అందిస్తున్నామనేందుకు ఈ ఎన్నికలు తార్కాణమన్నారు.



ఆదివారం డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్‌ను సత్కరిస్తున్న నటుడు రాజేంద్రప్రసాద్

# డిప్యూటీ సిఎం పవన్‌తో రాజేంద్రప్రసాద్ భేటీ

**విజయవాడ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఈ రోజు మధ్యాహ్నం మార్యదపూర్వకంగా భేటీ అయ్యారు. మంగళగిరి లోని క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ పవన్‌కల్యాణ్‌ను సత్కరించారు. పవన్ కల్యాణ్ ఈ స్థాయికి రావడానికి పట్టుదలతో చేసిన కృషిని రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆరంభం ఎప్పుడు అనుకూలరీతిలో ఉండదు. అలవాటైతే అన్ని సానుకూల మవుతాయి, ఈ విషయంతో విశ్వసించి ఉప ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం అన్నగా సంతోషంగా ఉందన్నారు. ఆయనకు తన ఆశ్శీస్సులు అందించారు. రాజేంద్రప్రసాద్ వంటి మంచి నటులు, మానవత్వం ఉన్న వ్యక్తి స్వయంగా తన వద్దకువచ్చి అభినందించడం సంతోషంగా ఉందని ఈ సంద ర్భంగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తమది అన్నదమ్ముల సంబంధమన్నారు. రాజేంద్రప్రసాద్ బోళాతనమంటే తన కిష్టమన్నారు. ఈ భేటీ అనంతరం రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ తాను పవన్‌ను మర్యాదపూర్వకంగా కలిసానన్నారు. ఎంతో గౌరవంగా తనను ఆహ్వానించి, సత్కరించారన్నారు.

# 'రింగ్ మాస్టర్'లు ఎవరు?

>> కస్టడీలో మూడవరోజు ఆదివారం ఉదయంనుండి కూడా కల్తీనెయ్యిలో పాత్రధారులుగా ఉన్న నిందితులనుండి సమాధానాలు రాబట్టి సూత్రధారులు ఎవరనేది దాదాపుగా కొలిక్కివచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పుడు అసలు ఈ మూడు డైరీలకు నెయ్యిసరఫరాకు టెండర్లు ఇప్పించింది ఎవరు, ఎక్కడ నుండి నెయ్యి సరఫరా చేసేలా ట్యాంకర్లు పంపారు, అసలు సామర్థ్యం లేకపోయినా ఎందుకు అనుమతించారు అనేది ఇద్దరు ప్రధాన ముఖ్యులను సిబిఐ సిట్ అధికారులు నోటీసులు ఇచ్చి విచారణ చేయడానికి సిద్ధమయ్యారు. రేపు (సోమవారం)ఈ విచారణలో మరింత కీలక మలుపుతిరిగే సూచనలు కనిపిస్తున్నాయి. గతంలో టిటిడిలో కీలకంగా వ్యవహరించిన అధికారితోబాటు తమిళనాడుకు చెందిన గత పాలకమండలిలో కీలకమైన ముఖ్యుడిని విచారణ చేయడానికి సిద్ధమవుతున్నారు. వీరి విచారణ సమయంలోనే కారకులైన ఇంకొందరిని నేరుగా అరెస్టుచేసే అనూహ్య పరిణామాలు, కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యిసరఫరా చేశారని గతంలోనే తీవ్రసంచలనం రేకెత్తించింది. ఈ కేసులో సిబిఐ విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

**అంతా ఒకటే సమాధానం:**

సిబిఐ సిట్ అధికారుల కస్టడీలో ఉన్న నలుగురు నిందితులు సిబిఐ సిట్ అధికారుల ప్రశ్నలకు ఒకటే సమాధానం చెబుతున్నారనేది మరింత విస్తుబోయే అంశం. అసలు తొలిరోజుల్లో టెండర్లు వేయాలని ఎవరు చెప్పారు?ఆ డైరీలకు నెయ్యిసరఫరా చేసే అర్హత లేకున్నా టిటిడికి అవసరమైన పెద్దమొత్తంలో నెయ్యి సరఫరా చేస్తామని ఎలా ఒప్పుకున్నారనే ప్రశ్నలకు సమాధానాలు రాకపోగా ఇద్దరు కీలకంగా సహకరించారనేది సిబిఐ సిట్‌కు తెలిసిన సమాచారం. ఒక దశలో తాము నెయ్యిసరఫరానే చేయలేదనే సమాధానాలు నిందితులు వెల్లడించడం మరింత ఆశ్చర్యం కలిగించింది. కల్తీనెయ్యి విచారణలో ఇప్పటికే ఇద్దరు కీలకంగా సూత్రధారులుగా వ్యవహరించారని సిబిఐ సిట్ నిర్ధారణకు వచ్చేసింది. విచారణలో మరింతముందుకు వెళ్ళేందుకు స్థానిక పోలీసు అధికారుల సహకారం తీసుకుంటుంది. టిటిడి మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ళ విభాగంలో ,పోటు, విజిలెన్స్‌కు సంబంధించి 12మంది అధికారులు ప్రమేయం ఉందని సిట్ గుర్తించింది. ఈనెలాఖరుకు టిటిడిలో నెయ్యి సరఫరా టెండర్లు, కల్తీనెయ్యి బాగోతం ఒక కొలిక్కి రావచ్చని తెలుస్తోంది. ఈదశలోనే నిందితుల తరపున న్యాయవాదులు బెయిల్ మూవ్‌చేసేందుకు అవసర మైన అన్ని చర్యలు తీసుకుంటున్నారనేది అర్థమవుతోంది. పలువురు స్థానిక న్యాయవాదులతోబాటు చెన్నై నుండి కూడా న్యాయవాదులు తిరుపతికి చేరుకుని సిబిఐ సిట్ అధికారులను కలసి ఎఫ్ఐఆర్ కాపీలు, ఎలాంటి సెక్షన్లుపెట్టారనే వివరాలుతెలుసుకునే ప్రయత్నంచేస్తున్నారు. 18వతేదీ కస్టడీముగించి నిందితులను కోర్టులో హాజరుపరిచే సమయంలో బెయిల్ పిటిషన్లు ముందుకు తీసుకెళ్లాలనేది వారి మాటల్లో తెలుస్తోంది.

# వచ్చేస్తోంది.. ఐపిఎల్ 2025

>> కొత్తవేదికలు కూడా అనుమతించారు. అహ్మదాబాద్, ముంబయి, చెన్నై, బెంగళూరు, లక్నో, ముల్లన్‌పూర్, ఢిల్లీ, జైపూర్, కోల్‌కత్తా, హైదరాబాద్, గువాహతి, ధర్మశాలల్లో జరుగుతాయి. రాజస్థాన్ గువాహతిని రెండో హోంగ్రౌండ్‌గా ఎంపికచేసుకుంది. మార్చి 26,30తేదీల్లో అక్కడ రెండు మ్యాచ్‌లు జరుగుతాయి. రాజస్థాన్ జట్టు, కోల్‌కత్తానైట్‌రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లో మ్యాచ్‌లున్నాయి. పంజాబ్‌కింగ్స్ తన మూడు మ్యాచ్‌లను ధర్మశాలలో ఆడుతోంది. మిగిలిన హోంమ్యాయచ్‌లు పంజాబ్‌లోని ముల్లన్‌పూర్‌లో జరుగుతాయి. మార్చి 22వ తేదీ కోల్‌కత్తా, ఆర్సీబీ జట్లు కోల్‌కత్తాలో తొలిమ్యాచ్ ప్రారంభిస్తే 23వ తేదీ సన్‌రైజర్స్ హైదరాబాద్ రాజస్థాన్ రాయల్స్ జట్లుహైదరాబాద్‌లో తలపడతాయి. 23వ తేదీ చెన్నై సూపర్‌కింగ్స్, ముంబయి ఇండియన్స్ మ్యాచ్ చెన్నైలోను, 24వ తేదీ ఢిల్లీ కేపిటల్స్ వర్సస్ లక్నో సూపర్‌జెయింట్స్ విశాఖలోను, 25వ తేదీ గుజరాత్ టైటాన్స్ పంజాబ్‌కింగ్స్ జట్లు అహ్మదాబాద్‌లోను పోటీపడతాయి. మార్చి 26వతేదీ రాజస్థాన్ రాయల్స్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ గువాహతిలోను, 27వ తేదీ సన్‌రైజర్స్ హైదరాబాద్, ఎల్‌ఎస్జీజట్లు హైదరాబాద్‌లోను, 28వతేదీ సీఎస్కే, ఆర్సీబీ జట్లు చెన్నైలోను 29వ తేదీ గుజరాత్ టైటాన్స్ ముంబయి ఇండియన్స్ జట్లు అహ్మదాబాద్‌ల తోను, 30వ తేదీ ఢిల్లీకేపిటల్స్, సన్‌రైజర్స్ జట్లు విశాఖలోను అదేరోజు రాజస్థాన్ రాయల్స్, సీఎస్కే జట్లు గువాహతిలోను 31వ తేదీ ముంబయి ఇండియన్స్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌జట్లు ముంబయిలోను పోటీపడతాయి.
ఏప్రిల్ ఒకటవ తేదీ ఎల్ఎస్‌జీ జట్టు పంజాబ్‌కింగ్స్‌తో లక్నోలోను, రెండోతేదీ ఆర్సీబీ, గుజరాత్‌టైటాన్స్ జట్టు కోల్‌కత్తాలోను, 4వ తేదీ లక్నో జట్టు ముంబయి ఇండియన్స్‌తో లక్నోలోను, ఐదో తేదీ సీఎస్కే, ఢిల్లీకేపిటల్స్ జట్లు చెన్నైలోను, ఐదోతేదీ పంజాబ్‌కింగ్స్ రాజస్థాన్ రాయల్స్ న్యూచండీఘర్‌లోను, ఏప్రిల్ ఆరో తేదీ సన్‌రైజర్స్ గుజరాత్ టైటాన్స్ హైదరాబాద్‌లోను, ఏడోతేదీ ముంబయి ఇండియన్స్, ఆర్సీబీ జట్లు ముంబయిలోను, 8వ తేదీ పంజాబ్‌కింగ్స్, సీఎస్కే జట్లు న్యూచండీఘర్‌లోనూ, తొమ్మిదో తేదీ గుజారత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ అహ్మదాబాద్‌లోను, ఏప్రిల్ పదోతేదీ ఆర్సీబీ, ఢిల్లీ కేపిటల్స్ జట్లు బెంగళూరులోను తలపడతాయని ఐపిఎల్‌కమిటీ ప్రకటించింది. అలాగే ఏప్రిల్ 11వ తేదీ సీఎస్కే, కెకెఆర్ జట్లు చెన్నైలోను12వ తేదీ ఎల్‌ఎస్జీ గుజరాత్ టైటాన్స్ జట్లు లక్నోలోను, అదేరోజు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు హైదరాబాద్‌లోను తలపడతాయి. 13వ తేదీ రాజస్థాన్ రాయల్స్, ఆర్సీబీతో జైపూర్, 13వ తేదీనే ఢిల్లీకేపిటల్స్ ముంబయి ఇండియన్స్ జట్లు ఢిల్లీలోను, 14వ తేదీ ఎల్‌ఎస్జీ జట్టుసీస్కేతో లక్నోలోను తలపడతాయి. అలాగే 31వ తేదీ పంజాబ్‌కింగ్స్ కెకెఆర్ జట్టుతో న్యూఛండీఘర్, 16వ తేదీ ఢిల్లీకేపిటల్‌స రాజస్థాన్ రాయల్స్ ఢిల్లీలోను, 17వ తేదీ ముంబయి ఇండియన్స, సన్‌రైజర్స్ హైదరాబాద్ ముంబయిలోను 18వ తేదీ ఆర్సీబీజట్లు పంజాబ్ కింగ్స్‌తో బెంగలూరులోను, 19వ తేదీ గుజరాత్ టైటాన్స్ ఢిల్లీకేపిటల్స్ జట్టు అహ్మదాబాద్‌లోను తలపడతాయి. అదేరోజు రెండోమ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్, ఎల్‌ఎస్జీ జట్టుతోజైపూర్‌లోను, 20వ తేదీ పంజాబ్‌కింగ్స్, ఆర్సీబీజట్టు న్యూఛండీఘర్, 20వ తేదీ ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌జట్టు ముంబయిలోను తలపడతాయి. అలాగే 21వ తేదీ కెకెఆర్ జట్టు గుజరాత్‌టైటాన్స్‌తో కోల్‌కత్తాలోను, 22వ తేదీ ఎల్‌ఎస్జీ జట్టు ఢిల్లీకేపిటల్స్‌తో లక్నోలోను, 23వ తేదీ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ముంబయి ఇండియన్స్‌తో హైదరాబాద్‌లోను, 24వ తేదీ ఆర్సీబీజట్టు రాజస్థాన్ రాయల్స్‌తో బెంగళూరులోను తలపడతాయి. 25వ తేదీ సిఎస్కేజట్టు సన్ రైజర్స్‌తో చెన్నైలోను, 26వ తేదీ కెకెఆర్‌జట్టు పంజాబ్‌కింగ్స్‌తో కోల్‌కత్తాలోను, 27వ తేదీ ముంబయి ఇండియన్స్ ఎల్‌ఎస్జీ జట్టుతో ముంబయిలోను, 27వ తదీనే ఢిల్లీకేపిటల్స్, ఆర్సీబీ ఢిల్లీలోను, 28వ తేదీ రాజస్థాన్ రాయల్స్, గుజరాత్‌టైటాన్స్ జట్టు జైపూర్‌లోను, 29వ తేదీ ఢిల్లీకేపిటల్స్, కెకెఆర్‌జట్టుతో ఢిల్లీలోను, 30వ తేదీ సీఎస్కే జట్టు పంజాబ్‌కింగ్స్‌తో చెన్నైలోను మ్యాచ్‌లు ఆడతాయని ఐపిఎల్ బోర్డుప్రకటించింది. ఇక మే ఒకటవ తేదీ రాజస్థాన్ రాయల్స్ ముంబయి ఇండియన్స్‌మధ్య జైపూర్‌లోను, 2వతేదీ గుజరాత్ టైటాన్స్ సన్‌రైజర్స్ జట్టుమధ్య అహ్మదాబాద్‌లోను, 3వ తేదీ ఆర్సీబీ జట్టు చెన్నై సూపర్‌కింగ్స్‌తో బెంగళూరులోను, 4వ తేదీ కెకెఆర్‌జట్టు రాజస్థాన్ రాయల్స్‌తో కోల్‌కత్తాలోను, అదేరోజు పంజాబ్‌కింగ్స్ ఎల్‌ఎస్జీజట్టు ధర్మశాల లోను, ఐదో తేదీ సన్‌రైజర్స్ ఢిల్లీకేపిటల్స్ జట్లు హైదరాబాద్‌లోను తలపడ తాయి. ఇకమే ఆరవ తేదీ ముంబయి ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్ జట్లమధ్య ముంబయిలోను, ఏడోతేదీ బుధవారం కెకెఆర్‌జట్టు సీఎస్కేజట్టుతో కోల్‌కత్తా లోను, 8వ తేదీ పంజాబ్‌కింగ్స్ ఢిల్లీకేపిటల్స్‌తో ధర్మశాలలోను, 9వ తేదీ ఎల్‌ఎస్జీజట్టు ఆర్సీబీజట్టుతో లక్నోలోను, 10వ తేదీ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో హైదరాబాద్‌లోను తలపడతాయి. ఇక మే 11వ తేదీ ఢిల్లీకేపిటల్స్ వర్సెస్ గుజరాత్‌టైటాన్స్ ఢిల్లీలోను, 12వ తేదీ సీఎస్కేజట్టు రాజస్థాన్‌రాయల్స్‌తో చెన్నైలోను, 13వతేదీ ఆర్సీబీజట్టు సన్‌రైజర్స్ బెంగళూరు తోను, 14వ తేదీ బుధవారం గుజరాత్‌టైటాన్స్ ఎల్‌ఎస్జీ జట్టతో అహ్మదాబాద్ లోను 15వ తేదీ ముంబయి ఇండియన్స్ ఢిల్లీకేపిటల్స్‌జట్లు ముంబయిలోను, 16వ తేదీ రాజస్థాన్‌రాయల్స్, పంజాబ్‌కింగ్స్ జట్లు జైపూర్‌లోను పోటీపడ తాయి. ఇక 17వ తేదీ ఆర్సీబీ కెకెఆర్‌జట్లు బెంగళూరులోను, 18వ తేదీ గుజరాత్ టైటాన్స్, సీఎస్కేజట్లు అహ్మదాబాద్‌లోను, అదేరోజు రాత్రి మ్యాచ్‌లో ఎల్‌ఎస్జీజట్టు సన్‌రైజర్స్‌తో లక్నోలోను తలపడతాయి. ఇక మే 20వ తేదీ క్వాలిఫయర్ వన్ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు హైదరాబాద్‌లోను, 21వ తేదీ బుధవారం ఎలిమినేటర్ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు హైదరాబాద్‌లోనే జరుగుతుంది. ఇక మే 23వ తేదీ క్వాలిఫయర్2 మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు కోల్‌కత్తాలోను, మే 25వ తేదీ ఫైనల్ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు కోల్‌కత్తాలోనుజరుగుతాయని ఐపిఎల్‌కమిటీ ప్రకటించింది.

## రైల్వే స్టేషన్లకు అలర్ట్

>> జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో ఉంచుకుని మధ్యప్రదేశ్, యూపీల్లోని ఇతర ప్రాంతాల రైల్వేస్టేషన్లను అప్రమత్తంచేసారు. దీనితో ఎప్పటికప్పుడు ప్రయాణీకుల రద్దీని క్రమబద్ధీకరించాలని అదనపురైళ్లలో వారిని వెంటనే గమ్యస్థానాలకు పంపించేయాలనిరైల్వే ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేసారు. ఈ తొక్కిసలాటను తగ్గించేందుకు న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌నుంచి మరో అదనపు ప్రత్యేకరైళ్లు నాలుగింటిని అప్పటికప్పుడు ఏర్పాటుచేసినట్లు రైల్వేశాఖప్రకటించింది. అనౌన్స్ మెంట్ ఒకనెంబరు, ప్లాట్‌ఫామ్‌పై మరో నెంబరుతో ఉన్న రైళ్లు ఆగడం వల్లనే ప్రయాణీకులు గందరగోళానికి గురయ్యారు. రైల్వేశాఖ నిర్లక్ష్యం వల్లనే భారీ ప్రమాదం సంభవించిందని ఇప్పటికీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# కృష్ణవేణి కన్నుమూత

>> మృతిచెందారు. ఎన్టీఆర్ వంటి మహానటుడు, మహానేతను మనదేశం చిత్రం ద్వారా తెరంగేట్రం చేయించిన ఘనత ఆమెది. ఆ సినిమాలో పోలీసు ఇన్‌స్పెక్టర్ వేషం వేసిన రామారావుకు 250 రూపాయల పారితోషికం ఆమె అందించారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఏ రంగంలో చూసుకున్నా ప్రస్తుతం 101 సంవత్సరాలుగా జీవించిన వారు కృష్ణవేణి మాత్రమే. మీర్జాపురం మహారాజు మేకా వెంకట్రామయ్య అప్పారావు బహద్దూర్‌ను ఆమె వివాహం చేసుకున్నారు. మీర్జాపురం రాజుగా ఆయన అప్పటికే చెన్నైలో తెలుగు సినిమాల నిర్మాతగా పేరు పొంది ఉన్నారు. కృష్ణా జిల్లా నూజివీడుకు చెందిన రాజావారు రాజమండ్రికి చెందిన కృష్ణవేణిని వివాహం చేసుకున్నారు. కృష్ణవేణి తొలితరం కథానాయికలలో ముందు వరుసలో ఉన్న ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి. అనసూయ (1936) అనే చిత్రంలో బాలనటిగా ప్రవేశించిన ఆమె క్రమంగా కథానాయిక పాత్రలకు ఎదిగారు. 1939లోనే మీర్జాపురం రాజా నిర్మించిన మహానందలో నటిస్తూ ప్రేమపెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాత అప్పటి సూపర్‌హిట్ చిత్రం గొల్లభామలో నటించారు. అనంతరం మీర్జాపురం వారు నిర్మించిన ఇండస్ట్రీ హిట్ సినిమా కీలుగుర్రం (1949)లో కథానాయిక అంజలీదేవికి పాటలు పాడారు. కాదు సుమా కల కాదు సుమా ఆమె గానం చేసిన సూపర్ హిట్ సాంగ్. 1949లోనే ఎన్టీఆర్ ఒక చిన్న పాత్రలో నటించిన మన దేశంకు కృష్ణవేణి నిర్మాత. ఆమె ఆ చిత్ర కథానాయిక కూడా. ఎంఆర్ఎ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమా నిర్మించారు. ఎన్టీఆర్‌తో పాటు సుప్రసిద్ధ గాయనీమణి పి.లీల ఈ సినిమా ద్వారానే పరిచయమయ్యారు. ఎస్వీ రంగారావు, ఘంటసాల వెంకటేశ్వరరావులు మనదేశం ద్వారా పునరాగమనం చేశారు. 1957లో దాంపత్యం సినిమా ద్వారా సంగీత దర్శకుడు రమేష్‌నాయుడును పరిచయం చేశారు. తెలుగుతో పాటు పలు దక్షిణాది భాషల్లో నటించినప్పటికీ 20కి మించి లేవు. అయితే ఆమె నటించిన ప్రతి సినిమాలోనూ గొప్ప పేరు తెచ్చుకున్నారు. లక్ష్మమ్మ (1950) అనే చిత్రంలో పవిత్రతా శిరోమణిగా నటించి ఘన విజయం సాధించారు. కృష్ణవేణి నిర్మాతగా తనదైన ముద్ర వేయడం కాకుండా మహిళా నిర్మాతలకు ఒక దిక్సూచిగా మారారు. ఆమె కుమార్తె ఎన్ఆర్ అనూరాధ జైన్ అనంతర కాలంలో ప్రముఖ నిర్మాతగా మారి అగ్రశ్రేణి కథానాయకులతో పలు సినిమాలు నిర్మించారు. తెలుగు సినీ పరిశ్రమతో పాటు అనేక సంస్థలు ఆమెను సన్మానించాయి. రఘుపతి వెంకయ్య అవార్డును ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది.

## కృష్ణవేణి మృతి పట్ల సిఎం చంద్రబాబు సంతాపం

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** నటి, నిర్మాత, కృష్ణవేణి (102) కీలుగుర్రం కథానాయక మరణం పట్ల పలువురు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసారు. సినీ నిర్మాత, నటి కృష్ణవేణి మృతి బాధాకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్టూడియో అధినేతగా, వివిధ చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించి, రఘుపతి వెంకయ్య అవార్డు పొందిన కృష్ణవేణి తెలుగు సినీకీర్తిని చాటారని తెలిపారు. కృష్ణవేణి ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**డి.సిఎం పవన్ కల్యాణ్ నివాళి**

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తొలి మహిళా నిర్మాతగా గుర్తింపు పొందిన కృష్ణవేణి గారు తుది శ్వాస విడిచారని తెలిసి చింతిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. నటిగా, గాయనిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా శ్రీమతి కృష్ణవేణి గారు బహుముఖ ప్రజ్ఞ చాటుకున్నారు. ఎన్టీఆర్, ఘంటసాల వెంకటేశ్వరరావులను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసి ప్రత్యేక గుర్తింపు పొందారు. కృష్ణవేణి గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

**సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సంతాపం**

సినీ నిర్మాత, నటి, నేపథ్య గాయని, ప్రఖ్యాత రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత కృష్ణవేణి మృతిపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సంతాపం వ్యక్తం చేశారు. అనేక భాషల్లో నటించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొంది, నటిగా తనదైన ముద్ర వేసిన కృష్ణవేణి మృతి సినీ రంగానికి లోటు అని మంత్రి అభివర్ణించారు.

**నటి కృష్ణవేణి మృతి బాధాకరం:నందమూరి బాలకృష్ణ**

రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు నటజీవితానికి తొలుత అవకాశం అందించిన కృష్ణవేణి గారు సంపూర్ణ జీవితం చాలించి శివైక్యం చెందడం బాధాకరమని పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు.

## వారం - వర్జ్యం

తేది : 17-02-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
పంచమి తె.4.54
చిత్త పూర్తి
వర్జ్యం : మ.1.32-3.20
దు.మ.12.53-1.39, 2) మ.3.12-3.58
శుభసమయం : ఉ.10.00-10.40
సా.7.00-8.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. తగాదాలకు దూరంగా వుండండి.

**వృషభం:** ఆరోగ్యం పట్ల శ్రద్ధ చాలా అవసరం. ఔషధ సేవనం ప్రయాణాలు.

**మిథునం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కర్కాటకం:**సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు.

**సింహం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**కన్య :** దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. శుభవార్తలు.

**తుల :** కుటుంబసమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో స్థానచలనం.

**వృశ్చికం:**రుణబాధలు తీరి ఊరట చెందుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** కొత్తమిత్రుల పరిచయాలు పెరుగుతాయి. పుణ్యక్షేత్రాల సందర్శనం.

**మకరం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. వస్తులాభం.

**కుంభం:** దూరప్రయాణాలు లాభిస్తాయి. విలువైన వస్తువుల కొనుగోలు.

**మీనం :** బంధువుల నుండి ముఖ్య విషయాలు తెలుసుకొంటారు. వస్త్రాలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎపిలో చేనేతకు అండగా నిలవండి

## కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌తో మంత్రి సవిత



ఆదివారం కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌తో భేటీ అయిన మంత్రి సవిత

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర చేనేత, జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో జరుగుతున్న భారత్ టెక్స్ 2025లో ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ నుద్దేశించి భారత మండపంలో ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంతి సవిత ఆయనను కలిశారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర చేయూతనందించాలని ఆమె కోరారు. గడిచిన 5 ఏళ్ల నాటి పాలకుల అసమర్థత కారణంగా ఎపిలో చేనేత పరిశ్రమ నిర్వీర్యమైపోయిందన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించకపోవడంతో పాటు జగన్ ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహం లభించకపోవడంతో లక్షలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. చేసిన అప్పులు తీర్చలేక, ఉత్పత్తులు అమ్మకానికి నోచుకోక ఎందరో నేతన్నలు బలవన్మరణాలకు సైతం పాల్పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. 2024 ఎన్నికల్లో సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత నుంచి చేనేత రంగానికి మంచిరోజులు ప్రారంభమయ్యాయన్నారు. కొద్ది నెలల కిందటే నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. 2014- 19 మధ్య ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం అమలు పథకాలన్నింటినీ మరోసారి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వాటితో చేనేత వస్త్రాలపై జీఎస్టీ మినహాయింపునకు సిఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. నేతన్నలకు 365 రోజులు పని కల్పించాలన్న లక్ష్యంతో నూతన టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం అండగా ఉంటే నేతన్నలకు మరింత ఆర్థిక భరోసా కలిగించే అవకాశముంటుందని కేంద్ర మంత్రి గిరిరాజ్ దృష్టికి మంత్రి సవిత తీసుకెళ్లారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు సాయమందించాలని కోరారు. మంత్రి సవిత వినతులపై కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి తదితరులు పాల్గొన్నారు.

17-2Pg3exHMNWJQE.qxd:17-2Pg3exHMNWJQE.qxd 01/01/01 9:19 AM Page 1



## దళిత విద్యార్థిని అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తు చేయలేం: సిబిఐ

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన పదో తరగతి దళిత విద్యార్థిని సుగాలి ప్రీతి అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తు విషయంలో సిబిఐ నిస్సహాయతను వ్యక్తం చేసింది.కేసు దర్యాప్తు చేయలేమని తెల్చి చెప్పింది. ప్రీతి మృతిపై వాస్తవాలు నిగ్గుతేల్చే నిమిత్తం సిబిఐ దర్యాప్తునకు గత వైఎస్ జగన్ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. వనరులు లేకపోవడం వల్ల తాము దర్యాప్తు చేయలేమని సిబిఐ స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు, హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు పలు ముఖ్యమైన, సున్నిత కేసుల్లో దర్యాప్తు చేస్తున్నామని వివరించింది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు దర్యాప్తు చేపట్టేలా ఆదేశాలివ్వాలంటూ ప్రీతి తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేయాలని హైకోర్టును సిబిఐ కోరింది. ఈ మేరకు సిబిఐ ఎసిపి రఘురామ రాజన్ రాతపూర్వకంగా హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు.

## రాజధాని అమరావతిలో 9 రహదారులకు టెండర్లు



**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిలో చేపట్టనున్న పనులకు సంబంధించి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) టెండర్లు పిలిచింది. మిగిలిన తొమ్మిది రహదారుల పనుల కోసం రూ.2,903.76 కోట్లతో బిడ్లను ఆహ్వానించింది. ఇందులో ఈ2, ఈ5, ఈ7, ఈ11, ఈ13, ఈ15, ఈ4, ఎన్8, ఎన్13 రోడ్ల నిర్మాణాలు ఉన్నాయి.వీటితో పాటు వాన నీటి మళ్లింపు పనులు, మురుగునీటి డ్రైయిన్లు, భూగర్భంలో విద్యుత్, ఇంటర్నెట్ తీగల కోసం డక్ట్‌లు, పాదచారులు నడిచేందుకు బాటలు, అవెన్యూ ప్లాంటేషన్, పార్కింగ్ చేసే వారి కోసం ప్రత్యేక ట్రాక్‌లు, తదితర వసతులను ఏర్పాటు చేయనున్నారు. టెండర్ల దాఖలుకు వచ్చే నెల 3న సాయంత్రం నాలుగు గంటల వరకు గడువు విధించారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు సాంకేతిక బిడ్లను తెరవనున్నారు. నిబంధనల సవరణతో ఎక్కువ మందికి అవకాశం పనులకు సాధ్యమైనంత ఎక్కువ మంది గుత్తేదారులు పాల్గొనేందుకు మార్గం సుగమమైంది. సర్కార్ టెండర్ల నిబంధనల్లో మార్పులు చేసింది. సీఆర్డీఏ, ఏడీసీఎల్ కొత్తగా పిలిచే టెండర్లకు ఇవి వర్తిస్తాయి. ఇప్పటి వరకు కేవలం కొద్దిమంది మాత్రమే బిడ్లు దాఖలు చేస్తున్నారు. ఇకపై ఎక్కువ మంది టెండర్లలో పాల్గొనే వీలుంది. దీని వల్ల పోటీతత్వం పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. బిడ్ల సామర్థ్యాన్ని పెంచింది. దీంతో చిన్న కంపెనీలు కూడా టెండర్లలో పాలుపంచుకునే వెసులుబాటు కలగనుంది. వరల్డ్ బ్యాంకు, ఏడీబీ రుణంతో రూ.14,874 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ, ఏడీసీఎల్ టెండర్లు పిలిచాయి. ఎన్నికల కమిషన్ కూడా పచ్చజెండా ఊపడంతో గడువు ముగిసిన టెండర్లను తెరిచారు. తెరిచిన బిడ్లకు వచ్చే నెలలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక ఖరారు చేసి, గుత్తేదారులతో ఒప్పందం చేసుకోనున్నారు. వచ్చే నెలలో రాజధాని పునర్నిర్మాణ పనులు మొదలు కానున్నాయి. రాజధాని అమరావతిలో మరో రూ. 24,276.83 కోట్ల పనులు చేపట్టేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోద ముద్ర వేసింది. రాజధానిలో ప్రధాన రహదారులు, రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన అన్నదాతలకు స్థలాలు కేటాయించిన ఎల్పీఎస్ లేఅవుట్‌లలో మౌలిక సదుపాయాల కల్పన, అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్, విభాగాధిపతుల కార్యాలయ భవనాల (టవర్ల) నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదనలకు సీఆర్డీఏ ఇప్పటికే తెలిపింది. ఇప్పటివరకు రూ. 45,249.24 కోట్ల పనులకు ఆమోదం లభించింది.

## తిరుమల సమాచారం



## మార్చి 9నుండి తిరుమలేశుని తెప్పోత్సవాలు

**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 9నుండి 13వతేదీ వరకు ఐదురోజులపాటు జరగనున్నాయి. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 9వతేదీ ఆదివారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు. రెండవరోజు మార్చి 10వతేదీ సోమవారం సాయంత్రం రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామి తెప్పపై మూడు ప్రదక్షిణలు విహరిస్తారు. మూడవరోజు 11వతేదీ నుండి 13వరకు స్వామివారు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి పుష్కరిణిలో భక్తులకు అనుగ్రహిస్తారు. చివరిరోజు 13వతేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరిస్తారు. ఈ సందర్భంగా మార్చి 9,10తేదీల్లో రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, 11,12,13 తేదీల్లో ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

## విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో ఆటోలపై ఆంక్షలు ఎత్తివేత

**విజయవాడ, ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో ఆటో రిక్షా డ్రైవర్లకు ఏపీ ప్రభుత్వ ఉపశమనం కలిగింది.ఆటో రిక్షాలల్లో పరిమితిని ఎత్తివేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. బీఎస్ 6, సీఎన్జీ, పెట్రోల్, ఎల్పీజీ, ఈవీ ఆటోల సంఖ్యపై పరిమితిని ఎత్తివేస్తూ ఆదేశాలిచ్చింది. ప్రజా రవాణాలో భాగంగా లాస్ట్ మైల్ కనెక్టివిటీ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. గతంలో విజయవాడ నగరంలో 8700 ఆటో రిక్షాలు, విశాఖలో 8400 ఆటో రిక్షాలకు మాత్రమే అనుమతి ఉండేది. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు సహా ఆటో రిక్షాలు పర్యావరణ అనుకూలంగా ఉండటం, యువతకు పెద్దఎత్తున ఉపాధి కల్పిస్తున్న నేపథ్యంలో పరిమితిని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే అడ్రెస్ మార్పిడి, ఓనర్ షిప్ బదిలీ చేసుకున్న పాత ఆటోలను మాత్రం విజయవాడ,విశాఖనగరాల్లోకి అనుమతించబోమని రవాణాశాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఎస్సీ యువకుని కిడ్నాప్ చేసినందుకే వంశీ జైలుకెళ్లాడు: మంత్రి లోకేశ్

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ యువకుడుని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలుకెళ్లాడని మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ కేసులో వంశీ నేరాలకు సంబంధించి అన్ని వాస్తవాలు బయటకు వస్తాయని ఇంక చట్టపరంగా అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తప్పు చేసిన వైఎస్సార్సీపీ నాయకులు, అధికారులను చట్టపరంగా శిక్షిస్తామని యువగళంలో రెడ్ బుక్ చూపించి చెప్పానని గుర్తు చేశారు. తెలుగుదేశం నాయకుల్ని గత ఐదేళ్లలో చట్టాలు ఉల్లంఘించి ఇబ్బంది పెట్టిన వారిపట్ల రెడ్ బుక్ అమలవుతుందని మంత్రి లోకేశ్ తెలిపారు. 2019-24 మధ్య సాగిన అరాచక పాలన ప్రజలందరికీ తెలుసని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతుంటే అడుగడుగునా ఇబ్బందులు పెట్టి చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కూడా కట్టారని గుర్తు చేశారు. ప్రెస్‌మీట్ లు పెట్టి ప్రభుత్వ అక్రమాలను నిలదీస్తే అక్రమ కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారని మంత్రి లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తప్పు చేసిన వైకాంగ్రెస్ పార్టీ నేతలు శిక్షలు తప్పించుకోలేరని లోకేశ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ అరాచక పాలనను అందరూ చూశారని, ప్రజా సమస్యలపై పోరాడిన తమపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.సీఎం చంద్రబాబు అప్పట్లో ఆధారాలు లేని కేసులో జైలులో పెట్టి ఇబ్బందులు పాలు చేసారన్నారు.ఎందరో అమాయకులను తమ దాష్టీకాలకు బలి చేసారన్నారు.మేము ఎవ్వరిపై కావాలని కేసులు పెట్టడం లేదు,తప్పులు చేసారు.జైళ్ళకు వెళ్తున్నారు.వంశీలాంటి అత్యంత కరుడుగట్టిన క్రిమినల్‌ను జగన్,ఆయన పార్టీ నేతలు సమర్థించడం దారుణమన్నారు.ప్రతి పాపానికి చట్టరీత్యా శిక్షలుంటాయన్నారు.



## శ్రీవారి సేవలో సంయమేంద్ర తీర్థస్వామి

**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** దైవనామస్మరణ,భక్తిభావంతోనే భక్తులకు మంచి జరుగుతుందని కాశీమఠం పీఠాధిపతి సంయమేంద్రతీర్థస్వామి తెలిపారు. ఆదివారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు వచ్చిన స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజ స్తంభానికి మొక్కారు. అనంతరం మూల విరాట్టును దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

### దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం: మంత్రి ఎస్ సవిత

**సచివాలయం, ఫిబ్రవరి 16. ప్రభాతవార్త:** రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులు పెట్టటానికి పారిశ్రామిక వేత్తలు ముందుకురావాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత ఆహ్వానించారు. ఢీల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్ 2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన మంత్రి సవిత పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింతమార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్ 2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసింది. భారత మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిసి రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇటీవలే నూతన టెక్స్‌టైల్స్ పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. పెట్టుబడులు పెట్టటానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఏపీలో టెక్స్‌టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యలతో కూడినమానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్లు, ఎక్స్‌పోలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారికి 365 రోజుల పని కల్పించేలక్ష్యంతో ఏపీలో టెక్స్‌టైల్స్ పార్కులు, వీవర్ శాఖలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృష్టిలో పెట్టుకొని ఈ కామర్స్ ద్వారావిక్రయాలు ప్రారంభించా మన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్‌లైన్ ప్లాట్ ఫారమ్‌ల్లో 20 అపోక్షో రూమ్‌ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేతకార్మికులకు 200 యూనిట్ల మరల మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వనున్నామన్నారు. నేతన్నలకు 90శాతం సబ్సీడీతో ఆధునిక పరికరాలు, యంత్రాలు అందజేయబోతున్నామన్నారు. పారిశ్రామిక వేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టటానికి అనువైనవి రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమీషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అందరికీ మంచి జరగాలని వేడుకున్నాం



### ఐశ్వర్య రజినీకాంత్

**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నట్లు సినీనటుడు రజినీకాంత్ కుమార్తె ఐశ్వర్య తెలిపారు. ఆదివారం ఉదయం ఆమె విఐపి బ్రేక్‌లో తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రమోషన్ల కోసం హెల్త్ కార్యదర్శుల నిరీక్షణ

### ప్రభుత్వం మారడంతో మూలనపడ్డ అప్పటి ప్రభుత్వ ఉత్తర్వులు

### రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని వినతి

**గుంతకల్లు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** గుంతకల్లు పట్టణ/గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రామ/వార్డు సచివాలయ హెల్త్ కార్యదర్శులకు ప్రమోషన్ల కోసం నిరీక్షణ తప్పడంలేదు. ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ వైద్యసేవలు అందిస్తున్న హెల్త్ కార్యదర్శులకు ప్రమోషన్లు కల్పించాలని రెండేళ్ల క్రితమే అప్పటి ప్రభుత్వం జిఒ జారీ చేసింది. ప్రభుత్వం మారడంతో ఆ ఉత్తర్వులు మూలనపడ్డాయి. దీంతో అధికారులు కూడా వాటిని అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. 2021 డిసెంబర్ 29న ప్రభుత్వం జిఒ నెంబర్ 179ని విడుదల చేసింది. జిఒ ప్రకారం గ్రామ/వార్డు సచివాలయ హెల్త్ కార్యదర్శులకు సబ్ సెంటర్, పిపి యూనిట్, ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2024 అక్టోబర్ 15 నాటికి డిఎస్సిలో సాధించిన ర్యాంకు వివరాలను రోస్టర్ ప్రకారం విడుదల చేయాలని, వీటిపై అభ్యంతరాలను అక్టోబర్ 18లోగా స్వీకరించాలని జిల్లా ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశాలు అందాయి. అక్టోబర్ 21లోగా అభ్యంతరాలు తెలియచేసి 22న తుది జాబితా ప్రకటించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. అయితే 2024 అక్టోబర్ 23న జిల్లా అధికారులు డిఎస్‌సిలో సాధించిన ర్యాంకులను విడుదల చేసి వదిలేయడంతో ప్రక్రియ ఆగిపోయింది. ప్రభుత్వాలతో సంబంధం లేకుండా జిల్లా అధికారులు ఆ ఉత్తర్వులను అమలు చేయాలని హెల్త్ కార్యదర్శులు కోరుతున్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఇదిలా వుండగా వైద్యఆరోగ్య కమిషనర్ ప్రత్యేక ఉత్తర్వుల మేరకు ఈ నెల 12న కడప జిల్లాలో మాత్రమే ప్రమోషన్లను కల్పించడం గమనార్హం.

## 'పోటు'పై సిట్ ప్రభావం చూపుతుందా!?

### కల్తీనెయ్యి బాగోతంలో కీలక మలుపులు



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే అంశంలో కీలక ఆధారాలు లభించడంతో ఇప్పుడు సిబిఐ సిట్ విచారణ అధికారులు తిరుమల పోటుపై దృష్టి పెట్టేసూచనలు కనిపిస్తున్నాయి. దాదాపు రెండేళ్ళపాటు కల్తీనెయ్యి సరఫరా జరిగిందని తెలిసినా లడ్డూల తయారీలో కీలకమైన బూందీ పోటులో సంబంధిత అధికారులుగానీ, టెక్నికల్ సిబ్బందిగానీ, పోటు వైష్ణవకార్మికులుగానీ ఎందుకు గుర్తించలేకపోయారనేది ఇప్పుడు వెలుగులోకి వస్తున్న అనుమానాలు. బూందీ తయారీకి నెయ్యి వినియోగించే సమయంలోనే కల్తీఅనేది తెలిసిపోయినా ఎందుకు చెప్పలేకపోయారనేది ఇప్పుడు సిబిఐ సిట్ దృష్టి పెట్టింది. గత ఐదేళ్ళలో తిరుమల లడ్డూల నాణ్యత లేదని, రుచితగ్గిందని భక్తులు చేసిన ఫిర్యాదులు అప్పట్లోనూ దుమారం రేపాయి. లడ్డూలు గట్టిగా ఉన్నాయని, పంచిపెట్టేందుకు చూసినా తునగడం లేదని కూడా ఆరోపణలు వెల్లువెత్తాయి. లడ్డూల నాణ్యత పెంచాలని, నెయ్యి వాసన లడ్డూల్లో లేకపోయిందని, పంచదార,కలకండ పలుకులు తప్ప కుంకుమపువ్వు, జీడిపప్పు, ఎండుద్రాక్ష,పచ్చకర్పూరం మిశ్రమం అస్సలు కనిపించడంలేదని ఫిర్యాదులు కోకొల్లలు. దీనిపై అప్పట్లోనే టిటిడి అధికారులు ఆ సమయానికి ఏదో ఒక సమాధానం చెప్పి చేతులు దులుపేసుకున్నారు. అయితే లడ్డూపై వస్తున్న ఫిర్యాదులు, ఆరోపణల నేపథ్యంలో మరీ ఏకంగా టిటిడి ఉన్నతాధికారులు పట్టుబట్టి లడ్డూనాణ్యతపై "2023 డిసెంబర్ 9వతేదీ" తిరుమలలో పోటులో పనిచేస్తున్న వైష్ణవ బ్రాహ్మణులుతో దిట్టంప్రకారమే లడ్డూలు తయారుచేస్తున్నామని, కొన్ని తరాలనుంచి పారంపర్యంగా స్వామివారి పోటులో సేవలందిస్తూ లడ్డూల తయారీ జరుగుతోందని పలికించారు. తిరుమలకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం లక్షమందిపైగా భక్తులు వస్తున్నారని, రోజువారీగా 3.50లక్షల లడ్డూలు తయారు చేస్తున్నామన్నారు. లడ్డూల తయారీలో రాజీలేని ధోరణితో పనిచేస్తున్నామని వైష్ణవ బ్రాహ్మణులు నోట వెల్లడించారు. లడ్డూ నాణ్యతపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని ఆరోజు పలికారు. లడ్డూలకు వినియోగించే ముడిసరుకులైన పదార్థాలు నెయ్యిగానీ, జీడిపప్పు, ఎండుద్రాక్ష,కుంకుమపువ్వు నాసిరకం, నాణ్యత లేదని తెలిస్తే అప్పట్లో కల్తీనెయ్యి విషయం పోటుకార్మికులు లేవనెత్తకపోవడం వెనుక ఆంతర్యమేమిటనేది ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. నిజంగా దేవుని లడ్డూలను దిట్టం ప్రకారమే తయారుచేస్తున్నారని భావించినా ..నెయ్యి నాణ్యత లేకపోవడం వల్లే ఇలా రుచికరంగా లేదని, లడ్డూలు నాణ్యత లేదని పోటు కార్మికులు గత ఏడాది జూన్‌లోనే కొత్తగా వచ్చిన టిటిడి ఇఒ శ్యామలరావుకు విన్నవించడం తెలిసిందే.

లడ్డూల నాణ్యత లేదని ఫిర్యాదులు వస్తూనే ఉన్నా అప్పటి టిటిడి ధర్మకర్తలమండలిగానీ, అప్పటి టిటిడి ఉన్నతాధికారులుగానీ ఎందుకు పోటులో పరిస్థితిని అధ్యయనం చేయలేకపోయారనేది ఇప్పుడు సిట్ ఆ దిశగా ఆలోచనచేస్తోంది. గత ఐదేళ్ళలో లడ్డూల నాణ్యత తీసికట్టుగా మారిందని, రుచిగా లేవని ఫిర్యాదులు వచ్చినా అధికారులు,పోటు అధికారులు ఎందుకు నోరుమెదపలేదనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## నడకమార్గంలో భద్రతే ధ్యేయం!

### అలిపిరి నడకదారిలో భక్తులకు ఆంక్షలు

### చిరుతల సంచారంతో టిటిడి అప్రమత్తత

**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం కాలినడకన తిరుమలకొండకు వస్తున్న భక్తుల భద్రతే ధ్యేయంగా టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన ప్రణాళికలు సిద్ధంచేసి, భక్తులను గుంపుగా పంపుతున్నారు. అలిపిరి నడకమార్గంలో 7వ మలుపువద్ద మూడురోజుల క్రిందట చిరుతపులి సంచరించడం, సిసిటివికెమెరాల్లో గుర్తించడం తెలిసిందే. చిరుతపులులు వేసవికి ముందే నడకమార్గంలో, ఘాట్‌రోడ్లలో సంచరించే ప్రమాదం ఉందని గుర్తించిన టిటిడి అధికారులు అటవీ,విజిలెన్స్ సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం2గంటలవరకు 12ఏళ్ళలోపు పిల్లలను,వారి తల్లిదండ్రులను నడకదారిలో అనుమతి నిస్తున్నారు. ఆ తరువాత పిల్లలను తిరుమలకు కాలినడకన అనుమతించడంలేదు. ఇక ఉదయం నుండి రాత్రి 9గంటల వరకు 70మంది వరకు భక్తులను విజిలెన్స్ సిబ్బంది గుంపుగా పంపుతున్నారు. ఇలా చేయడం వల్ల చిరుతలు దారి తప్పి వచ్చినా భయంతో జనానికి దగ్గరరావని చెబుతున్నారు. అంతేగాక రాత్రి 9గంటలకు అలిపిరి కాలినడక మార్గాన్ని మూసివేస్తున్నారు. గత మూడేళ్ళుగా వరుసగా జరిగిన చిరుతల దాడులు, చిన్నారులను హతమార్చడం వంటి ఘటనలు దృష్టిలో ఉంచుకుని టిటిడి ఇప్పుడు మరింత జాగరూకతతో వ్యవహరిస్తోంది. భక్తుల చేతుల్లో కర్రలు కూడా తీసుకెళ్ళేలా చూస్తున్నారు. దీనివల్ల కొంతవరకు భయం ఉండదని భావిస్తున్నారు. పూర్తిగా అటవీప్రాంతానికి ఆనుకునే ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో గాలిగోపురం నుండి 7వ మైలువరకు, మొదటిఘాట్‌రోడ్డు కలిసే లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఇప్పటికే విజిలెన్స్, అటవీశాఖ సిబ్బంది అలర్ట్‌గా ఉంటున్నారు. కాలినడక మార్గంలో,ఆనుకుని ఉన్న అటవీప్రాంతంలో సిసికెమెరాలు నిఘా ఉన్నాయి. శ్రీవారిమెట్టు దారిని కూడా సాయంత్రం 5గంటలకే మూసివేస్తున్నారు. నడకమార్గాల్లో చిరుతపులులు, వన్యమృగాలు సంచారం వేసవిలో ఎక్కువగా ఉంటుందని అటవీశాఖ వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో అలిపిరి కాలినడక మార్గంలో మరింతగా భద్రతకు ఉపక్రమించింది. అలిపిరి నుండి తిరుమలకు కాలినడకన 25వేలమంది వరకు భక్తులు రోజూ వస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కొండకు చేరుకుంటున్నారనేది టిటిడి వర్గాల సమాచారం. నడకమార్గంలో మెట్లెక్కుతూ చిన్నపిల్లలు తల్లిదండ్రులు, కుటుంబసభ్యులను వదలి ముందుగా వెళ్ళకుండా కూడా విజిలెన్స్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నడకదారిలో ఇప్పటికే 50మంది టిటిడి భద్రత సిబ్బంది, 30మంది అటవీశాఖ సిబ్బంది గస్తీ తిరుగుతున్నారు. ప్రస్తుతం చిరుతల సంచారంతో భద్రత సిబ్బంది మరింత అప్రమత్తమయ్యారు. తిరుమల పోలీసులు కూడా నడకమార్గంపై ఫోకస్ పెట్టారు. మెట్ల మార్గంలో ఫోకస్ లైట్లతోపాటు 500 ట్రాప్ కెమెరాలను ఏర్పాటుచేశారు.అలిపిరినుండి గాలిగో పురం,7వ మైలు దగ్గరహెచ్చరికలబోర్డులు ఏర్పాటుచేసింది.



## ఎన్టీఆర్ ట్రస్టుకు డిప్యూటీ సిఎం పవన్ రూ.50లక్షల విరాళం

**విజయవాడ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ ట్రస్టు సేవా కార్యక్రమాలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రూ.50లక్షల విరాళం ఇస్తున్నట్లు 'ఎక్స్' వేదికగా ఆదివారం ప్రకటించారు.ఎలాంటి ప్రచార హంగామా లేకుండా సేవ చేసుకుంటే వెళ్లడం ఎన్టీఆర్ ట్రస్ట్‌కు ఉన్న ప్రత్యేకత అని మరో వందేళ్ల పాటు ఇది కొనసాగాలని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. నిన్న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో యూఫోరియా మ్యూజికల్ నైట్ ఈవెంట్ జరిగింది.ఆ కార్యక్రమానికి పవన్ కల్యాణ్ వెళ్ళారు.ఈ సందర్భంగా ఆయన ట్రస్టు ఛైర్మన్ నారా భువనేశ్వరి అంటే నాకు అపారమైన గౌరవం. కష్టాలు ఒడుదొడుకుల్లో చెక్కు చెదరకుండా బలమైన సంకల్పంతో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఆమెను దగ్గరి నుంచి చూశా. అలాంటి వ్యక్తి ఎన్టీఆర్ ట్రస్ట్ నేతృత్వంలో తలసీమియా బాధితుల కోసం కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది.బాలకృష్ణని ఎప్పుడు కలసినా బాలయ్య అని పిలువు అంటారు కానీ, నాకు సార్ అనే పిలవాలనిపిస్తుంది. ఎవరినీ లెక్క చేయని వ్యక్తిత్వం ఆయనది. తాను అనుకున్నది బలంగా ముందుకు తీసుకెళ్లే వ్యక్తి . ఎన్ని తరాలు వచ్చినా ప్రేక్షకులు ఆకర్షించే నటన ఆయన సొంతమన్నారు. . సినిమాల్లోనే కాదు, సేవాల్లోను ముందుంటారు. ఇవన్నీ గుర్తించే ప్రధాన నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఆయనను పద్మభూషణ్‌తో గుర్తించింది. ప్రచార హంగామాలేకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవ చేసుకుంటూ వెళ్తుంది. విదేశాల నుంచి వైద్యులు వచ్చి, చికిత్స చేసి వెళ్లిపోతారు. ఎన్టీఆర్ మన మధ్య లేకపోయినా ట్రస్ట్ కొనసాగించడం చాలా కష్టం అలాంటిది 28 ఏళ్లుగా ట్రస్ట్ కొనసాగించడం ఇప్పుడు తలసీమియా బాధితుల కోసం ఈవెంట్‌ను ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం. నా దగ్గరకు వచ్చే బాధితులకు సాయం చేయమని కోరుతూ సీఎం చంద్రబాబు ఆఫీస్‌కు లేఖరాస్తే వారు స్పందించే తీరు అద్భుతంగా ఉంటుంది. ట్రస్ట్‌ను ఎప్పుడూ నిర్వీర్యం చేయాలి. హైజాక్ చేయాలనుకునేవాళ్లు ఉంటారు. దాన్ని కాపాడుకుంటూ చంద్రబాబు వచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ బోర్డు సభ్యులందరికీ నా అభినందనలు . మేమంతా ట్రస్ట్ కోసం మా వంతుసాయం చేస్తాం. ఎంత సేపూ పనే కాదు. సహాయ కార్యక్రమంలో వినోదం చూడొచ్చని మా మ్యూజికల్ నైట్ ద్వారా నిరూపించారు. విజయవాడకు వన్నె తీసుకొచ్చారు.



ఈ కార్యక్రమానికి సంగీతం అందిస్తున్న తమన్‌కి ప్రత్యేక అభినందనలు. నేను కూడా తలసీమియా బాధితులకోసం ఎన్టీఆర్ ట్రస్ట్‌కు రూ.50 లక్షలు విరాళం అందిస్తున్నట్లు పవన్ తెలిపారు.

## బిసిల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, ఫిబ్రవరి 16:ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దపెద్ద వేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని అజయ్ కన్వెన్షన్ హాల్ నందు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహాసభకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతిగా వారి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారన్నారు. గత మూడు పర్యాయాలు సీఎంగా ఉన్నప్పుడు బీసీల అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. బీసీల సహాయ సహకారాల వల్ల కూటమి ప్రభుత్వం అత్యధిక స్థానాలలో ఘన విజయం సాధించిందన్నారు. రాబోయే రోజులలో బీసీలకు ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచి ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు.



వార్త

విధి అంటూ ఎవరూ సృష్టించలేదు. మనకు మనమే సృష్టించుకున్నాం. మన మాట, ఆలోచన, ప్రవర్తన వల్ల మన జీవితానికి మనమే బాధ్యులం.

-డబ్ల్యు ఎమర్సన్

# మెట్టు దిగని ట్రంప్!


అధ్యక్షుడుగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్‌ట్రంప్ ప్రపంచదేశాలపై దూకుడు ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే. తమ దేశ వాణిజ్య లోటును భర్తీచేసుకునేందుకు ఎడాపెడా సుంకాలు విధిస్తూ ప్రపంచదేశాలకు సమస్యలు తెచ్చిపెడుతున్నారు. మిత్రదేశం, వ్యూహాత్మక భాగస్వామ్య దేశం అని చెపుతున్న అమెరికా భారత్ విషయంలో కూడా తగ్గేదేమీ లేదని ట్రంప్ చెప్పేసారు. ఫ్రాన్స్‌లో తన పర్యటనను ముగించుకుని అమెరికాకు వెళ్లిన ప్రధాని ఒక్క ప్రతీకార పన్నుల విషయంలో తప్ప మరిన్నింటిపైనా సానుకూలంగానే వ్యవహరించారు. అమెరికా ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవడం ఖజానాను మరింత పరిపుష్టం చేసుకునేందుకు ఈ చర్యలు తప్పవని తెగేసి చెప్పేశారు. తొలి విడతగా చైనా, మెక్సికో, కెనడా, స్పెయిన్ వంటి దేశాలపై సుంకాలు విధించిన ట్రంప్ ఇతర దేశాలపైనా తప్పవన్నారు. అంతేకాకుండా డాలర్ కరెన్సీతో కాకుండా ఇతరత్రా కొత్త కరెన్సీలను తీసుకురావాలని భావిస్తే బ్రిక్స్‌దేశాలకు కష్టాలు తప్పవని మరీ హెచ్చరించారు. అంతర్జాతీయ వాణిజ్యంలో డాలర్ ఇప్పుడు కీలక చెలామణి కరెన్సీగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈసంగతి అటుంచితే సుంకాల గురించే మనం చర్చించుకోవాలి.ఏ దేశమైనా విదేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై సుంకాలు పన్నుల రూపంలో వసూళ్లు సహజమే. అయితే మిత్రదేశమైనా మరేవాణిజ్య మిత్రదేశమైనాసరే ఆ దేశం తమఉత్పత్తులపై ఎంతమేర సుంకాలు విధిస్తుందో అంతేస్థాయిలో తమదేశానికి వచ్చే దిగుమతులపైనా సుంకాలు, పన్నులు విధిస్తుంటాయి. ఇది అనాదిగా వస్తున్న సాంప్రదాయమే. అమెరికా నుంచి ఎగుమతి అవుతున్న వస్తువుల బిల్లుతో పోలిస్తే అమెరికాకు వస్తున్న బిల్లు అధికంగా ఉంటున్నది. గత ఆర్థికసంవత్సరంలో భారత్‌తో అమెరికాకు వాణిజ్య లోటు 35.31బిలియన్ డాలర్లు అని ఈలోటును పూడ్చుకోవాలంటే పరస్పర పన్నువిధానం తప్పదన్న వాదనను తెరపైకి తెచ్చారు. అంతేకాకుండా మిత్ర దేశం అయినా మరేదేశమైనా సరే ఆదేశం తమ వస్తువులపై ఎంతశాతం మేర దిగుమతి సుంకాలు విధిస్తుంటే అంతేస్థాయిలో మేం కూడా ఆదేశం నుంచి వచ్చే వస్తువులపై సుంకాలువేస్తాం అందులో భారత్‌కు మినహాయింపు అంటూ ఏమీఉండదు అని మీడియా సమావేశంలోనే ట్రంప్ స్పష్టం చేసారు. భారత్ ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న ట్యారిఫ్ ల సగటురేటు 3.3శాతం అయితే అమెరికా ఉత్పత్తులపై మనదేశం విధిస్తున్న ట్యారిఫ్‌ల సగటురేటు 17శాతంగా ఉంది. అందువల్లనే ఇప్పుడు పరస్పర సుంకాలు తప్పవన్న వాదనతో ట్రంప్ ఆ దిశగా అడుగులు వేసారు. దేశీయ పరిశ్రమలను రక్షించుకోవాలన్న లక్ష్యంతో దిగుమతులపై అధిక సుంకాలు వేస్తే ఒక్కోసారి ఇలాంటి ధరలు కూడా పెంచుకో వాల్సిన అనివార్య పరిస్థితులు ఎదురవుతాయి.ట్రంప్ విధించే ఈ సుంకాల వల్ల ఔషధ తయారీ, ఎగుమతులు, రత్నాభరణాలు ఎగుమతులు, ఇనుము ఉక్కు, వాహనాలు, విద్యుత్ యంత్రపరికరాలు, జౌళిరంగం వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, ఆహార పదార్థాలపైనా ఎక్కువ ఉంటుంది. అంటే భారత్ నుంచి ఎగుమతి చేసే డెయిరీఉత్పత్తులు, పళ్ల తృణధాన్యాలు,నూనెగింజలు, కొవ్వులు, నూనెలు, పొగాకు ఉత్పత్తులు వంటి వాటిపై అమెరికా 150నుంచి 188శాతం వరకూ ఇప్పుడు సుంకాలు విధిస్తుంది. కాఫీ, టీ,సుగంధద్రవ్యాలు, చేపలు, మత్స్య ఉత్పత్తులు రసాయనాలపై 35 శాతం నుంచి 56శాతం వరకూ కూడా ఈ సుంకాలువిధిస్తుంది. ప్రతీకార సుంకాలులేదా పరస్పర సుంకాలపేరిట అమెరికా విధిస్తున్న సుంకాలతో ప్రపంచ దేశాల మధ్య వాణిజ్య యుద్ధాలు మళ్లీ చెలరేగుతాయి. ఇప్పటికే చైనా ప్రతీకార సుంకాలను విధించింది. 25 శాతం వరకూ అమెరికా విధిస్తే అదే స్థాయిలో చైనా కూడా విధించింది. ఇక ఐరోపా దేశాలు కూడా ఇదే దారిలో వెళుతున్నాయి. యూరోపియన్ కమిషన్‌లో చర్చించిన తర్వాత నిర్ణయం ప్రకటిస్తామని, అమెరికాకు ధీటుగా తాముకూడా వ్యవహరించక తప్పదని స్పష్టంచేసాయి. దీంతో అమెరికా ఉత్పత్తులు ఐరోపా కూటమిలోని 27దేశాల్లో ఏదేశానికి వెళ్లినా అమెరికా ఎంతమేర సుంకాలు విధిస్తుందో యూరోల్లో అంతే సుంకాలు అమెరికా ఉత్పత్తులపై చెల్లించుకోవాల్సి ఉంటుంది.అమెరికా తన ఆర్థిక పరిపుష్టిని పెంచుకోవడం కోసం ఈ సుంకాలు విధిస్తున్నదని తెలుస్తోంది. మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ నినాదంలో ఇదికూడా ఒక భాగమే. ట్రంప్ మొదటిసారి బాధ్యతలు స్వీకరించిన కాలంలోనే ప్రముఖ బైకర్ కంపెనీ హార్లే డేవిడ్‌సన్ ఈ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చినప్పటినుంచి ట్రంప్ మదిలో సుంకాలు కదలాడుతున్నాయి. ఎన్నికల ప్రచారం నుంచే తమ ఉత్పత్తులపై అధిక సుంకాలు వేసే దేశాలపై ప్రతీకార సుంకాలు తప్పవని హెచ్చరిస్తూ వచ్చారు. మిత్రదేశమైనా వ్యూహాత్మక మైత్రీదేశమైనా కూడా ఈ సుంకాలు ఆదేశాలు, పన్నులకు లోబడి ఉంటాయని వెల్లడించారు. ఈ ఒక్క అంశంలో మినహాయిస్తే భారత్‌కు ట్రంప్ అన్నివిధాలా సహకరిస్తామని బహిరంగంగానే చెప్పేసారు. ఇక అక్రమ వలసలపై భారత్ కూడా తన వైఖరిని స్పష్టం చేసింది. అక్రమ వలసదారులను మేమే వెనక్కి రప్పిస్తామని ప్రపంచవ్యాప్తంగా ఈ విధానం సరైనదేనని, దశాబ్దాలుగా అనుసరిస్తున్న విధానమేనని భారత్ కూడా ఏకీభవించడంతో సమస్యకు తెరపడింది. మొత్తం మీద ప్రధానిమోడీ అమెరికా పర్యటన ఒక్క సుంకాల పరంగా మినహాయిస్తే రక్షణ, వాణిజ్య, ఇంధన రంగాల్లో ఒప్పందాలతో సత్ఫలితాలిచ్చిందనే చెప్పుకోవచ్చు.

జీవితానికి అర్థం తెలుసుకుంటే మానసిక అశాంతి ఉండదు. కాంతి ప్రవేశిస్తే చీకటి నశించినట్లే.



మార్షల్

తమ తప్పులను కప్పిపుచ్చుకోవాలని ప్రయత్నించే వారే ఇతరులలో తప్పులను ఎత్తిచూపుతారు.



ఒవిడ్

# ప్రజావాక్కు



## రైల్వే శాఖ పనులు వేగవంతం కావాలి!

ఈ సంవత్సరం కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రంలో రైల్వే అభివృద్ధిపనులకు 9417 కోట్ల రూపాయలు కేటాయించారు. క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేస్తేనే మొత్తం నిధులనువినియోగించుకునే అవకాశంఉంది.లేకుంటే సహజంగా మన రైల్వే శాఖ పనులు నత్తనడకన సాగుతూ, ఒక సంవత్సరంలో పూర్తి చేయవలసిన పనులు నాలుగు సంవత్సరాలు తీసుకుంటారు. ఇటీవలి కాలంలో స్థానిక ప్రజా ప్రతినిధులు రైల్వేగుత్తేదారులునుంచి పర్సంటేజ్‌లు గుంజటంతో వాళ్లు కూడా పనులు చేపట్టడానికి జంకుతున్నారు. పనులువేగవంతంకావాలంటున్న ముఖ్యమంత్రి గారు, రైల్వేశాఖ పనులపై ప్రత్యేక దృష్టిసారించాలి. ప్రతి ప్రాజెక్టుకి స్థానిక ఎం.పి. నేతృత్వంలో ఒక సమన్వయ కమిటీ ఏర్పాటుచేసి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న సంగారెడ్డి జిల్లా బొల్లారం పారిశ్రామికప్రాంతాల్లో ఎన్నోఫార్మా,ఇంజినీరింగ్ సంస్థలు ఉన్నాయి.ఈ సంస్థల్లో చాలామంది ఉత్తర భారత రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు పనిచేస్తూ కుటుంబాలతో జీవిస్తున్నారు. బాచుపల్లి నుంచి బొల్లారంకు వెళ్లే రోడ్డు నిత్యం భారీ వాహనాలు, రెడీమిక్స్ వాహనాలతో రద్దీగా ఉండటంతో రోడ్లు పూర్తిగా చెడిపోయినవి. రోడ్లు చెడిపోవడం వలన దుమ్ము, ధూళితో వాహనదారులు ప్రయాణించడం కష్టంగాఉంది.కావున అధికారులు ఇట్టి రోడ్డుకు మరమ్మత్తు చేసి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైద్రాబాద్

## సమాజహితం అవసరం

కొన్ని వార్తా ఛానల్స్, కొన్ని ప్రధాన పత్రికలు సినిమా, నేర వార్తలు,రాజకీయాలకు ఎక్కువప్రాధాన్యత ఇస్తున్నాయి. సైన్స్,సాహిత్యం, విద్య,వినోదానికి సంబంధించిన కార్యక్రమాలు ప్రసారం చేయడం లేదు.అందువలన ప్రజలు మీడియాకు దూరం అయ్యే అవకాశం ఉంది. పత్రిక, ఛానల్స్ అధినేతలు రేటింగ్స్ కోసం కాకుండా, సమాజ హితం కొరకు కార్యక్రమాలు నిర్వహించాలి.

- పుట్లూరి రాంనర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

## నేరచరితులను నిషేధించాలి

క్రిమినల్ చరిత్ర కలిగినవారికి రాజకీయపార్టీలు ఎన్నికలద్వారా చట్ట సభలకు పంపడం వారిలో కొందరు మంత్రులు కావడం ఏమాత్రం ఆశ్చర్యం కలిగించని వాస్తవం. కోర్టులకీ విషయం తెలియందీకాదు. నేర ప్రజాప్రతినిధుల చేతిలో లక్షల ఓట్లు ఉండటం,కోటీశ్వరులు కావడంతో భారతీయ జనతా పార్టీతో సహా అన్నిపార్టీల వారు వీరినే తమ ప్రతినిధులుగా నిలబెడుతున్నారు. ఇది జగమెరిగిన సత్యం.ఇన్నేళ్లుగా నిద్రపోయిన సుప్రీం కోర్టు ఇప్పుడు మేల్కొని నేరస్తులుగా నిరూపింపబడిన వారిని ఎన్నికలలో పోటీ చేయకుండా శాశ్వత నిషేధం విధించాలని, దీనిమీద మూడువారాలలో అభిప్రాయాన్ని తెలుపమని కేంద్రానికి, ఎలక్షన్ కమిషన్‌కు ఆదేశాలను జారి చేసింది. నేరస్తులను లామేకర్సుగా చేస్తే ఏం ప్రయోజనం? లా బ్రేకర్సుగా మారిన సందర్భాలెన్నో మన ప్రజాస్వామ్యంలో చూశాం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## స్కూల్ బ్యాగ్ మోత తగ్గించాలి

పిల్లలకు బరువుగా అనిపించే బ్యాక్‌ప్యాక్‌ను మోసుకెళ్ళే సుపరిచితమైన దృశ్యం చాలా మంది తల్లిదండ్రులు, విద్యావేత్తలకు ఆందోళనకలిగిస్తుంది.పాఠ్యపుస్తకాలుపాఠశాలసామాగ్రి అభ్యాస ప్రక్రియలో అవసరమైన భాగం అయితే, భారీ సంచులు పిల్లల అభివృద్ధి చెందుతున్న శరీరానికి తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తాయి. బాల బాలికల విద్యాభ్యాసం లోపభూయిష్టమైన మన విద్యావిధానం వలన ఒత్తిడిమయంగా మారుతోంది. ప్రాథమిక దశ నుండే పిల్లలపై పెనుభారం మోపుతోంది. ఎల్ కె జి నుండి పదేసి కిలోల బరువును భుజాన్న వేసుకొని భారంగా స్కూలు వైపు అడుగులు వేసే ఆ అభం శుభం తెలియని చిన్నారులను చూస్తే ఎవరికైనా హృదయం ద్రవించక మానదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఉచితాలపై మదింపు ఏది?

నేడు మహారాష్ట్ర మొదలుకొని ఢిల్లీవరకు ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా మహిళలు విద్యార్థివిద్యార్థినీలు,గృహిణులు అనే తేడాలేకుండా ఉచిత మంచినీరు నుండి మొదలు పెట్టి ఉచిత ప్రయాణం వరకు అన్ని ఉచితాల పేరు మీదుగా అభివృద్ధి నమూనా తయారు అవ్వడం ఎంతమాత్రం సమంజసం కాదు. ఎందుకంటే అన్ని ఉచితాలే చేస్తే ప్రభుత్వ ఖజానా డొల్లపోయి అప్పుల కుప్పలుగా తయారు అవుతున్నాయి. ఇదిఆర్థిక వ్యవస్థ కుప్పకూలడానికి సామాజిక చిలికకు దారితీస్తుంది.

-భారత అవినాష్, జనగామ

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారతీయుల బహిష్కరణ, సవాళ్లు

**అక్రమ వలసదారులపై అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న కఠినచర్యలు భారతీయ కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వారి జీవనోపాధి, పిల్లల విద్య, భవిష్యత్తు అనిశ్చితిలో పడుతున్నాయి. భారత ప్రభుత్వం అమెరికా అధికారులతో చర్చలు జరపాలి. బహిష్కరణలను తగ్గించేందుకు, భారతీయుల హక్కులను రక్షించేందుకు కృషి చేయాలి. బహిష్కరణల వల్ల భారతదేశంలో నిరుద్యోగిత, ఆర్థికభారం పెరగవచ్చు. అదేవిధంగా, అమెరికాలో భారతీయుల ప్రతిష్ఠకు కూడా దెబ్బతగలవచ్చు. ఈ పరిస్థితిలో భారత ప్రభుత్వం తన ప్రజల గౌరవాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలి. అమెరికా వంటి దేశాలతో వ్యూహాత్మక సంబంధాలు కొనసాగించడం ఒకవైపు అవసరం. అయినా, భారతీయుల హక్కులను, గౌరవాన్ని పరిరక్షించడం మరింత ప్రాధాన్యతనీయాల్సినాంశం. ఇతర దేశాల్లా గట్టిగా స్పందించి, అమెరికా నుండి సమాధానం కోరే ప్రయత్నంచేయాలి.**

ఎం.కె.కుమార్

అమెరికాలో అమర్ (పేరు మార్చబడింది) అనే భారతీయ అక్రమ వలసదారుని దినచర్య సాధారణంగా కనిపిస్తుంది. ఉదయం లేచి గ్యాస్ స్టేషన్‌కు నడిచి వెళ్లడం, రాత్రికి ఇంటికి తిరిగి వచ్చి కొంత టేక్‌అవే ఆహారంతినడం. కానీ దీని వెనుక అతను ఎప్పుడూ చట్టానికి దొరక్కుండా ఉండేందుకు తీసుకునే జాగ్రత్తలు, అనుభవించే భయం, ఎదుర్కొనే పరిమితులు చాలా ఉన్నాయి. అతను డ్రైవింగ్ లైసెన్స్ పొందలేదు, రిజిస్టర్డ్ ఉద్యోగం చేయలేదు, ఏ చిన్న పొరపాటు జరిగినా తనను పట్టుకొని బహిష్కరిస్తారన్న భయం అతనిలో ఉంటుంది. అది నిజానికి ఒక నిరంతరంగా దాక్కునే ప్రయాణమే. భారతదేశం నుండి చాలా మంది పత్రాలు లేని వలసదారులు అమెరికాలో ప్రవేశించేందుకు మధ్య మార్గాలను అనుసరిస్తారు. వీసా గడువు ముగిసినా ఉండిపోవడం. లేదా అక్రమ మార్గాల ద్వారా సరిహద్దులు దాటడం. ఈ ప్రమాదకర ప్రయాణానికి వారంతా భారీ మూల్యం చెల్లించాలి. అమెరికాలో పత్రాలు లేని వలసదారుల సమూహంలో భారతీయులు మూడవ స్థానంలో ఉన్నారు. తాజా పాలనలో ఇమ్మిగ్రేషన్ నియమాలు మరింత కఠినతరమవడంతో వారు మరింత ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇటీవల అమెరికా నుండి అనధికార వలసదారులైన భారతీయులను సంకెళ్లు వేసి, చేతులు, కాళ్లు కట్టివేసి బహిష్కరించడం తీవ్రంగా కలత కలిగించింది. ఈ వలసదారులు మెరుగైన జీవనం కోసం ప్రయత్నించారు. వారి పట్ల అనుసరించిన పద్ధతి మానవత్వంలేనిదిగా కనిపిస్తోంది. అక్రమంగా దేశంలో ప్రవేశించాలనుకోవడం తప్పే. అయినావారిపై ఇలా అమానుషంగా వ్యవహరించడం సమర్థనీయం కాదు. అమెరికాకు తన చట్టాలను అమలు చేసే హక్కుంది. ఈ తరహా చర్యలు మానవ హక్కులను ఉల్లంఘిస్తాయి. బహిష్కరణ ప్రక్రియలో గౌరవాన్ని కాపాడేలా చూడాల్సిన అవసరం ఉంది. కానీ, వీరిని నేరస్తుల్లా సంకెళ్లు వేయడం, నలభై గంటల పాటు కదలిక లేకుండా చేయడం, కనీస అవసరాలు కూడా అందించకపోవడం దయనీయ పరిస్థితిని సూచిస్తున్నాయి. ఈ విధానం చాలా దేశాల్లో వ్యతిరేకతను రేకెత్తించగా, భారతప్రభుత్వంమాత్రం దీనిపై గట్టి ప్రకటన చేయలేదు. గ్వాటెమాల, మెక్సికో, కొలంబియా వంటి దేశాలు తమ పౌరులపై ఇటువంటి అన్యాయాన్ని తీవ్రంగా ఖండించాయి. కానీ, భారత ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు నిరసన వ్యక్తం చేయలేదు. అమెరికా ప్రభుత్వం ఈ చర్యలను సమర్థించడానికి ప్రయత్నిస్తోంది. భారత ప్రభుత్వం తన పౌరుల గౌరవం కోసం ప్రశ్నించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అంతేకాక, భారత ప్రభుత్వం ఇటీవల అమెరికా నుండి దిగుమతులు చేసే కొన్ని ఉత్పత్తులపై సుంకాలు తగ్గించింది. ఇది సరైన సమయంలో తీసుకున్న నిర్ణయమా? భారతీయుల పట్ల అక్కడ అమానవీయంగా వ్యవహరించినప్పుడు, ఆ దేశానికి ఎలాంటి ఆర్థిక లాభాలు కలిగించే విధానాన్ని కొనసాగించడం సమంజసం కాదు. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ ఉద్యమం కఠినమైన వలస విధానాలను ప్రోత్సహిస్తోంది. అమెరికా ఫస్ట్ అనే సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చింది. ట్రంప్ నాయకత్వంలో, అమెరికా పరిశ్రమలను రక్షించేందుకు విదేశీ ఉత్పత్తులపై సుంకాలు పెంచారు. అక్రమ వలసలను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకోవడం కొనసాగుతోంది. భారతీయుల పట్ల జాత్యహంకార ధోరణి పెరగడం మరింత ఆందోళన కలిగించే అంశం. అమెరికాలో భారతీయుల జనాభా గణనీయంగా పెరుగుతోంది. 2024 నాటికి, సుమారు 50లక్షల మంది భారతీయులు అమెరికాలో నివసిస్తున్నారు. అయితే, వీరిలో కొంతమంది అక్రమంగా నివసిస్తున్నారు.



2022 నాటికి, అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయుల సంఖ్య సుమారు 2,20,000గా ఉంది. అమెరికా ప్రభుత్వం అక్రమ వలసదారులపై కఠిన చర్యలు తీసుకుంటోంది. 2009 నుండి 2024 వరకు, మొత్తం 15,668 మంది భారతీయులను అమెరికా నుండి బహిష్కరించారు. ఇటీవల, అక్రమంగా నివసిస్తున్న 205 మంది భారతీయులను అమెరికా నుండి భారత్‌కు పంపించారు. అమెరికాలోని అక్రమ భారతీయ వలసదారుల సంఖ్య 2015లో 560,000 నుండి 2022 లో 220,000కి తగ్గింది. 2020 నుండి అక్రమంగా అత్యధిక సంఖ్యలో అక్రమ భారతీయ వలసదారులున్న రాష్ట్రాలు అత్యధిక సంఖ్యలో చట్టబద్ధమైన భారతీయ వలసదారులు ఉన్న రాష్ట్రాలకు సమానం. కాలిఫోర్నియా, టెక్సాస్, న్యూజెర్సీ, న్యూయార్క్, ఇల్లినాయిస్ ఇందుకు ఉదాహరణ.కానీ ఒహియో, మిచిగాన్, న్యూజెర్సీ, పెన్సిల్వేనియాలలోని మొత్తం అనధికార జనాభాలో భారతీయులు 10శాతంకంటే ఎక్కువ మంది ఉన్నారు. టేనస్సీ, ఇండియానా, జార్జియా, విస్కాన్సిన్, కాలిఫోర్నియాలలోని మొత్తం భారతీయులలో నాలుగింట ఒక వంతు కంటే ఎక్కువ మంది అక్రమ భారతీయులున్నారు. నాలుగు కీలక రాష్ట్రాలైన మిచిగాన్, పెన్సిల్వేనియా, జార్జియా, విస్కాన్సిన్, మరో రెండు రెడ్ స్టేట్స్ అయిన టేనస్సీ, ఇండియానాలలో వారి జాతీయ వాటా కంటే అక్రమ భారతీయ వలసదారుల వాటా ఎక్కువగా ఉంది. ఇది రాజకీయ ప్రాముఖ్యతను కలిగించవచ్చు. ప్రవేశించే వారి సంఖ్య పెరిగినట్లు ఈ అధ్యయనం వెల్లడించింది. ట్రంప్ పాలనలో కఠిన వలస విధానాలు, గ్రీన్ కార్డు ఆమోద రేట్లు తగ్గడం, భారతదేశ ఆర్థిక అభివృద్ధి వంటి కారణాలు అక్రమ నివాసితుల తగ్గుదలకు దారితీశాయి. అయితే, మెక్సికో మార్గం నుండి కెనడా మార్గానికి మార్పు, పంజాబీ వలసదారుల పెరుగుదల, ఆశ్రయం దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరగడం తదితర అంశాలు కొత్త వలస ధోరణులను సూచిస్తున్నాయి. అమెరికా ప్రభుత్వం అక్రమ వలసదారులను నిర్బంధించి, అనంతరం స్వదేశాలకు పంపిస్తోంది. అయితే,"క్యాంటమా జైలు' వంటి ప్రత్యేక జైళ్ల గురించి ప్రామాణిక సమాచారం లేదు. ఆశ్రయం కోసం దరఖాస్తు చేసుకున్న భారతీయ వలసదారులలో పంజాబీ మాట్లాడేవారే అతిపెద్ద సమూహంగా ఉన్నారని వార్తలొచ్చాయి. 2001 నుండి 2022 మధ్య, భారత జాతీయులకు సంబంధించిన ఆశ్రయం కేసుల్లో మూడింట రెండు వంతులు (66శాతం) పంజాబీ మాట్లాడేవారే దాఖలు చేశారు.పంజాబీ తరువాత, భారతీయ ఆశ్రయం కోరే వారు మాట్లాడే ఇతర సాధారణభాషలు హిందీ (14శాతం), ఇంగ్లీష్ (8శాతం), గుజరాతీ (7శాతం) వున్నారు. పంజాబీ మాట్లాడేవారికి సంబంధించిన కేసులు కూడా ఆశ్రయం అభ్యర్థనలకు అత్యధిక ఆమోద రేట్లనుచూశాయి. 58శాతం హిందీ మాట్లాడేవారు, 25శాతం గుజరాతీ మాట్లాడేవారు ఆమోదం పొందగా, 63శాతంమందికి ఆశ్రయం మంజూరు చేయబడింది. ఈ పరిణామాలు అమెరికాలో నివసిస్తున్న భారతీయులపై ప్రభావం చూపుతున్నాయి. అక్రమంగా నివసిస్తున్నవారు తమ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు. భారత ప్రభుత్వం, అమెరికా ప్రభుత్వం కలిసి ఈ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలి. భారతీయులు ఉద్యోగ, విద్యా అవకాశాల కోసం అమెరికాకువలస వెళ్తున్నారు. అయితే, వీసా పరిమితులు, ఇమ్మిగ్రేషన్ నిబంధనల కఠినతరం కారణంగా కొంతమంది అక్రమంగా నివసించాల్సి వస్తోంది. అక్రమ వలసదారులపై అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న కఠినచర్యలు భారతీయ కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వారి జీవనోపాధి, పిల్లల విద్య, భవిష్యత్తు అనిశ్చితిలో పడుతున్నాయి. భారత ప్రభుత్వం అమెరికా అధికారులతో చర్చలు జరపాలి. బహిష్కరణలను తగ్గించేందుకు, భారతీయుల హక్కులను రక్షించేందుకు కృషి చేయాలి. బహిష్కరణల వల్ల భారతదేశంలో నిరుద్యోగిత, ఆర్థికభారం పెరగవచ్చు.అదేవిధంగా, అమెరికాలో భారతీయుల ప్రతిష్ఠకు కూడా దెబ్బతగలవచ్చు.ఈ పరిస్థితిలో భారత ప్రభుత్వం తన ప్రజల గౌరవాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలి. అమెరికా వంటి దేశాలతో వ్యూహాత్మక సంబంధాలు కొనసాగించడం ఒక వైపు అవసరం. అయినా, భారతీయుల హక్కులను,గౌరవాన్ని పరిరక్షించడం మరింత ప్రాధాన్యతనీయాల్సినాంశం. ఇతరదేశాల్లా గట్టిగా స్పందించి,అమెరికా నుండి సమాధానం కోరే ప్రయత్నంచేయాలి. ●

# వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువభారతం!

బి.మధుపాళి

భారతదేశ జనాభా నేడు 145 కోట్లు దాటింది. భారతీయుల సగటు వయస్సు 28.4 ఏళ్లు మాత్రమే ఉండడంతో మన దేశాన్ని యువ 'భారత్' అంటూ సగర్వంగా పిలుస్తున్నాం. దేశ జనాభాలో 14ఏళ్లలోపు జనాభా 24 శాతం, 25 ఏళ్ల లోపు జనాభా 50శాతం, 35 ఏళ్లలోపు జనాభా 65శాతం నమోదు అవుతున్నది. నేటి ఈ విచిత్ర పరిస్థితుల్లో ప్రపంచ యువత కేంద్రంగా భారత్ నిలుస్తున్నది. భారత్‌కు మాత్రమే సొంతమైన యువశక్తిని క్రమ పద్ధతిలో పెంచి పోషిస్తే రేపటి భారత భవిష్యత్తు ఉజ్వలంగా ఉండగలదని అంచనా వేస్తున్నారు. నేటి యువ భారతానికి నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాలు సమృద్ధిగా ఉన్న యువత తక్షణ అవసరంగా మారింది. మన యువతను సన్మార్గంలో నిలుపగలిగితే దేశ, విదేశాల్లో వారి అవసరం పెరిగి నిరుద్యోగం తగ్గడం, దేశం సమగ్రాభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేయడం సుసాధ్యం అవుతుందని మరిచిపోరాదు. కరోనా విపత్తు అనంతరం భారత ఆర్థిక గమనం మందగించడంతోపాటు ధనికుల సంపద పెరగడం, పేదలు నిరుపేదలుగా మారడం జరుగుతూ అసమానవతలు, ద్రవ్యోల్బణం క్రమంగా పెరుగుతున్నవేళ 2025 సంవత్సరమైనా మన ఆర్థిక అనారోగ్యాలకు సరైన ఔషధ చికిత్సలు అందించాలి. ప్రభుత్వాల నగదు బదిలీ సంక్షేమ పంపకాలు క్రమంగా పెరగడంతో పాటుమధ్య తరగతి, సంపన్న వర్గాలపై పన్నుల పోటు పెరగడం కూడా కొంత కలవం పెడుతున్నది. వేతనాలు తగ్గడం, ఉద్యోగ ఉపాధులు సన్నగిల్లడంతో పేదలు నలిగిపోతున్నారు. నేటి యువ భారతంలో ఉద్యోగ, ఉపాధుల కొరతతో యువశక్తి నిర్వీర్యం అవుతున్నదని, ప్రైవేటు రంగాలకు అందించే ఆర్థికవెసులుబాటు సబ్సిడీలను ఉద్యోగ ఉపాధుల కల్పనకు లింక్ చేయడం ఒక మంచి ప్రయత్నం అవుతుంది. కార్మిక వర్గ వేతనాలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరగకపోవడం, ధనిక మధ్య తరగతి వర్గాలు 30శాతం వరకు పన్నులు చెల్లించవలసి రావడం ప్రధాన సమస్యలుగా గుర్తించారు. ఉత్పత్తి ఆధార సబ్సిడీల కల్పన సరైన పద్ధతిలో సాగితే మాన్యుఫాక్చరింగ్ రంగాలు ఊపిరి పీల్చుకుంటాయి. అదే విధంగా ఉద్యోగ




కల్పన ఆధార సబ్సిడీలతో కూడా నిరుద్యోగానికి సమాధానాలు దొరుకుతాయని విశ్లేషిస్తున్నారు. దేశంతోపాటు భారతీయుల భవితను దృష్టిలో పెట్టుకొని పెట్టుబడులు పెట్టడం సముచితంగా ఉంటుంది. మహిళా శక్తికి ఊతం ఇవ్వడం ఉద్యోగాల కల్పన, పన్నుల్లో రాయితీలు మరింత పెరగాలి. యువశక్తి అపారంగా ఉన్న యువభారతంలో విద్యకు బడ్జెట్ కేటాయింపులు రెట్టింపు కావాలి.పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య బోధనలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. నాణ్యమైన విద్యతోపాటు నైపుణ్య వికాసానికి సమానంగా, సమతుల్యత పాటిస్తూ అధిక నిధులు కేటాయించాలి. పేదలకు నాణ్యమైన నైపుణ్యాలతో కూడిన విద్య లభిస్తేనేరేపటి యువభారతం అభివృద్ధిలో భాగస్వామి అవుతుందని తెలుసుకోవాలి. సేవా రంగాలు బలపడడం, నాణ్యమైన విద్య అందించడం సమాంతరంగా కొనసాగాలి. పేద వర్గాలకు ప్రైవేటు రంగంలో నాణ్యమైన విద్యను అందించే పాఠశాలలకు రాయితీలు లేదా ప్రోత్సాహకాలు అందించడం మంచి ఫలితాలను ఇవ్వవచ్చు. ఉపాధ్యాయులకు కాలానుగుణంగా శిక్షణలు లేదా రిఫ్రెషర్ కోర్సులు నిర్వహించడం, ఉపాధ్యాయుల కొరతలేకుండా చూడడం మరువరాదు. ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వం పాఠశాల విద్య సదుపాయాల పెంపులో తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను ఇవ్వడమే కాకుండా రాజకీయంగా ఆప్‌పార్టీకి లబ్ధినిచేకూరడం కూడా చూస్తున్నాం. విద్యకు సంబంధించిన పట్టాలు ఉండడం మాత్రమే ఉద్యోగ నియామకాలకు అర్హతకాదు. ఉన్నత విద్యతో పాటు నైపుణ్యాల పెంపుదలకు అధిక పెట్టుబడులు ఇవ్వడం నేటి డిజిటల్ యుగంలో కనీస అవసరమవుతున్నది. నాణ్యమైన విద్య అందిస్తూనే నైపుణ్య వికాస శిక్షణలు సమాంతరంగా ఏకకాలంలో కొనసాగాలి. నైపుణ్యశిక్షణకు అవసరమైనకేంద్రాలను ప్రభుత్వాలు నెలకొల్పడం, పేద వర్గాల యువతకు నైపుణ్య విద్యఅందించడం జరగాలి. ఉద్యోగ కల్పన ఆధార విద్యాసంస్థల స్థాపనకు ఊతం ఇవ్వాలి. మెడికల్ కాలేజీల్లో నర్సింగ్ కాలేజీలు, ఫార్మసిస్టులు, మెడి కల్ టెక్నీషియన్లకు శిక్షణ కేంద్రాలు కొనసాగితే దేశవిదేశీ వైద్యరంగాల్లో ఉద్యోగ నియామకాలు పెరుగుతాయి. ప్లంబర్లు, ఎలక్ట్రిఫికేషన్, కార్పెంటరీ లాంటి రంగాల్లో యువతకు తగు శిక్షణాకేంద్రాల ద్వారా అవసర నైపుణ్య విద్యను కల్పించాలి. ●

# వయోవృద్ధుల సమస్యలు పరిష్కారమయ్యేనా?



నేదునూరి కనకయ్య

కొడుకుల బిడ్డల నిరాదరణకు గురౌతున్న వారి కోసం కేంద్ర ప్రభుత్వం 2007లో తల్లితండ్రుల వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాన్ని తీసుకొచ్చింది. ప్రతి డివిజన్ స్థాయిలో ఒక ట్రిబ్యునల్ కమిటీ ఏర్పాటుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వృద్ధుల సమస్యల పరిష్కారం సంక్షేమం,హక్కుల రక్షణ కొరకు నియమావళిని రూపొందించారు. కమిటీకి 'ఛైర్మెన్'గా రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారి వ్యవహరిస్తారు. జిల్లా వికలాంగుల సహాయ సంచాలకులు వయోవృద్ధులు శాఖ సహాయ సంచాలకులు కన్వీనర్లుగా స్వచ్ఛంద సంస్థల నుండి ఒకరు లేదా ఇద్దరు ప్రతినిధులు వుంటారు. ఈ కమిటీకి కోర్టుకు వుండే అధికారాలు వుంటాయి. కమిటీ తల్లితండ్రుల కేసులు విచారించి 90రోజుల్లో తీర్పులు ఇస్తాయి. కాని క్షేత్ర స్థాయిలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం ఆశించిన విధంగా జరగడం లేదు. రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారి తన రెగ్యులర్ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం వల్ల సమయం లేకపోవడం వల్ల వయోవృద్ధుల సమస్యలు పరిష్కారానికి నోచుకోని స్థితి దాపురించింది. రాష్ట్రంలో వృద్ధులను బెదిరించి వారి ఆస్తులను తమ పేరు మీద రాయించుకోవడం రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఒంటరి వృద్ధులు ఆస్తులు కోల్పోయి బజారున పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్లు, ఒంటరి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పలుపథకాలు ప్రవేశపెట్టడం అభినందనీయం. కానీ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరక్షరాస్యులైన వయోవృద్ధుల సంక్షేమం వారి హక్కుల రక్షణకు సమగ్రమైన చర్యలు చేపట్టాలి. వయోవృద్ధుల ఆస్తులు రాయించుకొని వారిని ఇంటి నుండి బైటకు గెంటి వేస్తున్నారు. వృద్ధాశ్రమాల్లో చేర్పిస్తున్నారు. బలవంతంగా వృద్ధుల చేత ఆస్తులు రాయించుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆస్తి విక్రయానికి సంబంధించిన సొమ్ము వృద్ధుని ఖాతాలో



జమ ఆయిన విషయం రూఢీ చేసుకుని అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వృద్ధులు నిరక్షరాస్యులు. వారికి బ్యాంక్ ఖాతాలుండవు. వారిని బెదిరించి శారీరకంగా మానసికంగా హింసిస్తున్నారు. ఇంటి నుండి గెంటివేసిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. డివిజన్ స్థాయి అధికారులు తమ రెగ్యులర్ ఉద్యోగ బాధ్యతల్లో తీరికలేకుండా వుండటంవల్ల వయోవృద్ధుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. మండల స్థాయిలో సీనియర్ సిటిజన్స్ చట్టం అమలుకు ప్రత్యేకనోడల్ అధికారిని నియమించాలి. ప్రభుత్వం ప్రతి మండల స్థాయిలో వయోవృద్ధులు సమస్యలు పరిష్కారం సంక్షేమం,హక్కుల రక్షణకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించాలి. గ్రామసభ సీనియర్ సిటిజన్స్ చట్టంపట్ల అవగాహన కల్పించాలి.గ్రామ పంచాయితీ కార్యదర్శి గ్రామంలోని వృద్ధుల సంఖ్యపై సర్వే నిర్వహించాలి. గ్రామసభలో వయోవృద్ధుల పోషణసంక్షేమం హక్కుల రక్షణ సీనియర్ సిటిజన్స్ చట్టం పట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. అలాగే ప్రతి 3నెలలకు ఒకసారి గ్రామసభలో వృద్ధుల సమస్య ఎజెండాగా సమావేశం నిర్వహించాలి.వృద్ధుల ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధి పథకాల మీద చర్చ జరగాలి. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వయోవృద్ధుల జనాభా సేకరించి ప్రతినెలవృద్ధుల కొరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించాలి. ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు తల్లుల కమిటీలు మాదిరి వయోవృద్ధుల కమిటీ ఏర్పాటు చేయాలి. కేంద్రం వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన టోల్ ఫ్రీ నెంబర్ మీద విస్తృత ప్రచారం చెయ్యాలి. మీడియా ప్రసార మాధ్యమాలు ఎలక్ట్రానిక్ మీడియా క్రియాశీల పాత్ర పోషించాలి. ఉచితన్యాయ చైతన్య సదస్సులు నిర్వహించి భూమి యాజమాన్యం భూమిహక్కులు పేరు మార్పిడి వీలునామా సంరక్షణ చట్టాలమీద సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన కల్పించాలి. గ్రామాల్లో వయో వృద్ధులను బెదరించి ఆస్తిని అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై 1977 చట్టాన్ని అమలు చేసి కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు జరిమానాలు విధించి తిరిగి వయోవృద్ధుల ఆస్తిని వారి పేరు మీద రిజిస్టర్ చెయ్యాలి.సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొనే సమస్యలు జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికార్లకు నివేదించాలి. వృద్ధులను మానవ వనరుల అభివృద్ధికి సారథులుగా సమాజం ప్రభుత్వం గుర్తించాలి. సామాజిక సంస్కృతికి నాగరికతకు సామాజిక మానవీయ విలువల ప్రదాతలుగా గుర్తించాలి. ●

## ఉచ్చులో పడి చిరుత మృతి

**యర్రగొండపాలెం, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం అటవీ రేంజి పరిధిలోనీ కొలుకుల బీట్ లో వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకుని 4ఏళ్ల వయసున్న చిరుత మృతి చెందింది. ఆదివారం ఉదయం బీట్ పరిధిలో సాధారణ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది చిరుతను గమనించి ఉన్నతాధికారులకు సమాచరం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని మార్కాపురం దీఎఫ్ఓ కృపాకర్ పరిశీలించారు. ఘటనపై విచారణ జరుగుతోందని.. సోమవారం పంచనామా చేసి అక్కడే కాల్చేస్తామని రేంజర్ సుబ్బారావు తెలిపారు. కాగా, సిబ్బంది గుర్తించిన సమయానికి చిరుత బ్రతికే ఉండగా, రెస్క్యూ చెయ్యకుండా వదిలెయ్యడం గమనార్హం.

## సి-రాక్ ప్లే జోన్ ప్రారంబించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

### - అభినందనలు తెలిపిన పామూరు పట్టణ టీడీపీ శ్రేణులు

**పామూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



పామూరు పట్టణంలో ఆదివారం సి-రాక్ ప్లే జోన్‌ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉండే విధంగా ఇప్పుడు మన పామూరు పట్టణంలో పిల్లలను మొబైల్స్ నుండి బయటకు తీసుకువచ్చి పిల్లలలో చురుకుతనం, ఆనందాన్ని రెట్టింపు చేసేలా, ప్లే స్కిల్ పెంచేలా జ్ఞానాన్ని పెంచే విధంగా మొదటిసారిగా పామూరులో సిరాక్ ప్లే జోన్‌ని పెట్టారని, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్రకాశం జిల్లా సీపీఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణ, పామూరు మాజీ సర్పంచ్‌లు డీవీ మనోహర్, కావిటి వెంకట సుబ్బయ్య, ఫోర్‌మెన్ కమిట ఈసభ్యులు షేక్ గౌస్ బాషా, టీడీపీ నాయకులు సింగనపల్లి హాజీ మస్తాన్, మొబీనా మౌలాలి, షేక్ షంషూర్, హాజీ గౌస్, ఆర్ఆర్ రఫీ, మస్తాన్, సిరాక్ ప్లే జోన్ నిర్వాహకులు ఏవన్ రఫీ, షబ్బీర్, చాంద్ భాషా, మహబూబ్ భాషాలకు అభినందనలు తెలిపారు.



## యానాదులుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

### - మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

**చీమకుర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



చీమకుర్తి మండలం బక్కిరెడ్డి పాలెంకి చెందిన యానాదులైన కోమరిగిరి వెంకటేశరమ్మ, చలంచర్ల దుర్గ, చెవూరి సుబ్బయమ్మ, అను యానాది మహిళలు లపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తోరటి ఆనంద్ డిమాండ్ చేశారు. అగ్ర కులస్థులు ఐనా ఇస్తాలముడి సుబ్బులు వారి చెల్లెలు ముగ్గురు ఈనెల 14 న సాయంత్రం సమయం లో కారం పొడి చల్లి, కర్రలతో దాడి చేసి కొట్టారని ఆనంద్ తెలిపారు. ఈ సంఘటన పై ఆదివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చీమకుర్తి ప్రభుత్వం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా వారిని పరామర్శించారు. ఈ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తోరటి ఆనంద్ మాదిగ మాట్లాడుతు ఈ యానాదులు పై తప్పుడు పిర్యాదు రెడ్డి కులస్థులు ఇచ్చి నందున పోలీస్ వారు, కేసును యానాదులుపై నమోదు చేసారని, వెంటనే యానాదులుపై నమోదు చేసిన తప్పుడు కేసు ను ఎత్తి వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎంఈఎఫ్ అధ్యక్షులు బొంతా ఏసుదాసు మాదిగ, పిన్నిక శ్రీనివాసరావు, ఎమ్మార్పీఎస్ చీమకుర్తి మండల అధ్యక్షులు జడ విజయ్ కుమార్ మాదిగ, బిరుదుల లింగయ్య, కర్ణ ప్రసాద్, బట్టి సల్మాన్, పాటిబండ్ల జక్రయ్య, చింతలపాలెం యలమంద బాబు, తాతపూడి కొండయ్య, పాలేపోగు బాబురావు, పాటిబండ్ల వంశీ, బక్కా యహోషువ, బక్కా శ్రీను నాగభూషణం, అత్యాల దావీదు, ఇంజాపల్లి యహోను గంగవరపు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




## చదువుతోపాటు ఆటలకు ప్రోత్సాహం ఇవ్వాలి


**చీమకుర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



చిన్నతనం నుంచి చదువుతోపాటుగా క్రీడలకు కూడా ప్రోత్సాహం చీమకుర్తి ఎస్ఐ కృష్ణయ్య కోరారు. చీమకుర్తి భాష్యం హైస్కూల్‌లో నందు ఆదివారం జరిగిన జోనల్ స్పోర్ట్స్ మీట్ కు ప్రిన్సిపల్ జయకృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీటీసీ సభ్యులు గోగినేని వెంకటేశ్వర్లు, ప్రకాశం జోనల్ ఇన్ ఛార్జ్ శ్రీ కృష్ణ గణేష్, పీడీ ఎన్ టి ప్రసాద్ హాజరయ్యారు. ఒంగోలురామ్ నగర్ బ్రాంచ్, ఒంగోలు శివాజీ నగర్ బ్రాంచ్, చీమకుర్తి బ్రాంచ్ విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా క్రీడాజ్యోతిని వెలిగించి జాతీయ మరియు క్రీడా జెండాలను ఎగురవేశారు. కోకో, కబడ్డీ, వాలీబాల్, టెన్నికాయిట్, లాంగ్ జంప్, షాట్ పుట్, త్రోబాల్, డాడ్జ్ బాల్ మొదలగు ఆటలను సీనియర్ జూనియర్ విభాగాలలో నిర్వహించి విజేతలకు ముఖ్య అతిథులు చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. బ్రాంచ్ ఫాలో ఫాలో అప్ ఇన్చార్జి ఆజాద్ బాష పాల్గొన్నారు విద్యార్థుల్లో శారీరక దారు ఢ్యం తోపాటు మానసిక స్థిరత్వాన్ని కూడా తెచ్చే విధంగా క్రీడలు తోడ్పడతాయని. విద్యార్థులకి శారీరక ఆరోగ్యాన్ని అందించడంలో క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని శ్రీకృష్ణ గణేష్ తెలియజేసారు. ఎస్సై వెంకట కృష్ణ గారు మాట్లాడుతూ ఒలింపిక్స్‌లో గెలిచిన విజేతలుగా నిలిచిన వారి గురించి తెలియజేస్తూ విద్యార్థులలో స్ఫూర్తి ని నింపారు. గోగినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. బ్రాంచ్ ఫాలో అప్ ఇంఛార్జి ఆజాద్ బాషా మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణతో పాటు ఆత్మ నియంత్రణ శక్తి పెంచుతాయి అని తెలియజేసారు.

## గురువు వేమూరికి శిష్యుల సత్కారం

**చీమకుర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



నిండు నూరేళ్లు పూర్తి చేసుకున్న ఆ గురువు వేమూరి వీరరాఘవయ్యను శిష్యులు సత్కరించారు. చీమకుర్తి పట్టణంలోని కంచుకోట బజారులో ఉన్న వేమూరి రాఘవయ్య పంతులు గవర్నమెంట్ స్కూల్ టీచర్ గా పనిచేసే పదవీ విరమణ చేశారు. ఎంతో ఆరోగ్యవంతంగా వారు నిండు నూరేళ్లు పూర్తి చేసుకున్నారు. శత వసంతాల వేడుక ఉత్సవాలు వారి కుటుంబ సభ్యులు దిగ్విజయంగా చేస్తున్న సందర్భంగ ఆయన వద్ద చదువుకున్న విద్యార్థులు పరాంకుశం శ్రీనివాసమూర్తి, అవనిగడ్డ శేషారావు, పోకూరి సుబ్బారావు, కోదాటి శివ, నాగేశ్వరరావు, మద్ది జగన్ మోహన్ రావు, ముద్దనూరు సుబ్బారావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, షేక్ ఖాదర్ వలి తదితరులు పాల్గొని రాఘవయ్య పంతులుకు పూల మాల వేసి దుశ్శలువ కప్పి బట్టలు పెట్టి సత్కరించారు. ఆయన కు పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. వారు ఇంకా ఆరోగ్యంగా ఉండాలని అందరూ శుభాకాంక్షలు తెలిపారు.

## టైలర్స్ సమస్యలపై సీఎం చంద్రబాబుకు వినతి

**టంగుటూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



కందుకూరు పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టైలర్స్ సమస్యల మీద వినతిపత్రం అందజేశారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## సీనియర్ కామ్రేడ్ పి పేరయ్యను సన్మానించిన బొప్పరాజు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**




రెవెన్యూ భవనంలో సీనియర్ కామ్రేడ్ పి పేరయ్య ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు, ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర చెర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు వారి సేవలను కొనియాడుతూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపి రెవెన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షులు పి. మధుసూదనరావు, జిల్లా సెక్రటరీ ఆర్ వాసుదేవ రావు, కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, సాయి విజయలక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు

# తుదిదశకు సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్

### - ఉద్యోగ సంఘాల డిమాండ్ ఇదే

**ఒంగోలు, ప్రభాతవార్త**

గత ప్రభుత్వం తీసుకువచ్చిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ప్రక్షాళన దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సచివాలయ శాఖకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయనుంది. అంతకంటే ముందే సోమవారం ప్రభుత్వం తరుపున ఆ శాఖ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఉన్నతాధికారులు గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలతో బేటీ కానున్నారు. ఈ బేటీలో ఆయా ఉద్యోగ సంఘాల నుంచి వచ్చేవినతులు, సూచనలను పరిగణలోకి తీసుకోనున్నారు. అనంతరంఈ పక్రియకు సంబంధించి ఎలా ముందుకెళ్తే బాగుంటుందనే అంశంపై తుది నివేదికను గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను జనాభా ప్రాతిపదికన మూడు కేటగిరులుగా విభజించారు. దీనికి సంబం ధించిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీచేసింది. దీనికి అను గుణంగా రేషనలైజేషన్ చేపట్టేందుకు చర్యలకు ఉపక్రమించింది. మల్టీ పర్పస్ పంక్షనరీ 1, టెక్నికల్ ఫంక్షనరీ 2, ఆస్పిరేషనల్ ఫంక్ష నరీగా ప్రభుత్వం విభజించింది.ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 15004 గ్రామ వార్డు సచివాలయాలు( 11162 గ్రామ, 3842 వార్డు సచివా లయాలు) 130,694 మంది ఉద్యోగులు ఉన్నారు. 2500 మంది జనాభా ఉన్న సచివాలయాలను ఏ కేటగిరిగా, 2501 నుంచి 3500 జనాభా ఉంటే బి కేటగిరిగా, 3501 కంటే ఎక్కువ జనాభా ఉంటే సి కేటగిరిగా విభజించారు.ఆమేరకు సచివాలయ సిబ్బందిని కుదించనున్నారు. 2500 మంది జనాభా ఉన్న సచివాలయానికి ఏ కేటగిరి ఆరుగురు, 2501 నుంచి 3500 వరకు జనాభా సచివాలయానికి సీ కేటగిరిగా ఏడుగురు, 3501 కంటే ఎక్కువ జనాభా ఉన్న సచివాలయానికి సి కేటగిరిగా 8 మందిని కేటాయించారు. ఇలా ఉద్యోగుల విభజనతో దాదాపు 40 వేల మంది ఉద్యోగులు మిగిలారు. వీరిని ఇతర శాఖల్లో వివిధ అవసరాలకు ప్రభుత్వం వినియోగిం చుకోనున్నది. మిగిలిన ఉద్యోగులను ప్రభుత్వ శాఖల్లో భర్తీ చేసే అంశం పై గ్రామ, వార్డు సచివాలయ శాఖ డైరక్టర్ శివప్రసాద్ ఫోకస్ పెట్టారు. ఇంజనీరింగ్, సాంఘిక బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో రెండురోజుల పాటు సమావేశాలు నిర్వహించారు.ప్రస్తుతం ఆయా శాఖల్లో ఖాళీల వివరాలు, వాటిల్లో గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల భర్తీ తదితర అంశాలపై చర్చించారు. అయితే ఉద్యోగసంఘాలు తమ ప్రమోషన్ ఛానెల్‌పై డిమాండ్ చేస్తున్నాయి. గ్రామ సర్వేయర్లు ఒక అడుగు ముందుకేసి ఇతర శాఖల్లోకి వెళ్లేం దుకు ఎవరైనా ఆసక్తిగా ఉన్నారా అనే అంశంపై ఆన్‌లైన్ ఓటింగ్ నిర్వహిస్తుంది. గ్రామ సర్వేయర్లుగా ఉంటేనే టెక్నికల్ హోదా ఇస్తూ ప్రమోషన్ ఛానెల్ ఇస్తే బాగుంటుందా లేకపోతే ఇతర డిపార్టుమెంట్‌లోకి వెళ్తే బాగుంటుందా అనే విషయంపై లోతుగా సంఘాల సభ్యులతో చర్చిస్తున్నారు.




# ఘోరరోడ్డు ప్రమాదం ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

### - హైదరాబాద్ నుండి పెద్దకొత్తపల్లి వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదం
### - ప్రమాదంలో తల్లి కొడుకులు మృతి
### - ఓ వేడుక హాజరయ్యే క్రమంలో

**మద్దిపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

తమ కుటుంబంలోనే మద్దిపాడు మండలం పెద కొత్తపల్లి గ్రామంలో ఓ వేడుక హాజరయ్యే క్రమంలో రోడ్డు ప్రమాదంలో తల్లి, ఇద్దరు కుమారులు అక్కడికక్కడే మృతి చెందినటువంటి ఘటన పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం, నెమలిపురి గ్రామం వద్ద అద్దంకి నార్కెట్పల్లి హైవేపై జరిగిన ఘోర్భరోడ్డు ప్రమాదంలో మండలవాసులు మృతి చెందిన ఘటన విధేయతమే. మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి బీసీ కాలనీకి చెందిన షేక్ ఉద్దీన్, నజమా దంపతులకు ఇద్దరు కుమారులు వీరిలో పెద్ద కుమారుడు షేక్ నూరుల్లా (26) అదే గ్రామానికి చెందిన యువతని గత రెండు సంవత్సరాల కిందట వివాహం చేసుకున్నాడు. ఉద్యోగరీత్యా హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఇటీవల కాలంలో ఆరు నెలల కిందట సొంత ఇంటిని కొనుగోలు చేసి కుటుంబాన్ని పెద్దకొత్తపల్లి నుంచి హైదరాబాదుకు తీసుకొని వెళ్ళాడు. చిన్న కుమారుడైనటువంటి షేక్ అభిబుల్లా (24) బీటెక్ చదివి హైదరాబాదులో ఉద్యోగం వెతుకులాటలో ఉన్నాడు. శుక్రవారం రాత్రి పెద్ద కుమారుడైనటువంటి నూరుల్లా భార్య అమ్మవారి ఇంటి వద్ద ఉండగా శ్రీమంత విషయమై తల్లి కుమారుడు హైదరాబాదు నుంచి పెద్దకొత్తపల్లి కారులో బయలు దేరారు. ఈ క్రమంలో ఘోరరోడ్డు ప్రమాదంలో అక్కడక్కడ తల్లి ఇద్దరు కుమారులు మృతి చెందారు. తండ్రి అయిన ఉద్దీన్ కు గత నాలుగు నెలల కిందట కిడ్నీ ఆపరేషన్ చేయడం జరిగింది. ఆపరేషన్ లో భాగంగా నజమా తన భర్తకి ఒక కిడ్నీని ఇవ్వడం జరిగింది. భర్త ఆపరేషన్ చేయించుకున్న క్రమంలో ఆరోగ్యరీత్యా హైదరాబాదులోనే ఉన్నారు. ఈ ఘోర ప్రమాదంలో మృతి చెందిన తల్లి, కొడుకుల మృతి దేహాలకు శవపంచనామం నిర్వహించుకొని పెద్దకొత్తపల్లి రాగానే గ్రామంలోని విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామంలో అందరితో కలిసిపోతూ, ఇరుగుపొరుగు వారితో సోదర భావంతో ఉండేటటువంటి కుటుంబం ఒక్కసారిగా ఈ సంఘటన జరగడం ఏమిటి అని గ్రామస్తులు కన్నీటి మయమయ్యారు. ఈ ఘోర ప్రమాదంలో మృతి చెందినటువంటి తల్లి కొడుకుల మృతి దేహాలను సందర్శించి పలువురు రాజకీయ నాయకులు,గ్రామపెద్దలు నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.











# విధి నిర్వహణలో అంగన్‌వాడీ టీచరు మృతి




### - పని ఒత్తిడే కారణం
### - రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
### - సీఐటీయు నాయకులు నివాళులు

**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు విధి నిర్వహణ పని ఒత్తిడి కారణంగా మండలంలోని చదలవాడ గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త బి.రాజ్యలక్ష్మి ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. సమాచారం తెలుసుకున్న పలువురు సీఐటీయు నాయకులు చదలవాడలో ఆదివారం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి అంగన్‌వాడీ కార్యకర్తలే ఆధార్ కార్డులు తీయించాలని ప్రభుత్వం వారిపై భారం వేయడంతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని షరతు విధించారు. దాంతో అంగన్‌వాడీ కార్యకర్తలు హడావుడిగా విధులను పూర్తి చేసేందుకు సంకల్పించారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ కార్యకర్త రాజ్యలక్ష్మి ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదానికిగురై తలకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి ప్రాణాలు కోల్పోయిందన్నారు. ఒక పక్క ప్రభుత్వం ఒత్తిడి మరో పక్క పిల్లల తల్లిదండ్రులు పనులపై వెళ్ళడంతో వారి సహకారం లేక ఆధార్ తీసేందుకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాంతో ఆలస్యమవుతుందేమోనని ఎలాగైన విధులు పూర్తి చేయాలని ఉద్దేశంతో ప్రాణాలు కోల్పోయే స్థితికి తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన రాజ్యలక్ష్మి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కటుంబంలో చదువుకున్న వారికి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి ఆధార్ తీసే పక్రియ అంగన్‌వాడీ కార్యకర్తలపై భారం తగ్గించి వారి ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాలం సుబ్బారావు, రమేష్, నాయకులు బంకా సుబ్బారావు, జి.బసవపున్నయ్య, ఎన్.రామారావు, టి.శ్రీకాంత్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



# గురువుల వివరాలకు కసరత్తు..!

### - బదిలీలు ఉద్యోగోన్నతులపై చట్టం తీసుకువచ్చేందుకు చర్యలు
### - క్షేత్ర స్థాయిలో సమస్యలు తలెత్తకుండా కార్యచరణ ప్రణాళిక

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఉపాధ్యాయులు బదిలీలు, ఉద్యోగోన్నతులకు సంబంధించి చట్టం తీసుకువచ్చి ఏటా వాటిని క్రమ పద్ధతిలో నిర్వహించాలనే తలంపుతో ఎన్డీఏ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే అదికారుల బృందం కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పరిశీలించి అక్కడ చట్టాలను పరిశీలించింది. క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయుల ఇబ్బందులను తొలగించాలని కసరత్తు ప్రారంబించింది. రానున్న వేసవి సెలవుల నుంచి పక్రియ మొదలు పెట్టేలా అసెంబ్లీలో ఆ లోగో చట్టం ప్రవేశపెట్టేలా కార్యచరణ అమలు చేస్తుంది. సాధారణ బదిలీల్లో పలు సమస్యలతో ఉపాధ్యాయులు అవస్థలు పడుతుండగా గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉత్తర్వులు బదిలీలతో అవి తారా స్థాయికి చేరుకున్నాయి. వైకాపా ప్రజా ప్రతినిధులే నేరుగా రాష్ట్ర స్థాయిలో కౌంటర్ ఏర్పాటు చేసి ఎప్పుడు ఎక్కడికి ఏ ఉపాధ్యాయుడికి ప్రభుత్వ ఉత్తర్వు బదిలీలు జిల్లాలకు పంపుతారో తెలియని దీనస్థితికి చేర్చారు. సర్వీసు అంశాలు, మెడికల్ తదితర కారణాలు ఏవి పట్టకుండా కేవలం తన అనుయులు డబ్బులు ఖర్చు చేసుకోగలిగిన వారే లక్ష్యంగా వైకాపా ఈ తతంతాన్ని నడిపింది. ఈ చర్యలతో ఉపాధ్యాయులు అసహనం తీవ్ర స్థాయికి చేరింది. ఇటువంటి ఆరోపణలను గత వైకాపా ప్రభుత్వం ఎప్పుడు పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం సాధారణ బదిలీల మాదిరి కాకుండా ఉపాధ్యాయులకు ఒక చట్టం తీసుకువచ్చి ఏటా ఈ క్రతువు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా జిల్లాలోనూ ఉపాధ్యాయుల నుంచి విద్యాశాఖ వివరాలను సేకరిస్తుంది. టీచర్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం(టీఐఎస్)లో ఉపాధ్యాయుల వివరాల నమోదులో ఎటువంటి తప్పులకు తావు లేకుండా పర్యవేక్షణ జరుగుతుంది. ఆ తరువాత ఉపాధ్యాయుల సర్వీసు వివరాలు, పాఠశాలలో పని చేసిన సర్వీసు, ఇతర వివరాల నమోదు జరగనుంది. జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 1830, ప్రాథమికోన్నత పాఠశాలలు 213, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 298 పాఠశాలలు ఉండగా, మొత్తం 11వేల మంది ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఉపాధ్యాయులకు ఉద్యోగున్నతులు కల్పించాలన్నా, డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలన్నా ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులు సర్వీసు వివరాలు, వారి సీనియార్టి రోస్టర్ పాయింట్లు వంటి పలు అంశాలు ముడి పడి ఉంటాయి. సీనియార్టి జాబితాలను అధికారులు ప్రస్తుతం సిద్ధం చేస్తున్నారు. ఉపాధ్యాయుల నుంచి వారి విద్యార్హత, డీఎస్సీ పోటీ పరీక్షల్లో లభించిన మార్కులు తదితర వివరాలను అన్ని మండలాల్లో ఎంఈఓలు సేకరిస్తున్నారు. వివిధ డీఎస్సీ నియామకాలు, అంతర్‌జిల్లాలు, అంతర్ రాష్ట్రాల బదిలీల నుంచి ఉపాధ్యాయుల నుంచి వివరాలు నమోదు చేస్తున్నారు. బదిలీల చట్టం రూపొందిస్తుండటం, ఏటా సెలవుల్లో బదిలీలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్న హామీ అమలు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్న ఉపాధ్యాయ వర్గం ఆసక్తిగా పరిణామాలను పరిశీలిస్తుంది. నిబంధనలు, మార్గదర్శకాల మేరకు జాబితాను సిద్ధం చేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు. అన్ని కేటగిరిలను పోస్టుల సంబంధించి ఉపాధ్యాయుల వివరాల ఆన్‌లైన్‌లో పొందుపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.



# కళలు దైవదత్తాలు, కళలు సాధనతో ప్రకాశిస్తాయి

## - తన్నీరు నాగేశ్వరరావుకు విశిష్ట కళాపురస్కారం



**అద్దంకి , ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
నాటకరంగంలో అపూర్వ ప్రతిభ కనబరిచి వేలాది ప్రదర్శనలతో ప్రేక్షులను మెప్పించిన ప్రముఖ నటుడు అద్దంకి (తన్నీరు) నాగేశ్వరరావుకు పుట్టంరాజు బుల్లెయ్య-రామలక్ష్మమ్మల విశిష్ట కళాపురస్కారం-2025ను సాహితీ కౌముది ఆధ్వర్యంలో అద్దంకిలో ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా రంగస్థల నటనకు అంకిత భావంతో పనిచేసి 3వేలకు పైగా నాటక ప్రదర్శనల్లో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందిన అద్దంకి (తన్నీరు) నాగేశ్వరరావు సేవలను సభలో పలువురు, ప్రముఖులు ప్రశంసించారు. పుట్టంరాజు కళాక్షేత్రం వేదికగా జరిగిన ఈ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో సాహితీ, నాటకరంగ ప్రముఖులు, సాంస్కృతిక వేత్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పురస్కార గ్రహీతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈఈ నల్లూరి మస్తాన్‌రావు మాట్లాడుతూ రంగస్థల సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం, వారి ప్రతిభకు ఈ పురస్కారం గౌరవ సూచకం అని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వారణాసి రఘురామశర్మ మాట్లాడుతూ కళలు దైవదత్తాలని, కళలు సాధనతో ప్రకాశిస్తాయని, తన్నీరు నాగేశ్వరరావు అకుంఠిత సాధనతో విభిన్న పాత్రల్లో రాణించి ప్రేక్షకుల ప్రశంసలందుకున్న సీనియర్ నటుడని మరియు ప్రతిభాశాలని రఘురామశర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో గాడేపల్లి దివాకర్ దత్తు, డివిఎం సత్యనారాయణ, చప్పిడి వీరయ్య, కెవి పోలిరెడ్డి, చుండూరి మురళీ సుధాకరరావు, కొండకావూరి కుమార్, ఆర్. రాజశేఖర్, కుందా సుబ్బారావు, కూరపాటి రామకోటేశ్వరరావు, నిమ్మరాజు నాగేశ్వరరావు, కంఠంరాజు శివరామకోటేశ్వరరావు, కడియం పాపారావు, చిరంజీవి, అంగలకుర్తి ప్రసాదు, పాల్గొన్నారు. అనంతరం ఈ పురస్కారాన్ని పుట్టంరాజు బుల్లెయ్య- రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్టు తరపున పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజ దంపతులు అందజేశారు. పురస్కార గ్రహీతకు 5వేలు నగదు, పట్టు వస్త్రాలు,జ్ఞాపిక సమర్పించారు.

# మాలలు ఆర్థికంగా ఎదగాలి

## - రాష్ట్ర మాల కార్పోరేషన్ చైర్మన్ విజయకుమార్



**అద్దంకి , ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
స్థానిక అంబేద్కర్ భవన నందు అదివారం మాలమహానాడు మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అద్దంకి నియోజకవర్గ మాలమహానాడు అధ్యక్షులు అంకం కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర మాల కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ మాలలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాల కార్పోరేషన్ ద్వారా అందజేస్తున్న రుణాలు దీర్ఘకాలిక వినియోగించు కోవాలి అని కేవలం సబ్సిడీ చూసుకోకుండా ఆ ఋణం ద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా స్వయం స్వావాలంబన సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోగుల వీరాంజనేయులు, మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గోపతోటి శ్యాంసన్, స్వర్ణ వంశీకృష్ణ, నల్లగుండ్ల శ్రీనివాసరావు, అంకం నాగరాజు, ఆంజనేయులు, కాంతారావు, శ్రీకృష్ణరాజశేఖర్, అమర్‌చందు, గురవయ్య, సీనియర్ న్యాయవాదిరూపేష్, ఉద్యోగులు పూర్ణచంద్రరరావు, ఏడుకొండలు, శిరీష్, వీరాంజనేయులు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన జాతీయ స్థాయి కరాటే పోటీలు



**అద్దంకి , ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
అద్దంకిలోని వెంకటేశ్వర కళ్యాణమండపం మరియు గీతా మందిరంలో జాతీయ స్థాయిలో ఓపెన్ కరాటే కుంగ్‌ఫూ, టైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా అదివారం నిర్వహించారు. ఈ పోటీలను చీఫ్ ఆర్గనైజర్ పి.రాంబాబు, మరియు ఆల్ ఇండియా ప్రెసిడెంట్ జి.సాయిరాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఆర్గనైజర్ రాంబాబు మాట్లాడుతూ ఈ పోటీలకు 6 రాష్ట్రాల నుంచి 650మంది పాల్గొన్నారని, పోటీలు చక్కగా జరిగాయని, చాంపియన్ షిప్ నరసరావుపేట టీం విజయసాధించిందని అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా రోటరీ క్లబ్ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, చిన్ని శ్రీనివాసరావు, సీతారామయ్య, కాకాని ఆశోక్, వడ్లవల్లి పూర్ణచంద్రరరావు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, మలాది శ్రీనివాసరావు, చిన్ని మురళీ కృష్ణ, విజేతలకు సర్టిఫికేట్లు, కప్పులు, శాలువాలు బహుకరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కరాటే మాస్టార్ వెంకటరత్నం ఇతర మాస్టార్లు సహకరించారని తెలిపారు.

## లక్షకు మూడు లక్షలు అంటూ బురిడి కొట్టించిన మోసగాళ్ళు



**కొరిశపాడు , ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
మా దగ్గర నల్లధనం వుంది, లక్ష రూపాయలకు మూడు లక్షలు ఇస్తామంటూ కొందరు వ్యక్తులు ఒక వ్యక్తిని మోసగించి సంఘటనలో మాయగాళ్ళను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే కడప జిల్లా పులివెందుల సమీపంలోని లింగాల గ్రామానికి చెందిన రామేశ్వరరెడ్డి అనే వ్యక్తికి అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన మాదాసి నరేంద్ర, బాపట్ల జిల్లా అద్దంకికి చెందిన సురేష్, యేసు రత్నం అనే వ్యక్తులు తమ దగ్గర నల్లధనం వున్నదని, లక్షకు మూడు లక్షల రూపాయలు ఇస్తామని నమ్మబలికారు. ఆశపడిన రామేశ్వరరెడ్డి మాయగాళ్ళతో సంప్రదింపులు జరిపారు. రామేశ్వరరెడ్డిని మనము ఒంగోలులో నగదు మార్పులు చేసుకుందామని అక్కడికి రమ్మన్నారు. అనంతరం ఇక్కడ కుదరదు కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామానికి రమ్మన్నారు. వారి మాటలు నమ్మి రామేశ్వరరెడ్డి గత నెల 27న మేదరమెట్లకు రాగా అతనిని మేదరమెట్ల నుంచి తమ్మవరం రోడ్డుకి తీసుకొని వచ్చారు. అతనికి అంతకు ముందే పైన కింద, అసలు నోట్లు పెట్టి, మధ్యలో తెల్లకాగితాలు పెట్టిన నోట్ల కట్టలు అతని నుంచి 6లక్షలు నగదు తీసుకున్నారు. రామేశ్వరరెడ్డి వాటిని పరిశీలించబోగా దగ్గరలోనే పోలీస్ స్టేషన్ వున్నది, పోలీసులు అలికిడి ఎక్కువగా వుంటుంది కనుక ఇక్కడ నుంచి కొంతదూరం వెళ్ళాక చూసుకోమని మాయగాళ్ళు వెళ్ళిపోయారు. కొంతదూరం వెళ్లిన రామేశ్వరరెడ్డి చూసుకొని తాను మోసపోయానని, ఎవరికి చెప్పుకోలేక తన స్వగ్రామానికి వెళ్ళిపోయారు. అనంతరం తన బంధుమిత్రులతో ఈ విషయం చెప్పుకొని ఈనెల 14న పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. బాధితుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన ఎస్.ఐ. మహమ్మద్ రఫీ స్పందించి విచారణ జరిపి నిందితులను కనిగిరి మేదరమెట్ల గ్రామంలో ఫైలాన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. 40వేల రూపాయలు నగదు, 10డమ్మీ 500నోట్ల కట్టలను వారి వినియోగించే కారును స్వాధీనం చేసుకుని తదుపరి విచారణకై వాటిని సీజ్ చేశారు.

# రాష్ట్రస్థాయి టెన్నికాయిడ్ జట్టు ఎంపిక



**సింగరాయకొండ,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్రస్థాయి టెన్ని కాయిడ్ పోటీలకు జట్టు ఎంపికలు నిర్వహించారు. ఆదివారం ఈ జట్టు ఎంపికలను ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శిఎన్. టి ప్రసాద్ తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 20 నుండి 27వ తేది వరకు తూర్పుగోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థుల వివరాలు పురుషుల జట్టుకు ఆర్. కార్తికేయ, ఎం.శివశంకర్,వి. వెంకటేశ్వర్ రెడ్డి, డి. కౌశిక్ బాబు, కె హర్షవర్ధన్, మహిళా విభాగంలో ఎ.జాన్సీప్రియ, పి.జాహ్నవి,ఎల్.నిఖిత, బి.పద్మ, బి.కృప ఎంపికైనట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అసోసియేషన్ కోశాధికారి కే. శంకర్రావు పాల్గొన్నారు.

# రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 16 ,ప్రభాతవార్త**
దోర్నాల మండలంలోని ఎగువ చెర్లోపల్లి, చిలకచర్ల గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి డి.జవహర్‌లాల్ నాయక్ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమంపై ఆదివారం అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఈ గుర్తింపు కార్డు యొక్క ఉపయోగం గురించి తెలియజేసి రైతులందరూ ఈనెల 26వ తేదీ లోపు రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో చైతన్యకుమార్, వీఏఏ షఫక్ బాబు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా శివాలయం వార్షికోత్సవాలు



**ఒంగోలు కల్చరల్ ,ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త)**
ఒంగోలు సమతా నగర్ సాగర్ కాలవ దగ్గర వెలసీయున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శివాలయం తృతీయ వార్షికోత్సవం ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు నేలంబోట్ల మురళీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. అర్చక స్వాములు రాములు శర్మ వేద పురోహితులు ఈమని సుబ్రహ్మణ్యం ఉదయం ఎనిమిది గంటలకు గణపతి పూజ,పుణ్యాహవాచనం, మండపారాధన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పది గంటలకు శివలింగానికి పంచామృత అభిషేకము, గణపతి, నవగ్రహ నక్షత్ర రుద్ర హోమాలు శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, సాయంత్రం ఆరు గంటలకు శివపార్వతుల కళ్యాణ క్రతువులను నయన మనోహరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆదిదంపతులు పార్వతీ పరమేశ్వరుడు అనుగ్రహం పొందారు.ములగ తిరుపతయ్య పద్మావతి ఆలయ ధర్మకర్తల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలను వైభవంగా జరిపించారు.


# వైభవంగా అభిషేకోత్సవం, గోపూజ





**సీఎస్‌పురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం శ్రీ నారాయణస్వామి అభిషేకోత్సవం అర్చకులు శ్రీ మంకాల శివప్రసాద్ వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. అదే విధంగా ఆలయ ప్రాంగణంలో గల గోశాలలో గోపూజ నిర్వహించారు. అనంతరం మహానైవేద్యంతో వేడుకగా భజంత్రీల మేళతాళాల నడుమ ఆలయ ప్రదక్షిణ చేసి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీగిరిరాజు, నరసింహబాబు, చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, కొమ్మినేని వెంకటరావు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల కోసం భూ ఆధార్ తప్పనిసరి



**సీఎస్‌పురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే పథకాలను రైతులు పొందాలంటే భూ ఆధార్ తప్పనిసరి అని మండల వ్యవసాయాధికారి బి.సంపత్ కుమార్ అన్నారు. మండలంలోని పలు రైతు సేవా కేంద్రాల్లో, గ్రామాల్లో ఆదివారం భూ ఆధార్ పక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ భూ ఆధార్ కోసం రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్‌లతో పాటు ఆధార్‌కు అనుసంధానమైన ఫోన్ నెంబర్ ఉన్న ఫోన్‌ను తీసుకుని వీఏఏల వద్దకు పోవాలన్నారు. భవిష్యత్తులో 11 అంకెల గల ఈ కార్డు ఉంటేనే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, వ్యవసాయ పరికరాల రాయితీ, పంట నష్టపరిహారం, పెట్టుబడి, ఎరువుల రాయితీ, కనీస మద్దతు ధర, పంట రుణాలు పొందే అవకాశం ఈ రైతులకు మాత్రమే ఉంటాయన్నారు. పొలం ఉన్న ప్రతి రైతు విధిగా ఈ కార్డు కోసం నమోదు చేసుకోవాలన్నారు.

# మిర్చి కూలీల ఆటో బోల్తా

## - ఇద్దరికి తీవ్ర గాయాలు.. పలువురికి స్వల్పగాయాలు





**మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
మండలంలోని నికరంపల్లి గ్రామసమీపాన గల అగ్రిగోల్డ్ దగ్గరలోగల అగ్రిపార్క్ దగ్గరలో జాతీయ రహదారిపై అదుపు తప్పి మిర్చి కూలీలతో వెళ్తున్న బొలేరో వాహనం బోల్తాపడిన సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా పదిహేనుమందికి పైగా స్వల్పగాయాలైనట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను మార్కాపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లుగా సమాచారం. మిర్చి కూలీలందరూ మార్కాపురం పట్టణం కొండారెడ్డి కాలనీకి చెందిన వారు వాహనంలో సుమారు 40మంది మిర్చి కూలీలు ఉన్నట్లు తెలిసింది. సమాచారమందుకున్న పోలీసువారు హుటాహుటిన ప్రమాదస్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.





### ప్రమాదాలను అరికట్టడానికి ప్రత్యేక చొరవతో..

పట్టణ సిఐ సుబ్బారావు ఎస్సైలు ఎం సైదుబాబు, రాజమోహన్ రావు రూరల్ ఎస్సై అంకమరావు రైతు కూలీల వరుస ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ప్రాంతీయ రవాణా శాఖాధికారి అమర్‌నాయక్, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ మాధవరావు, ఆర్టీసి డిపో మేనేజర్‌లతో చర్చించి ఆటోలలో కూలీలు వెళ్ళకుండా ప్రత్యామ్నాయంగా ఆర్టీసీబస్సులను ఏర్పాటు చేసినారు. అయినప్పటికీ పోలీసుల కళ్ళుగప్పి పదోవార్డులోని జగదీశ్వర టాకీస్ దగ్గర ఆటోలో పరిమితంగా ఎక్కించుకుంటూ నాగులవరం రోడ్డు వంతెన నుంచి ఎక్కువ కూలీలను తీసుకెళ్తున్నారు. ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని పలువురు సంఘటన జరిగిన ప్రదేశంలో చర్చించుకోవటం గమనార్హం.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే చంద్రశేఖర్

## - క్షతగాత్రుని ఆసుపత్రికి తరలింపు



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
దొనకొండ అడ్డరోడ్డు సమీపంలో ఆదివారం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి అదుపు తప్పి కిందపడటంతో గాయాలయ్యాయి. అదే సమయంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఒంగోలు వెళ్తున్న నేపథ్యంలో ద్విచక్ర వాహనంపై కింద పడిన వ్యక్తిని చూసి మానవత్వం చాటుకున్నాడు. దీంతో స్పృహ కోల్పోయిన వ్యక్తికి మంచినీళ్లు అందించి 108 వాహనానికి సమాచారం అందించి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దీంతో ఆ ప్రదేశాల్లో ఉన్న ప్రజలు ఎమ్మెల్యేతాటిపర్తి చంద్రశేఖర్ సేవకు అభినందనలు తెలిపారు.

## మహాపుణ్యక్షేత్రం శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు







**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
భూకైలాసముగా విరాజిల్లుతున్న మహాపుణ్యక్షేత్రం శ్రీశైలంలో శ్రీభ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వార్ల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైలం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం సకల సౌకర్యాలు ఏర్పాట్లతో ముస్తాబు చేసింది. భక్తులు దర్శన సమయ వేళలు ప్రకటించి స్వామివార్లను దర్శించుకునే సదుపాయం కలిగించింది. శివదీక్ష మాల ధరించిన జ్యోతిర్ముడి స్వాములకు ఈనెల 19 నుంచి మార్చి 3వ తేదీ వరకు స్పర్శదర్శనం ఉంటుంది. అదే తేదీలలో ఇతర భక్తులకు అలంకార దర్శనం ఉంటుంది. స్పర్శ దర్శనం ఉండదు. ఈ తేదీలలో అర్జిత సేవలు నిలిపి వేశారు. అలాగే 19వ తేదీ నుండి మార్చి 3వ తేదీ వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉదయం 6.30 గంటల నుండి 7.30 వరకు, 10.30 నుండి 11 గంటల వరకు మధ్యాహ్నం 2.30గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు రాత్రి 7 గంటల నుండి 7.03 వరకు ఉంటాయని, ఒక 26వ తేదీన మాత్రం వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉండవు. ఇదిలా ఉంటే శ్రీశైలం వెళ్లే భక్తులకు ఈనెల 19వ తేదీ నుండి అటవీశాఖ చెక్‌పోస్టులో నుండి 24 గంటలు వాహనాలను అనుమతిస్తారు. భూలోక కైలాసంగా విరాజిల్లే శ్రీశైలం మహా క్షేత్రానికి భక్తులు దేశం నలుమూలల నుండి వస్తారు. దిగువ శ్రీశైలంగా పేరొందిన పెద్దదోర్నాల శివనామస్మరణతో ఇప్పటి నుండి మార్మోగుతుంది.భూలోక కైలాస పార్వతి పరమేశ్వరుని కళ్యాణం కనులారా తిలకించి చూసొద్దాం రండి.

# గుంటిగంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తాళ్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడులో ప్రముఖ పుణ్యక్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పి.విజయలక్ష్మీ అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్.కామేశ్వర శర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి, జంతు బలులిచ్చి మొక్కలు చెల్లించారు. ఆలయ పక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో జి.వాసుబాబు, చైర్మన్ కొసనా గురుబ్రహ్మం, ఆర్‌ఏ కాటూరి ప్రసాద్, సిబ్బది పర్యవేక్షించారు.

## వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటయించాలి



**మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం అనంతరం ఫిబ్రవరి 20మండల కేంద్రాల దగ్గర ధర్నా కరపత్రం ఆవిష్కరణను ఆదివారం చేశారు. 2025-26 సంవత్సరం ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2వేల కోట్లు కేటాయించి వచ్చే వరద నాటికి నీరు విడుదల చేయాలని కోరుతూ యుటిఎఫ్ కార్యాలయం నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు పి రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ బడ్జెట్‌లో రూ. 2వేలకోట్లు కేటాయించేందుకు జిల్లాలోని శాసనసభ్యులు అందరూ కలిపి ముఖ్యమంత్రికి రాయబారం నడిపి రూ. 2వేల కోట్లు కేటాయించేందుకు కృషిచేయాలని తెలిపారు. మొదటి టన్నెల్ నిర్మించడం పూర్తయిందని, హెడ్ రెగ్యులేటర్, నిర్మాణం, గేట్లు బిగించడం పూర్తయిందని అన్నారు. ఇక మిగిలింది. వెలుగొండ నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పరిహారం చెల్లింపు మాత్రమే మిగిలిందని తెలిపారు. ప్రభుత్వం పోలవరంపై ఉంచిన శ్రద్ధలో సగభాగమైన వెలుగొండపై శ్రద్ధ ఉంచాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం 2025 వరద సీజన్ నాటికి వెలుగొండ జలాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి ఆవులయ్య, బి నరసింహులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎం నారాయణ, వెంకటేశ్వర్లు, ముఠా కార్మిక సంఘం నాయకులు పి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గోడి రామలక్ష్మమ్మను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని స్థానిక కొమరోలు బస్టాండ్ సమీపంలో రాజానగర్‌లో నివాస ముంటున్న గోడి వెంకీ మాతృమూర్తి గోడి రామలక్ష్మమ్మ ఇటీవల కాలంలో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురికాగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట పలువురు వైఎస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

# వాహనాలకు పార్కింగ్ సమయంలో

## తప్పనిసరిగా తాళాలు వేసుకుని ఉండాలి

## - అర్బన్ సిఐ సురేష్




**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలో జరిగిన వరుస ద్విచక్రవాహనాల అపహరణ సంఘటనలపై గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలను పార్కింగ్ చేసే సమయంలో తప్పనిసరిగా తాళాలు వేసుకుని ఉండే విధంగా చూడాలని, అదే విధంగా ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారమందించాలని తెలిపారు. గిద్దలూరు పట్టణంలో ఇటీవల కాలంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి అటవీశాఖ కార్యాలయం వద్ద ఒక ద్విచక్రవాహనంను పార్కింగ్ చేసి ఉండగా దానిని అపహరించుకొని వెళ్ళి మరుసటి రోజు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర వదిలి వెళ్ళాడు. అదేవిధంగా గత శుక్రవారం రోజు మధ్యాహ్నం బందెలదొడ్డి సచివాలయం దగ్గర సచివాలయం ఉద్యోగి బైక్‌ను పార్కింగ్ చేసి లోపలికి వెళ్ళి వచ్చేసరికి అదే వ్యక్తి బైక్‌ను అపహరించుకొని మరో ప్రదేశమైన ప్రశాంతి నగర్‌లో విడిచిపెట్టి వెళ్ళాడు. దొంగతనానికి గురైన రెండు బైక్‌లను వెంటనే గుర్తించి ద్విచక్రవాహనదారులకు అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు.

## మానవత సంస్థకు లక్షల విరాళం ప్రకటించిన స్పేస్ విజన్

## - అధినేత తుమాటి, మిత్రుడు కామసాని



**పొదిలి(కొనకనమిట్ల), ఫిబ్రవరి 16 ,ప్రభాతవార్త**
హైదరాబాద్‌లోని ప్రముఖ వ్యాపారస్తులు, స్పేస్ విజన్ అధినేత, మర్రిపూడి మండలం గుండ్లసముద్రం వాస్తవ్యులు తుమాటి నరసింహారెడ్డి పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ శాశ్వత భవనానికి రూ. 5లక్షల విరాళం ప్రకటించి దాతృత్వాన్ని చాటుకున్నారు. మానవత సేవా సంస్థ వారు చేస్తున్న పలు సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఆదివారం మానవత శాశ్వత భవనాన్ని సందర్శించారు. హైదరాబాద్‌లోని ప్రముఖ వ్యాపారస్తులతో ఒకరైన తూమాటి నరసింహారెడ్డి ఉన్న ఊరు కన్న తల్లిని మరచిపోకుండా ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అదే కోవలో తన ప్రాంతానికి ఏదైనా చేయాలని దృఢ సంకల్పంతో పొదిలి మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మానవత సంస్థ గురించి తెలుసుకుని వారికై వారే స్వచ్ఛందంగా ఆదివారం పొందిలి లోని మానవత శాశ్వత భవన నిర్మాణం దగ్గరికి విచ్చేసి తన వంతు సహాయంగా రూ. 5లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. అంతే కాకుండా వారి మిత్రులు కొనకనమిట్ల వాస్తవ్యులు కామసాని రామిరెడ్డి తన వంతు సహాయంగా ఒక లక్షల రూపాయలను సంస్థకు విరాళంగా ప్రకటించారు. వారికి మానవత కమిటీ తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, డైరక్టర్‌లు హాజరయ్యారు.

## ప్రభుత్వ పధకాలకు 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి

**దొనకొండ,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ పధకాలు అందాలంటే రైతులకు 11 అంకెల విశిష్ట సంఖ్య తప్పని సరి అని మండల వ్యవసాయధికారి యన్. లక్ష్మీ నారాయణ తెలిపారు. ఈ రోజు మల్లంపేట రైతు సేవా కేంద్రంలో గ్రామ ఉద్యాన అధికారి అగ్రి స్టాక్ నందు చేస్తున్న విశిష్ట సంఖ్య పద్ధతిని పరిశీలించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. కావున పొలము ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పధకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవలెను. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం.

### రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు :

రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య.ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది.ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) పూర్తి చేసుకున్న రైతులకు దిగువ తెలిపిన ప్రభుత్వ పధకాలు వర్తించును.1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.అన్నదాత సుఖీభ3.పంటల భీమా 4.పంట రుణాలపై వడ్డీరాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,6.రాయితీపై సూక్ష్మ పోషకాలు, 7.సూక్ష్మసేద్యం పై రాయితీ,8.పంట రుణాలు9.పెట్టుబడి సాయం ...తదితర పథకాలలో నేరుగా లబ్దిపొందే అవకాశం కలుగుతుంది.అంతేగాక సత్వరపరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామ సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్ ,వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్ , గ్రామ రెవిన్యూ అధికారి మొదలగు సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్యను (11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది.

### నమోదు విధానం :

రైతులు దిగువ తెలిపిన పత్రాలను తీసుకుని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి రైతు గుర్తింపు సంఖ్య (11అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందే ప్రక్రియను పూర్తి చేసుకోవలసిందిగా మనవి చేస్తున్నాము.1.ఆధార్ నెంబర్ 2.ఆధార్ అనుసంధారిక ఫోన్ 3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్)పూర్తి వివరములకు రైతు సేవా కేంద్రంలో ఉన్నటువంటి గ్రామ సహాయకులను సంప్రదించవలసిందిగా తెలియజేయడమైనది.

## ప్రతి ఒక్కరైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

### - జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు

**మద్దిపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు అందించే పథకాలు పొందాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా విశిష్ట గుర్తింపు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం దొడ్డవరప్పాడు గ్రామంలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.శ్రీనివాసరావు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవలెను లేనియెడల రైతుకు ప్రభుత్వం వారిచే అమలు చేయబడుచున్న పథకాలు, పీఎం కిసాన్, సున్నా వడ్డీ, అన్నదాత సుఖీభవ, పంటల భీమా వర్తించవు కావున ప్రతి రైతు తప్పనిసరిగా విశిష్ట సంఖ్య పొందాలని ఆయన అన్నారు. విశిష్ట సంఖ్య నమోదు కొరకు ప్రతి రైతు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ అయినటువంటి ఫోన్ తీసుకుని రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎం.మురళీకృష్ణ, మాజీ గ్రామ సర్పంచ్ గోరంట్ల చిరంజీవి, వ్యవసాయ శాఖ అధికారి రమేష్‌బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రసన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లోనూ సాంబన్నపై అభిమానం

**మార్టూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



ఎమ్మెల్యే ఏలూరిపై అభిమానం ఎల్లలు దాటింది. మార్టూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకోలు వెంకటేశ్వర్లు కుమారుడు హరీష్ ఆస్ట్రేలియాలో ఉద్యోగం చేస్తున్నారు. సాంబన్నపై అభిమానంతో తాను నూతనంగా కొనుగోలు చేసిన ఎక్స్‌యువి 700 కారుపై ఎమ్మెల్యే 789 అని స్టిక్కరింగ్ వేయించారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్చూరు నియోజకవర్గంలో 789 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. నాటి నుంచి ఎమ్మెల్యే ఏలూరి వాహన శ్రేణికి 789 నెంబర్ ఆనవాయితీ. అయితే హరీష్ సాంబన్నపై ఇష్టంతో తన కారుకు 789 నెంబర్ తీసుకొని అభిమానాన్ని చాటుకున్నాడు. ఇది కదా సాంబన్న అంటే.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు అందజేత

**సింగరాయకొండ, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**




స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 18 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను అందజేశారు. ఆదివారం ఈ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ కార్యదర్శి పంతగాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షులు మాలే రంగారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ హైదరాబాదుకు చెందిన బి.జి.ఆర్ మైనింగ్ అండ్ ఇన్ఫ్రా లిమిటెడ్ కార్పొరేట్, సింగరాయకొండ రోటరీ క్లబ్ భాగస్వామ్యంతో కలిసి ఆర్థిక సహాయంతో కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మహిళాలు స్వయం సమృద్ధి చెందే ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి కుట్టు మిషన్లు అందజేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీకేడి ప్రసాద్, ప్రెసిడెంట్ నాగ సూరి వెంకట సుబ్బారావు, రోటరీ సభ్యులు కళ్యాణ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విధులు నిర్వహించండి

### - ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోండి - రూరల్ సిఐ రామకోటయ్య

**రాచర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



మండలంలోని అనుములపల్లి గ్రామంలో నేడు జరిగే శ్రీశ్రీశ్రీ జీవనమూర్తి స్వామి జెండా మహోత్సవం సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలని అదేవిధంగా ఎవరైనా నంబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చర్యలు కూడా తీసుకోవాలని గిద్దలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె రామకోటయ్య అన్నారు. అనుములపల్లి జీవనమూర్తి స్వామి ఆలయం వద్ద ఆదివారం ఆయన బందోబస్తు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనమూర్తి స్వామి జెండా మహోత్సవాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు, గొడవలు జరుగకుండా ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జెండా మహోత్సవం జరగాలనే ఉద్దేశ్యంతో మార్కాపురం డిఎస్పి యు నాగరాజు ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. జీవనమూర్తి స్వామి జెండా మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, పెద్దలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారని ఈ క్రమంలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరుగుతాయని ముందు జాగ్రత్తగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సిఐలు, ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్‌లు, పోలీసులు, హోంగార్డులు, దాదాపు 110మంది బందోబస్తు డ్యూటీలో ఉంటారని అన్నారు. 5మంది టీమ్‌తో ప్రత్యేక బాంబు స్క్వాడ్ కూడా ఏర్పాటు చేశామని వారితోపాటు పోలీస్ జాగిలం కూడా ఉంటుందన్నారు. కావట్టి బాధ్యతలు అప్పగించిన సిబ్బంది వారి పాయింట్లలో బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ సిబ్బందికి ప్రజలు ఆలయ కమిటీ పెద్దలు, కార్యనిర్వాహకులు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు అర్బన్ సిఐ కె సురేష్, ఎర్రగొండపాలెం సిఐ సిహెచ్ ప్రభాకర్ రావు, మార్కాపురం పట్టణ ఎస్సై రాజమోహన్ రావు, అర్ధవీడు ఎస్సై సుదర్శన్, గిద్దలూరు ఎస్సై ఇమ్మానియేల్, బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి, పుల్లలచెరువు ఎస్సై సంపత్ కుమార్, పెద్దారవీడు ఎస్సై అనీల్ కుమార్ బందోబస్తు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరసిద్ది వినాయక ఆలయ వార్షికోత్సవం

**బల్లికురవ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



జైబోలో గణేష్ మహరాజ్‌కి అంటూ ప్రధమ పూజితుడు, లంబోదరుడు, పార్వతీ పరమేశ్వరులకు అత్యంత ప్రీతిపాత్రమైన ముద్దుల కుమారుడు ఆయన వినాయక స్వామి ఆలయ వార్షికోత్సవం భక్తులను భక్తి పారవస్యంతో పులకింపచేసింది. మండల కేంద్రమైన బల్లికురవ గ్రామంలో వేంచేసి ఉన్న వరసిద్ది వినాయక స్వామి ఆలయ ప్రధమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు సుబ్బయ్య శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక అభిషేకాలు ఆరంభమయ్యాయి. గణపతి ఆలయంలోకి నూతనంగా ప్రత్యేకంగా తయారు చేయించిన ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు కొనసాగాయి. ముందుగా గణపతి పూజ అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి అభిషేక కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందు రోజు రాత్రి ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు. ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు ద్వారా నిర్వహించిన గ్రామోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి అభిషేక ముగిసిన పిమ్మట అన్న సంతర్పణ కార్యక్రమం కొనసాగింది. బల్లికురవ, నక్క బొక్కలపాడు, గుంటుపల్లి, అంబడిపూడి, కొండాయపాలెం, చెన్నుపల్లి గ్రామాలకు చెందిన భక్తులతో పాటు ఆదివారం సెలవు దినం కావడంతో గ్రానైట్ క్వారీలోని కార్మికులు, ఫ్యాక్టరీలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 2000 మందికి పైగా అన్నసంతర్పణ జరిగినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలియజేసింది.

## స్వర్గీయ ఎక్కంటి బ్రహ్మారెడ్డి పెద్దకర్మలో ఘననివాళులు అర్పించిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

**పెదదోర్నాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల మండలం అయినముక్కల గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎక్కంటి బ్రహ్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం అయినముక్కల గ్రామంలో స్వర్గీయ ఎక్కంటి బ్రహ్మారెడ్డి పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. దివంగత ఎక్కంటి బ్రహ్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌తో పాటు స్వర్గీయ ఎక్కంటి బ్రహ్మారెడ్డి కుమారుడు రామిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దదోర్నాల మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి, పెద్దదోర్నాల మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు జోగి వెంకటనారాయణ, వైకాపా నాయకుడు ఎక్కంటి వీరనారాయణరెడ్డి, ఎక్కంటి లింగారెడ్డి, ఘంటా గురవారెడ్డి, వెన్నా పెద్ద కాశిరెడ్డి, అల్లు రమణారెడ్డి, చిట్టే వెంకటేశ్వరరెడ్డి, చిట్యాల శ్రీనివాస్‌రెడ్డి, బంధువులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చదవటం మాకిష్టం

**సంతమాగులూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



సంతమాగులూరుశాఖ గ్రంధాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం గ్రంధపాలకుడు బాదం విజయ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రంద పాలకుడు మాట్లాడుతూ విద్యార్థులు రోజువారి దిన పత్రికలు, మాసపత్రికలు, కథలపుస్తకాలు,భారతదేశం,ఆంధ్రప్రదేశ్ , ప్రపంచ చరిత్ర పుస్తకాలు పఠనం చేసినట్లు తెలిపారు.

## క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమంకు మంత్రి రాక

### - ముమ్మరంగా ఏర్పాట్లు

**మద్దిపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు గ్రామంలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన మంగళవారం నాడు క్యాన్సర్ స్క్రీనింగ్‌పై నిర్వహించే అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, సినీ నటి గౌతమి పాల్గొంటారని డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని వెల్నెస్ సెంటర్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఏర్పాట్లు ముమ్మరం చేసిన వైద్యశాఖ క్యాన్సర్ స్క్రీనింగ్‌పై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడానికి అధికారులు ఏడుగుండ్లపాడులో ఏర్పాటు చేయు కార్యక్రమం కోసం పనులను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను జిల్లా మండల వైద్యాధికారులు ఆదివారం నాడు పరిశీలించారు. గ్రామంలో ఉన్న వెల్నెస్ సెంటర్ పరిశీలించి అక్కడ సినీటి గౌతమితో క్యాన్సర్‌పై అవగాహన కోసం ఒక వీడియో ప్రోమోను చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం జరగనున్న ఈ కార్యక్రమానికి బందోబస్తు విషయమై స్థానిక ఎస్సై శివరామయ్యతో ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిల్పా సౌందర్య, మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య శాఖ వైద్యులు శ్రావణ్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశ్రమానికి టీవీ బహుకరణ

**మార్టూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



అద్దంకికి చెందిన ట్రాక్టర్ షెడ్ ప్రొప్రైటర్ కందుకూరి గోవిందాచారి, రాజ్యలక్ష్మి దంపతుల మనువరాలు అమెరికాలో నివసిస్తున్న విజయ్, దుర్గ దంపతుల కుమార్తెల భవ్య నాగసాయి శ్రీవల్లి 11వ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక అమ్మ అశ్రమానికి రూ.20వేలు విలువ కలిగిన సాంసంగ్ స్మార్ట్ టీవీని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆశ్రమ నిర్వాహకులు గుంటుపల్లి చందుకు టీవీని అందజేసి రూ.5వేలు సహాయంగా అందజేశారు.

## అనారోగ్యంతో ఆర్మీ ఉద్యోగి మృతి

**రాచర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



మండలంలోని ఆకవీడు గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి వేల్పుల పాండు (29) అనారోగ్యంతో బెంగుళూరు మిలటరీ వైద్యశాలలో ఆదివారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పాండు గత కొంద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్నాడని లివర్ డ్యామేజ్‌కావడంతో సర్జరీ కూడా జరిగిందని అంతా బాగుంది అనుకున్న సమయంలో హఠాత్తుగా ఆదివారం ఉదయం 11గంటల ప్రాంతంలో మృతిచెందినట్లు ఆర్మీ అధికారులు తెలియజేశారని వారు తెలిపారు. పాండు 2017లో ఉద్యోగంలో జాయిన్ అయ్యాడని, ఇంకా వివాహం కాలేదని తెలిసింది. పాండు తండ్రి రంగస్వామి పదేళ్ళ క్రితమే మృతిచెందగా తల్లి వెంకటలక్ష్మమ్మ, మరో అన్న ఉన్నారని పాండు మృతివార్త తెలియడంతో తల్లి, సోదరుడు, బంధుమిత్రులు తల్లడిల్లిపోయారు.

## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులుగా జక్కా సుబ్రమణ్యం ఎన్నిక

**బేస్తవారిపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా జక్కా సుబ్రమణ్యం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికార ప్రతినిధి మూల శ్రీనివాసులు తెలిపారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో నిర్వహించిన ఆదివారం నిర్వహించిన ఎన్నిక కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా జక్కా సుబ్రమణ్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జక్కా సుబ్రమణ్యం మాట్లాడుతూ తనను బలపరచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జక్కా కుమార్, యువజన సంఘం అధ్యక్షులు విశ్వనాధుని జగదీష్ కుమార్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శేగు ప్రసాద్, ఆర్యవైశ్య పెద్దలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జనార్ధన్

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



ఒంగోలు విష్ణు ప్రియా హాల్ నందు జరిగిన వివాహ వేడుకల్లో నూతన వధువరులైన డాక్టర్ హరిత, రంగనాథ్‌లను ఒంగోలు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ సోదరుడు టీడీపీ రాష్ట్ర యువ నాయకులు బొమ్మాజీ అనిల్, వారి తల్లి బి.సరోజిని, పలువురు అధికారులు, వివిధ పార్టీల నేతలు ఆశీర్వదించారు. మాజీ ఎంపీపీ కూకట్ల కోటయ్య, మాజీ సర్పంచ్ విజయమ్మల మనువరాలు, టీడీపీ నాయకులు కూకట్ల శరత్‌బాబు కుమార్తె వివాహ వేడుకల్లో వీరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ బాలినేని రామసుబ్బారావు, ఒంగోలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, జిల్లా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పీడీ జోసెఫ్ కుమార్, ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్‌బాబు, సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ అజయ్‌బాబు, దొడ్ల డైరీ యాజమాన్య నేత రమణ, సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గొట్టిపాటి రాఘవరావు, మండవ జయంతిబాబు, తెళ్ళ మనోజ్ కుమార్‌లు, మాజీ ఎంపీపీ ఎం.వీరయ్య చౌదరి, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, చెరువు సంఘం అధ్యక్షురాలు మన్నం రంగనాయకమ్మ, సంతనూతలపాడు తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, ఎంపీడీఈఓ డి.సురేష్‌బాబు, పంచాయతీ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కృష్ణమోహన్, మాజీ సర్పంచ్ ఆళ్ల సుబ్బారావు, హైమావతి దంపతులు, ఒంగోలు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ హరిబాబు, టీడీపీ నేతలు మనం ప్రసాద్, జి.రాంబాబు, రామబ్రహ్మం, కళ్యాణ్ చక్రవర్తి, గొల్లపూడి సుబ్బారావు, మన్నం సుబ్బారావు, ఎస్.హరినాథ్, బి.రంగనాయకులు తదితరులు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు పార్టీల నేతలు వివిధ శాఖల ఉద్యోగులు నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

## కార్పొరేటర్లకు తొత్తుగా మారిన కేంద్ర ప్రభుత్వం

### - సీపీఎం జిల్లా నేత బంకా సుబ్బారావు

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు తగ్గించి కార్పొరేటర్లకు తొత్తుగా వ్యవహారిస్తున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు ఆరోపించారు. సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించిచ కార్పొరేటర్లకు అండగా నిలిచేందుకుగాను కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఈ నిధులను తగ్గించినట్లు సుబ్బారావు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాజధాని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గపు చర్య అని సుబ్బారావు విమర్శించారు. కార్మికులకు ఉపాధినిచ్చే ఉపాధి హామీ పథకానికి నిధులను కూడా తగ్గిస్తుందని ఆయన వాపోయారు. విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లు అమల్లోకి తేవడం మరింత దారుణం అన్నారు. సామాన్యులకు బడ్జెట్లో కోతలు విధిస్తూ, మరో పక్క ప్రజల మీద భారాన్ని మోపారన్నారు. సంపద మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్లకు కట్టపెట్టేందుకు నడుంబిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అన్నె వెంకట సుబ్బారావు, దాసరి చిన్నబాబు, టి.సుబ్బారావు, యు.రామకృష్ణ, కే.రామకృష్ణారెడ్డి,ఏ.కోటేశ్వరరావు, బీవీ.రమణారావు,జే.వీరనారాయణ, డి.వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.18.6 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**మార్కాపురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధితులకు అందిన రూ.18.6 లక్షల రూపాయల చెక్కులను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదివారం బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం అని, ఆర్థిక పరిస్థితుల సైతం ఎదుర్కొంటూ సంక్షేమ ప్రభుత్వం అని, ఆర్థిక పరిస్థితుల సైతం ఎదుర్కొంటూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని అన్నారు. సకాలంలో పెన్షన్లను పంపిణీ చేస్తూ ప్రణాళిక ప్రకారం పాలనను అందిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీ బురదజల్లే ప్రయత్నం చేస్తుందని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలల కాలం మాత్రమే గడిచిందని, జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీ మంచిలో చెడును వెతుకుతూ ప్రజలకు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందుకున్న బాధితులు వారి కుటుంబాలు ముఖ్యమంత్రితో పాటు ఎమ్మెల్యే కందులకు కృతజ్ఞతలు తెలిపారు.

### డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాలలో

## ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**కొనకనమిట్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీషన మీడియంలో ప్రవేశాలకు మార్చి 6వ తేదీ వరకు దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా చేసుకోవచ్చని వెలుగొండ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ కేటగిరిలకు చెందిన విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు జరుగుతున్నాయని అన్నారు.ఈ అవకాశాన్ని ఎస్సీ,ఎస్టీ,బీసీలకు చెందిన పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అర్ధవీడులో ప్రజా దర్బార్

**అర్ధవీడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



అర్ధవీడు మండల ప్రజా సమస్యలను పరిష్కారం చేసేందుకు మంగళవారం మండల ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీఓ నరసయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.మండల ప్రజలు ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను అర్జీ రూపంలో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధాన అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## పొగాకు బ్యార్ని దగ్ధం.. రూ.5 లక్షలు ఆస్తి నష్టం

**మద్దిపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



మండల పరిధిలోని దొడ్డవరప్పాడు గ్రామానికి చెందిన బెజవాడ వెంకటేశ్వర్లు పొగాకు బ్యార్ని దగ్ధమైన సంఘటన ఆదివారం జరిగింది. ప్రమాదవశాత్తు పొగ గొట్టంపై పొగాకు కర్ర పడిపోయి ఒక్క సారిగా మంటలు వ్యాప్తి చెందాయి. దాదాపు రూ.5 లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. దాదాపు 290 పొగాకు కర్రలు అగ్నికి ఆహుతయ్యాయని రైతు బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. దాదాపు రూ.5లక్షలు మేరకు ఆస్తి నష్టం సంభవించిందని రైతు వాపోయారు.

### రంగస్వామి క్షేత్రంలో వ్యాపార విక్రయాలకు వేలం పాటలు : ఆలయ ఈవో రమేష్

**రాచర్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



మండలంలోని జెపిచెరువు అటవీ ప్రాంతంలో వెలసియున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో 9రకాల వ్యాపార విక్రయాలు నిర్వహించుకునేందుకు ఈనెల 22వ తేదీ శనివారం ఉదయం 10గంటలకు రంగస్వామి దేవస్థానంలో ఈ ప్రొక్యూర్ మెంట్ షీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి బద్దెపురి రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30మార్చి 2025 నుండి 2026 ఉగాది ముందురోజు వరకు అనగా ఒక సంవత్సరం పాటు పాట పాడుకున్న వారు ఈ వ్యాపారాలు నిర్వహించుకోవచ్చని అన్నారు. వేలం పాటల్లో పాల్గొనదలచిన వారు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని, తలనీలాలు ప్రోగగు చేసుకునేందుకు రూ.5లక్షలు, టెంకాయలు, పూజ ద్రవ్యాలు విక్రయించేందుకు రూ.1లక్ష, డిపాజిట్ చెల్లించాలని, వీరికి ఈ-ప్రొక్యూర్‌మెంట్ సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలంపాట అమ్ముకునేందుకు రూ.25వేలు, క్యాసెట్లు, ఫోటోలు అమ్ముకునేందుకు రూ.10వేలు, ఐస్ క్రీమ్ అమ్ముకునేందుకు, గుండం వద్ద ఫోటోలు తీసుకునేందుకు రూ.10వేలు చెల్లించాలని తెలిపారు. బహిరంగ వేలంపాటలు దేవాదాయ ధర్మదాయ శాఖ ఆదేశాలకు లోబడి వేలంపాటలు జరుగుతాయని పాటలో పాల్గొనదలచిన వారికి దేవస్థానంతో బకాయిలు కానీ, లావాదేవీలు కానీ ఉండకూడదని ఆలయ నిబంధనలకు లోబడి క్రయవిక్రయాలు జరుపుకోవాలని ఆయన తెలిపారు. వేలం పాటల్లో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్సు కాపీలు, ఒరిజనల్ పాస్‌ఫోటోలు అధికారులకు అందజేయాలని మిగిలిన విషయాలను వేలంపాటల ప్రదేశంలో చదివి వినిపించడం జరుగుతుందన్నారు. వివరాలకు సెల్ 7013429148 నెంబరును సంప్రదించాలని కోరారు.

## అలసందలపల్లె గ్రామంలో వైద్యశిబిరం

**కొమరోలు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

మండలంలోని దద్దవాడ పంచాయితీ అలసందలపల్లి గ్రామానికి చెందిన కమలమ్మ అనే మహిళకు జిబిఎస్ వైరస్ సోకడంతో రాజుపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యాధికారి జి రజియా భాను ఆగ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు నిర్వహజంచారు. వారిలో ఇరువురికి అధిక జ్వరం ఉన్నట్లుగా గుర్తించి రక్త పరీక్ష అనంతరం గుంటూరు వైద్యశాలకు పరీక్షల నిమిత్తం పంపించారు. ఈ మేరకు ఆ గ్రామంలోని 50మందికి వైద్యశిబిరం ద్వారా ప్రధమ చికిత్స చేయించి ఇరువురికి అధిక జ్వరం ఉన్నట్లు గుర్తించి వైద్యచికిత్సలు చేయించారు. కమలమ్మ అనే మహిళను గుంటూరు వైద్యశాలకు తరలించారు. ఆ గ్రామ వైద్య చికిత్స నిమిత్తం వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో ఉంది.



## టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్‌గా పీర్ల మస్తాన్‌వలి నియామకం

**కనిగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



భారత సంచార నిగం లిమిటెడ్ బీఎస్ఎన్ఎల్ గుంటూరు జోన్ టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్‌గా కనిగిరికి చెందిన షేక్ పీర్ల మస్తాన్ వలిని నియమిస్తూ కేంద్ర బీఎస్ఎన్ఎల్ ఛైర్మన్ కమ్ మేనేజింగ్ డైరక్టర్ ఊర్వశి శంగ్యాన్ నుంచి ఉత్తర్వులు శనివారం అందాయి. ఈ సమావేశంలో షేక్ పీర్లమస్తాన్ వలి మాట్లాడుతూ 2001 నుండి 2005 వరకు కనిగిరి గ్రామ పంచాయతీ వార్డు సభ్యునిగా, 2014 నుండి 2019 వరకు కనిగిరి నగర పంచాయతీ కోఆప్షన్ మెంబర్‌గా కనిగిరి ప్రాంత ప్రజలకు సేవలు అందించానని, ఇప్పుడు గుంటూరు జోన్ పరిధిలో బీఎస్ఎన్ఎల్ ల్యాండ్ లైన్ ఫోన్ వాడకం దారులకు అలాగే బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు తగిన సేవలందించే అవకాశాన్ని కల్పించిన ఒంగోలు పార్లమెంట్ సభ్యలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు సేవలు అందించడానికి అందుబాటులో ఉంటానని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కరణం అయాతి ఓణీల వేడుకకు హాజరైన ఇన్‌ఛార్జీ దద్దాల

**కనిగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



హైదరాబాద్ గండిపేటలోని ఓఘ కన్వెన్షన్‌లో చీరాల వైసీపీ ఇన్‌చార్జీ కరణం వెంకటేష్, గీతాల కుమార్తె కరణం అయాతి ఓణీల వేడుకకు జిల్లా వైసీపీ అధ్యక్షులు,దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి,ఎమ్మెల్సీ తూమాటి మాధవరావులతో కలిసి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే కరణం బలరాంకృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు, విజయవాడ తూర్పు ఇన్‌ఛార్జీ దేవినేని అవినాష్, పలువురిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్. నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి ఇన్‌ఛార్జీ వెంట ఉన్నారు.

## బాలికల చదువుకు అండగా ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల

**- మాగుంట కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు**

**కనిగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**





కనిగిరిలో బాలికల విద్యాభివృద్ధికి ప్రముఖంగా నిలుస్తున్న ఎమ్మెస్సార్ బాలికల జూనియర్ కళాశాల 33వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ప్రిన్సిపాల్ టి.వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, విద్యావేత్తలు, మాజీ ఎంఈఓ కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కే.నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కనిగిరి లాంటి వెనుకబడిన ప్రాంతానికి కీ.శే పార్లమెంటు సభ్యులు మాగుంట సుబ్బరామిరెడ్డి చొరవతో ఏర్పాటు చేసిన కళాశాల నేటికి పార్లమెంట్ సభ్యులుమాగుంట శ్రీనివాస్‌రెడ్డి ఆశీస్సులతో అభివృద్ధి చేయటం హర్షించే విషయం అన్నారు. ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల అనునిత్యం విద్యా సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలికలు పదో తరగతి తర్వాత చదువును ఆపకుండా ఇంటర్మీడియట్ కొనసాగించడానికి ఈ కళాశాల కారణమని వారు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో బాలికల అక్షరాస్యత స్థాయిలో పెరుగుదల కనిపిస్తోందని, దీనికి ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల ప్రధాన భూమిక పోషిస్తుందని అధికారులు వెల్లడించారు. చదువుతో పాటు విద్యార్థినులు వివిధ రంగాల్లో ప్రతిభను ప్రదర్శిస్తున్నారని ప్రశంసించారు. ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సీనియర్ , జూనియర్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో తెలుగు,ఇంగ్లీష్ మీడియంలో కొన్ని ఏళ్లుగా అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలోనే అనేక సార్లు ప్రతిభా అవార్డులు, బంగారు పతకాలు సాధించామని విద్యార్థిని తల్లిదండ్రులకు తెలిపారు. ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి బాలిక విద్యను ప్రోత్సహిస్తున్న మాగుంట కుటుంబ సభ్యులకు విద్యార్థినుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గత ఏడాది ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ ట్రస్టు సలహాదారులు డీవీ కృష్ణారెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మీ, కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## జీజీహెచ్ ప్రొఫెసర్ డాక్టర్ ముక్కు కవితకు ప్రతిష్ఠాత్మక టైమ్స్ ఇండియా హెల్త్ కేర్ అవార్డు

**కనిగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



గుంటూరు జీజీహెచ్ గ్యాస్ట్రో ఎంటిరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ముక్కు కవిత(కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి భార్య)కు టైమ్స్ నెట్వర్క్ ఇండియా హెల్త్ కేర్ అవార్డు 2025 పురస్కారాన్ని అందుకున్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో గణనీయమైన సేవలందించినందుకు ఆమెను కేంద్ర మంత్రి కింజారపు రామ్‌మోహన్‌రావు చేతుల మీదుగా సత్కరించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 16 న వైజాగ్‌లో జరిగిన అవార్డు కార్యక్రమంలో వైద్య రంగంలో మార్గదర్శకంగా నిలిచిన వారికి టైమ్స్ నెట్వర్క్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రధానం చేసింది. డాక్టర్ కవిత చేసిన పరిశోధన, రోగులకు అందించిన విశేష వైద్య సహాయాన్ని గుర్తించి ఈ గౌరవాన్ని అందించారు. ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో డాక్టర్ కవిత చేసిన కృషి ఈ పురస్కారంతో మరింత గుర్తింపు పొందారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మండల నాయకులు

**కనిగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



కనిగిరిలోని కొత్తూరులో సంగటి వారి వివాహ వేడుకలో పాల్గొన్న కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైసీపీ నియోజకవర్గ డాక్టర్ల విభాగం అధ్యక్షులు ఆవుల కృష్ణారెడ్డి, నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు సంగటి మహేందర్‌రెడ్డి, ద్వారశిల శేషిరెడ్డి, మడతల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**











నగరంలో ఆదివారం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని 28వ డివిజన్ నందు లాయర్‌పేట సాయిబాబా దేవ్థానం ఎదురు కృష్ణ హోమియోకేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు నంగలోని పీవీఆర్ బాయ్స్ హైస్కూల్ నందు ప్రకాశం బాలోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక 22వ డివిజన్ నందు కుట్టుబోయిన లింగయ్య కుమార్తె ఓణీల వేడుకల్లో పాల్గొన్నారు. నగరంలోని 19వ డివిజన్ భాగ్యనగర్ 4వ లైన్ నందు మలసాని శ్రీనివాసరావు కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని మహాలక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు మగ్గం శ్రీనివాసరావు కుమార్తె నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఎంఎస్ ఫంక్షన్ హాల్ నందు ఉన్న మదల వెంకట నరసయ్య కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. తూర్పునాయుడుపాలెం గ్రామం నందు మన్నే కిషోర్ కుమార్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. అదే విధంగా కనిగిరి నియోజకవర్గం పామూరు నందు కోటపాటి చంద్రశేఖర్ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం నందు తాళ్లూరి మోహన్‌రావు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైభవంగా కోటపాటి వారి వివాహ వేడుకలు

**- ఉగ్ర, దామచర్లతో పాటు హాజరైన ప్రముఖులు**

**పామూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**





టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖపారిశ్రామిక వేత్త కోటపాటి జనార్ధన్‌రావు సోదరుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సుధారాణిల కుమార్తె వివాహ వేడుకలు స్థానిక పువ్వాడి ఫంక్షన్ హాల్ నందు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. వివాహ కార్యక్రమానికి దేశంలో నలుమూలల నుంచి జనార్ధన్‌రావు బంధుమిత్రులు, ఆత్మీయులు హాజరయ్యారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కందుకూరు యువనేత ఇంటూరి రాజేష్‌తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు పలువురు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయాలపై ముచ్చటించుకున్నారు. ఆశీర్వదించిన వారిలో యువనేత, కనిగిరి ఏఎంసీ ఛైర్మన్ యారవ శ్రీనివాసులు, లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి, బైరెడ్డి జయరామిరెడ్డి, కనిగిరి మాజీ ఎంపీపీ పోతు కొండారెడ్డి, బండ్లా నారాయణ, ఉప సర్పంచ్ గోళ్ళ వెంకటేశ్వర్లు, మెడబలిమి వెంకటరావు, పామూరు ఫోర్‌మెన్ కమిటీ మెంబర్లు ఇర్రి కోటిరెడ్డి, పందిటి హరీష్, షేక్ నబి సాహెబ్ గారి గౌస్ భాషా, ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, పువ్వాడి రామారావు, భాస్కర్, కోటపాటి నరసింహారావు, ఆర్ఆర్ రఫీ, నరసింగ సాంబ, సయ్యద్ అమీర్‌బాబు, వాయినేని రాఘవ, పిడుగు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉగ్రను కలిసిన మార్కాపురం ఎక్సైజ్ ఏఎస్

**పామూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



నూతనంగా మార్కాపురం ఎక్సైజ్ ఏఎస్ బాధ్యతలు చేపట్టిన దాసరి బాలయ్య ఆదివారం నాడు పామూరులో ఒక వివాహ కార్యక్రమం నందు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఎక్సైజ్ శాఖలో ఎటువంటి లోపం లేకుండా చూడాలన్నారు. మద్యం అధిక ధరలకు విక్రయించిన,బెల్టు షాపులు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సీఐ విజయభాస్కర్, కోటపాటి జనార్ధన్‌రావు, కనిగిరి ఏఎంసీ ఛైర్మన్ యారవ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు ఇర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ భాషా, సయ్యద్ అమీర్‌బాబు, వాయినేని రాఘవ, పిడుగు శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు, మొబినా మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులకు రూ.50వేలు వితరణ

**పామూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



కనిగిరిలో నిర్వహిస్తున్న కిడ్నీ బాధితుల డయాలసిస్ కేంద్రానికి తన వంతు విధిగా తిరగలదిన్నె గ్రామానికి మల్లెబోయిన బాలగురుబ్రహ్మయ్య రూ.50 వేలను కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమని బాధితులకు సహాయార్థం తమ వంతు విధిగా సాయం చేసినట్లు బాలబ్రహ్మయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు, ఏఎంసీ యారవ శ్రీనివాసులు, సయ్యద్ అమీర్‌బాబు, వాయినేని రాఘవ, పిడుగు శ్రీనివాసులు, టీడీపీ నాయకులు రమణమ్మ, ఒరుగంటి సుబ్బమ్మ, కనిగిరి మాజీ ఎంపీపీ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన 50 కుటుంబాలు

**పామూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



మండలంలోని మోపాడు బంగ్లా వద్ద గల 50 కుటుంబాలకు చెందిన 94 మంది వైసీపీని వీడి కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాలతో పాటు నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్న కృషిన ఆకర్షితులమై వైసీపీని వీడి టీడీపీలో చేరినట్లు పలువురు తెలిపారు. ఈసందర్భంగా ఉగ్ర మాట్లాడుతూఅభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిపాలిస్తుందన్నారు. పల్లెసీమల సౌకర్యార్థం మట్టి రహిత రహదారులను నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యారవ ప్రసాద్‌రెడ్డి, మోపాడు సూపర్ ఛైర్మన్ చుంచు కొండయ్య, వైస్ ఛైర్మన్ నరసింహారావు, ఏఎంసీ ఛైర్మన్ యారవ శ్రీనివాసులు, జిల్లా నాయకులు యారవ ప్రసాద్‌రెడ్డి, రాహుల్ యాదవ్, మాజీ జడ్పీటీసీ మూరబోయిన హుస్సేన్‌రావు, సయ్యద్ అమీర్‌బాబు, వాయినేని రాఘవ, పిడుగు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తుళ్ళూరి మోహన్‌రావు పెద్దకర్మలో పాల్గొన్న మంత్రి డోలా

**టంగుటూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం గ్రామంలో కి.శే తుళ్ళూరి మోహన్‌రావు పెద్దకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి.

## వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి స్వామి

**టంగుటూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



టంగుటూరు మండలం తూర్పు నాయుడు పాలెంలోని నల్లూరి వారి వివాహ వేడుకలలో హాజరై వధువు మౌనికను ఆశీర్వదించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి.

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**టంగుటూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

ప్రకాశంజిల్లాలో గల కొండపి, టంగుటూరు(బాలురు), టంగుటూరు(బాలికలు), మార్కాపురం(బాలికలు), కనిగిరి(బాలికలు), యర్రగొండపాలెం (బాలురు) లో గల మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమం గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను (ఇంగ్లీష్ మీడియం స్టేట్ సిలబస్), 6వ తరగతి పూర్తి సీట్లు, 6,7,8,9 తరగతులలో మిగిలి ఉన్న సీట్లు భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వనర్(ఎఫ్ఏసీ) పి.స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసక్తి గల వారు ఫిబ్రవరి 15నుండి మార్చి15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## అంగన్‌వాడీ సెంటర్లలో ఆధార్ నమోదు

**వేటపాలెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

ఆధార్ లేని చిన్నారులే లక్ష్యంగా అంగన్‌వాడీ సెంటర్ల యందు నమోదు అయి ఉన్న బాల బాలికలకు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కొరకు వేటపాలెం మండలం పరిధిలోని 9 గ్రామ పంచాయతీలను నాలుగు సెక్టార్లుగా విభజించి మండల పరిధిలో ఉన్న నాలుగు ఆధార్ సెంటర్లను నాలుగు సెక్టార్లకు అనుసంధానం చేస్తూ ఈనెల 18నుండి 28వ తేదీ వరకు అన్ని అంగన్‌వాడీ సెంటర్ల యందు షెడ్యూల్ ప్రకారం ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీఓ రాజేష్ ఉత్తర్వులు జారీ చేశారు.

## విద్యార్థులకి కుర్చీలు అందజేసిన చింతా తిరుపతిరెడ్డి

**దర్శి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



దర్శిలోని స్థానిక డాక్టర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పరీక్షలు, మెలుకువలు అనే అంశంపై విద్యార్థులను చైతన్య పరిచే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ మాధవరావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా కపురం శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ఎన్‌సీహెచ్ సుబ్బారావు, ఎన్నెస్పీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాటశాల హెచ్ఎం బసవయ్య, కొత్త వెంకటాపురం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు చింతా తిరుపతిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి కపురం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పరీక్షల సమయం ఆసన్నమైంది గనుక విద్యార్థులందరూ మానసిక, శారీరక దృఢత్వాన్ని పరిపుష్టిగా కలిగిఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సంపూర్ణంగా ఆరోగ్యవంతులుగా ఉండి, ఏకాగ్రతతో కూడిన నిగ్రహశక్తి ఉంటేనే పోటీ పరీక్షలలో రాణించగలరని, పెద్దలు చెప్పిన అనుభవపూర్వకమైన మాటలు ఎల్లప్పుడు మననం చేసుకుంటూ వాటిని ఆచరిస్తూ ఎలాంటి భయాందోళనకు రాగద్వేషాలకు లోనుకాకుండా ఇప్పటి వరకు చదువుకున్న ప్రతి విషయాన్ని పరీక్షల సమయంలో నిర్భయంగా ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా పరీక్షలు రాయాలని కపురం శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనేక విషయాలను విద్యార్థులతో సుబ్బారావు, బసవయ్య, తిరుపతిరెడ్డి తదితరులు పంచుకొని వారిని చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో దాత చింతా తిరుపతిరెడ్డి విద్యాసంస్థకు 20 కుర్చీలను బహుకరించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జే.సుశీలమ్మ, అనిల్, నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే రజకుల అభివృద్ధి సాధ్యం

**దర్శి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే రజకుల అభివృద్ధి సాధ్యపడుతుందని టీడీపీ రజక సాధికార కమిటీ దర్శి నియోజకవర్గ కన్వీనర్ పురిమెట్ల యల్లయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రజకులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అందుకనే ఓటుతోనే వైసీపీకి రజకులు బుద్ధి చెప్పారని ఆయన ఆరోపించారు. రజకులు అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా ఆదరణ- 3 పథకం పెట్టి కులవృత్తిదారులందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆశయమన్నారు. రజకులకు ఆధునిక పరికరాలను అందించి ఆ కుటుంబాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో సాయం చేస్తుందని, వృత్తినే నమ్ముకున్నటువంటి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే అధునాతన పరికరాల ద్వారా సాధ్యపడుతుందని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. కుల వృత్తులు చేసుకొని కుటుంబాలకు తలసరి ఆదాయం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించడం పట్ల దర్శి నియోజకవర్గ కన్వీనర్ పురిమెట్ల యల్లయ్య కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమ సంఘం కమిటీ ఎంపిక

**చీరాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**






విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల దేవాంగ ప్రతినిధులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బాపట్ల జిల్లా చీరాల, వేటపాలెంకు చెందిన వారికి ప్రాధాన్యత లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం తృతీయ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వేటపాలెంజడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికవడం జరిగింది. చీరాల మండలం దేవాంగపురి చెందిన చీరాల మాజీ జడ్పీటీసీ పృధ్వి అరుణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం మహిళ విభాగానికి ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమ సంఘానికి రాష్ట్ర అధికార ప్రతినిధిగా పందిళ్ళపల్లికి చెందిన యారాసు అరుణ్‌బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పసుమర్తి మల్లిఖార్జునరావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా గుంటూరు మధుసూదన్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చల్లా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికవడం జరిగింది. తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నక్కిన చిన్న వెంకటరాయుడు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. తదుపరి నూతనంగా ఎంపికైన వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ ప్రతినిధులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## 150కుటుంబాలు టీడీపీలో చేరిక

**చీరాల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



పాలిపోయిన పెద్ద అంకిరెడ్డి, కావూరి యద్దలరెడ్డి, వెంకట్‌రెడ్డి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కావూరివారిపాలెం పంచాయతీ గ్రామస్తులు 150 కుటుంబాలు చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యని కలిసి టీడీపీలో చేరారు. వారిని ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సమిష్టిగా పని చేసి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## కంఠస్థ పద్యాల జూనియర్స్ విభాగంలో కట్టసింగన్నపాలెం విద్యార్థిని తృతీయ స్థానం

**దర్శి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



ఒంగోలులో జరిగిన ప్రకాశం బాలోత్సవం ద్వితీయ పిల్లల పండుగ కార్యక్రమంలో కంఠస్థ పద్యాలు జూనియర్స్ విభాగంలో జిల్లా స్థాయిలో పాఠశాల ఎంపీపీఎస్ కట్టసింగన్నపాలెం 5వ తరగతి విద్యార్థినీ రామిశెట్టి వెంకట లక్ష్మీ తృతీయ బహుమతి సాధించింది. విద్యార్థిని ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయుడు గొర్రెపాటి వేణు, ఇతర ఉపాధ్యాయులు.

## ఒంగోలులో విశ్వవిజేత ఆగ్రోస్ జోనల్ సదస్సు ఘనంగా నిర్వహణ

**కనిగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

ఒంగోలులో విశ్వఇజేత ఆగ్రోస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ జోనల్ సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలగాల సత్యనారాయణ, జేడీఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ రంగంలో కొత్త పరిజ్ఞానం, అధునాతన సాంకేతికతలపై రైతులకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహించారు. రైతులకు మరింత ఆదరణ కల్పించేందుకు విశ్వ విజేత ఆగ్రోస్ తీసుకుంటున్న చర్యలు, నూతన వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పలువురు వ్యవసాయ నిపుణులు, రైతులు పాల్గొని విలువైన సూచనలు అందించారు.


**దావాసమను**

CPC అండర్ ఆర్డర్ 5 రూలు 1& 5 ప్రకారము
మహారాజశ్రీ కనిగిరి జూనియర్
సివిల్ జడ్జివారి కోర్టులో
OS No.188/2024
ముప్పసాని రాఘవ....వాది
వర్సెస్
మామిడి మణికంఠ....ప్రతివాది

To. మామిడి మణికంఠ తండ్రి సత్యనారాయణ
డోర్ నెం: 5-18, పామూరు టౌన్,
మండలం, ప్రకాశం జిల్లా

ఈ నెంబరు దావాలోని వాది నాపైన దావాపరిహారములు పొందగోరి శ్రీ కోర్టునందు దావా దాఖలుచేసియున్నాడు. గనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేది 4-3-2025న పగలు 10.30లకు మీరు స్వయంగా గాని లేదా మీ తరపు ప్లీడరు ద్వారా గానిపై కోర్టువారి ఎదుట హాజరై మీ వ్యాజ్యమును తెలుపుకొనేది లేని యెడల మీ వ్యాజ్యమును విచారించి మీ పరోక్షమును తీర్మానించబడునని తెలుపుకొనేది.

వాయిదా తేది: 4-3-2025
మకాం: కనిగిరి By Order of court

శ్రీ కెవి శ్రీనివాసులు యంఎ, ఎల్ఎల్‌బి
శ్రీ జెఎస్ బాబురావు బిఎ, బిఎల్
వాదితరపు అడ్వకేట్స్ కనిగిరి, ప్రకాశం జిల్లా,
సెల్ నెం: 995645631



శనివారం న్యూఢిల్లీ స్టేషన్‌లో తొక్కిసలాట దృశ్యం



న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో బాధితుల రోదనల దృశ్యం

# అనూహ్య రద్దీ వల్లే తొక్కిసలాట

## న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ ఘటనలో 18 మంది మృతి

### మృతుల్లో 11 మంది మహిళలు, నలుగురు చిన్నారులు, పలువురికి తీవ్రగాయాలు

### మహాకుంభ్‌కు నాలుగు ప్రత్యేక రైళ్లు వేసినా తరగని రద్దీ

### మృతుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం ప్రకటించిన రైల్వేశాఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** కుంభమేళాకు వెళ్లేప్రయాణీకులు ఒక్కసారిగా వెల్లువలా చొచ్చుకురావడంతో శనివారంరాత్రి న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాటజరిగి 18 మంది మరణించారు. మరికొందరు గాయపడ్డారు. మృతుల్లో 11 మంది మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. 14,15 ప్లాట్‌ఫారాలపై ఈ దుర్ఘటన జరిగింది. ఘటనపై ప్రధానిమోడీ దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. మృతులకు సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతులపై రైల్వేశాఖ అధికారిక ప్రకటన ఏదీచేయలేదు. అత్యున్నతస్థాయి విచారణకు మాత్రం ఆదేశించింది. తొక్కిసలాటవల్లనే మరణాలు సంభవించినట్లు రక్షణ మంత్రిరాజ్‌నాథ్ సింగ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాలు తెలిపారు. తొక్కిసలాట నేపథ్యంలో రద్దీని నివారించేందుకు నాలుగు ప్రత్యేకరైళ్లను ఏర్పాటు చేసామని రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్ తెలిపారు. అనూహ్యరద్దీకారణంగా తొక్కిసలాట జరిగినట్లు వెల్లడి అయింది. 14వ నంబరు ప్లాట్‌ఫామ్‌పై ప్రయాగరాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉండటంతో మహాకుంభమేళాకు వెళ్లేభక్తులు అక్కడకు చేరుకున్నారు. స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధానిఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటికోసం వచ్చిన ప్రయాణీకులు అదే సమయంలో 12,13,14 నంబరు ప్లాట్‌ఫారాలపై ఉన్నారు. దీనితో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగి తొక్కిసలాటకు దారితీసింది. బీహార్ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ కోసం ప్రయాణీకులు ఎగబడ్డారు. భారీ లగేజ్‌పట్టుకుని ఒకరిని ఒకరు తోసుకుంటూ రైలు ఎక్కేప్రయత్నాలు చేసారు. ఒక వృద్ధురాలిని ఎమర్జెన్సీ కిటికీనుంచి లోనికి నెట్టేందుకు ప్రయత్నించగా ఆమె అందులోనే ఇరుక్కునిపోయింది. దర్భంగావెళ్లే రైలు ప్లాట్‌ఫామ్‌పైకి రాగానే రైలులోకి ఎక్కేందుకు రిజర్వేషన్‌లేని, ధృవీకరణలేని ప్రయాణీకులందరూ ఎగబడ్డారు. కిటికీల్లోంచి లగేజిలను విసురుతూ సీట్లుముందుగానే ఆపేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలోనే అడ్డొచ్చినవారిని నెట్టివేయడం గందరగోళానికి దారితీసింది. కనీసం అక్కడ ఆర్పీఎఫ్ సిబ్బంది ఒక్కరు కూడా లేకపోవడం న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లోని దారుణ పరిస్థితులు స్పష్టంచేస్తున్నాయి.

**అనౌన్స్‌మెంట్లవల్లనే తొక్కిసలాట**

తొక్కిసలాటకు ఢిల్లీరైల్వేస్టేషన్‌లో కుంభమేళాకు వెళ్లే రైళ్లపేర్లలో గందరగోళం ఆక కారణం కాగా రైల్వే అధికారులుచేసిన అనౌన్స్‌మెంట్లు కూడా కొంత ఆదుర్దా, తొక్కిసలాటకు దారితీసాయి. తొలుత ప్రయాగరాజ్ స్పెషల్‌రైలు ప్లాట్‌ఫామ్ నెంబరు 16పైకి వస్తుందని ప్రకటించారు. మరోవైపు 14వ నెంబరు ప్లాట్‌ఫామ్‌పై ప్రయాగరాజ్ ఎక్స్‌ప్రెస్ అప్పటికే ఉంది. అదే రైలు అనుకుని కొందరు అక్కడకు చేరారు. అనౌన్స్‌మెంట్ వినగానే తాము ఎక్కాల్సింది 16వ నంబరు ప్లాట్‌ఫామ్‌పై ఉన్నరైలు అని మళ్లీ అక్కడకు పరుగులుతీసారు. వందలమంది ప్లాట్‌ఫామ్ 16వైపు తోసుకువెళ్లారు. అప్పటికే 12,13,14 ప్లాట్‌ఫారాలు ప్రయాణీకులతో క్రిక్కిరిసిపోయాయి. దీనికి తోడు16 వైపు వెళ్లేవారి హడావుడితో తొక్కిసలాట జరిగింది. ఆసమయంలో ప్రయాగరాజ్‌కు నాలుగు రైళ్లు ఉన్నాయి. వాటిలోమూడు ఆలస్యం కావడంతో చాలామంది 14వ నంబరు ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చారు. ఒకరైల్వేస్టేషన్‌లో ఎప్పుడూ ఇంతమంది ప్రయాణీకులను చరిత్రలోనే చూడలేదని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. అధికారులు అక్కడే ఉన్నారు. ప్రయాణీకుల సంఖ్య ఒక్కసారిగాపెరిగిపోవడంతో నియంత్రణ ఎవ్వరితరం కాలేదని చెప్పారు. రాత్రి 10 గంటలసమయంలో తొక్కిసలాట జరిగిందని, 18 మంది చనిపోగా డజన్లకొద్దీ గాయపడ్డారు. మృతులకు రైల్వేశాఖరూ.10 లక్షలచొప్పున పరిహారం కూడా ప్రకటించింది.

**నిర్లక్ష్యం, నిర్వహణలోపం: రాహుల్‌గాంధీ**

రైల్వేశాఖ నిర్లక్ష్యంతోనే ఈ దుర్ఘటన జరిగిందని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన చేసిన పోస్టులో తొక్కిసలాట తనను ఎంతో బాధించిందన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నిర్వహణలోపం, నిర్లక్ష్యంకారణంగానే అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థత వల్లనే ఈ దుర్ఘటన జరిగిందన్నారు. మరణించిన, గాయపడినవారి ఖచ్చితమైనగణాంకాలు తెలియచేయాలని, రద్దీ నియంత్రణకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కుంభమేళాకు రైల్వేశాఖ అదనపు ప్రత్యేక రైళ్లు ఎందుకు నడపలేదన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేకూడా ఇవే ఆరోపణలు చేసారు. ఇది కేవలం ప్రభుత్వం,రైల్వేశాఖ అసమర్థత, నిర్లక్ష్యంవల్లనే జరిగిందని ఆరోపించారు.


## రైల్వే తొక్కిసలాటపై విచారణకు ద్విసభ్యకమిటీ ఏర్పాటు

**ఉత్తరరైల్వే ప్రకటన**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగి 18 మంది ప్రయాణీకులు మృతిచెందిన ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనపై దర్యాప్తుజరిపేందుకు ద్విసభ్య కమిటీని రైల్వేశాఖ ఏర్పాటుచేసింది. నార్తరన్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్‌నర్సింగ్ డియో, ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ కమిషనర్ పంకజ్‌గాంగ్వార్‌లతో ఈ కమిటీ ఏర్పాటుచేసినట్లురైల్వేశాఖ ప్రకటించింది. ఈ ఘటనపై ఈ కమిటీ అత్యున్నతస్థాయి విచా రణ జరుపుతుందని వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా రైల్వేస్టేషన్‌లోని విడియో ఫుటేజిలన్నీ భద్రంగా ఉంచాలని కమిటీ ఆదేశాలిచ్చింది. శనివారం రాత్రి పదిగంటలప్రాంతంలో ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో ఈఘటన జరిగిన సంగతి తెలిసిందే. 18 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో తీవ్రగాయాలపాలయ్యారు.

## ఇది రైల్వేశాఖ నిర్లక్ష్యం, వైఫల్యమే

### రైల్వేశాఖ మాజీ మంత్రి లాలూప్రసాద్ యాదవ్



**పాట్నా, ఫిబ్రవరి 16:** కుంభమేళా రద్దీనేపథ్యంలో ఢిల్లీ రైల్వేస్టేషన్‌లోజరిగిన తొక్కిసలాటపై రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ స్పందించారు. మహాకుంభమేళా అర్థరహితమని అన్నారు. రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాటకు రైల్వేనే కారణమని అన్నారు. రైల్వే మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కుంభమేళాకు వెళ్లేప్రయాణీకులతో ఢిల్లీ రైల్వేస్టేషన్ కిటకిటలాడింది. ఈనేపథ్యంలో శనివారం రాత్రి తొక్కిసలాట జరిగింది. 18 మంది మరణించి పలువురు గాయపడ్డారు. రైల్వే మాజీ మంత్రి కూడా అయిన లాలూప్రసాద్ యాదవ్ ఈఘటనపై స్పందించారు. కేంద్రంలోని బిజెపిపై మండిపడ్డారు. తొక్కిసలాట ఘటన చాలా బాధాకరం, కేంద్రప్రభుత్వం ఏర్పాట్లలో లోపాన్ని ఇది బయటపెట్టింద.ఇ ఈ సంఘటన తర్వాత రైల్వే మంత్రి రాజీనామా చేయాలి. ఇది రైల్వేపూర్తి వైఫల్యం అని విమర్శించారు. యుపిలోని ప్రయాగరాజ్‌కు పెద్దసంఖ్యలో జనవం వెళ్లడంపైనా స్పందిస్తూ కుంభమేళాకు అర్థంలేదు. ఇది అర్థరహితం అని అన్నారు.


## మృతులకు రూ.10 లక్షలచొప్పున పరిహారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** కుంభమేళాకు ప్రయాణీకులు పోటెత్తడంతో శనివారం న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 18 మంది మరణించగా అనేక మంది గాయపడ్డారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలుఇస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది. తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పగాయాలు అయినవారికి లక్ష ఇస్తామని ప్రకటించారు. మృతుల్లో బీహార్‌కు చెందిన తొమ్మిదిమంది, ఢిల్లీకి చెందిన ఎనిమిదిమంది, హర్యానాకు చెందిన ఒకరు ఉన్నారు. ప్రస్తుతం పరిస్థితిఅదుపులోఉందని అదనపు భద్రతా బలగాలను మొహరించినట్లు అధికారులు తెలిపారు.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచారం:** రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించడం బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢసానుభూతి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు అమె తన సోషల్‌మీడియా పోస్టులో పేర్కొన్నారు. యూపీ ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాద్‌సైతం విచారం వ్యక్తంచేసారు. రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ తొక్కిసలాట నేపథ్యంలో రద్దీని నివారించేందుకు నాలుగు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశామన్నారు. సంఘటన దురదృష్టకరమని భారీ సంఖ్యలో ప్రయాణీకుల రద్దీ ఒక్క సారిగా తోసుకురావడంవల్లనే ఇలా జరిగిందన్నారు.

## హిందూ సమాజం ఐక్యంగా ఉండాలి

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**కోల్‌కతా, ఫిబ్రవరి 16:** ప్రపంచంలోని వైవిధ్యాన్ని ప్రజలు ఆమోదించాల్సిన అవసరం ఉందని 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' (ఆర్‌ఎస్‌ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ఉంటుందనే సత్యాన్ని హిందూ సమాజం విశ్వసిస్తోందన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని బర్ధమాన్‌లోని సాయ్ మైదానంలో జరిగిన ఆర్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో భాగవత్ మాట్లాడుతూ మనం కేవలం హిందూ సమాజంపైనే ఎందుకు దృష్టి పెడతామని ప్రజలు తరచుగా అడుగుతారని అన్నారు. దీనికి సమాధానంగా దేశంలో బాధ్యతాయుతమైన సమాజం ఏదన్నా ఉందంటే.. అది కేవలం హిందూ సమాజమేనని తాను చెబుతానని అన్నారు. హిందూ సమాజం మరింత ఐక్యంగా ఉండాలని మోహన్ భాగవత్ పునరుద్ఘాటించారు. మంచి సమయాల్లోనూ సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని దానికి సమాజయంలోని ప్రజల మధ్య ఐక్యత అవసరమని అన్నారు. ప్రజలు దేశాన్ని పాలించిన చక్రవర్తులు, మహారాజులను గుర్తు పెట్టుకోరని.. తండ్రి వాగ్దానాన్ని నెరవేర్చడానికి 14 యేళ్ల వనవాసం చేసిన రాజును గుర్తుంచుకుంటారని అన్నారు. 200 యేళ్ల పాటు మన దేశాన్ని పాలించిన బ్రిటిషు వారు దేశ ప్రజలను విడదీయాలని చూశారన్నారు. స్థానిక ప్రజలు దేశాన్ని పరిపాలించడానికి పనికిరారని ప్రచారం చేసి, భారత దేశ చరిత్రను బ్రిటిష్ పాలకులు వక్రీకరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బర్ధమాన్‌లో ఆరెస్సెస్ సమావేశం నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరగా మొదట పశ్చిమ బెంగాల్ పోలీసులు నిరాకరించారు. తర్వాత దీనిపై కోల్‌కతా హైకోర్టుకు వెళ్లి అనుమతులు పొందారు.


## బ్రెజిల్ రియో డీజెనీరోలో బ్రిక్స్ సదస్సు




**రియోడీజెనీరో(బ్రెజిల్), ఫిబ్రవరి 16:** ఐదు దేశాల కూటమి బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ఈసారి బ్రెజిల్ లోని రియో డీజెనీరోలో జరుగుతుందని అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. జులై 6,7 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించనున్నట్లు బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వియోరా అన్నారు. బ్రిక్స్ దేశాల అభివృద్ధి సహకారం ప్రజల జీవితాలు మెరుగు పరిచేందుకు ఈ సదస్సుల్లో పలు కీలకనిర్ణయాలు తీసుకున్నారు. గత ఏడాది అక్టోబరులో రష్యాలోని కజన్ నగరం వేదిగా ఈసదస్సు జరిగింది. ప్రధానినరేంద్రమోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సహా పలువురు అధినేతలు వచ్చారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియాలోని పరిస్థితులు, ఉగ్రవాదం వంటి కీలక అంశాలపై దేశాల అధినేతలు చర్చలుజరిపారు. ఈ సమావేశంలోనే భారత్‌చైనాల సరిహద్దు వివాదంపై కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నారు. బ్రిక్స్ దేశాలు ఉమ్మడి పౌర కరెన్సీ రూపొందించడంపై దృష్టి సారించాలని పుతిన్ ఆసదస్సులో పిలుపునిచ్చారు. ప్రస్తుతం కూటమిలోని దేశాలు డిజిటల్ కరెన్సీ వాడుకునేందుకు భారత్‌తో కలిసి రష్యాపనిచేస్తుందన్నారు. ఈ ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తీవ్రంగా పరిగణిస్తూ డాలర్‌కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని చెలామణీలోకి తెస్తే ఆదేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తామని హెచ్చరించారు.

## సిఇసి, సిబిఐ నియామకాల కమిటీలో సిజెఐ ఎందుకు?

### ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ అభ్యంతరం




**భోపాల్, ఫిబ్రవరి 16:** కార్యనిర్వాహక నియామకాల ప్రక్రియలో చీఫ్‌జస్టిస్ ఆఫ్ ఇండియా భాగస్వాములయ్యే వ్యవస్థపై ఉపరాష్ట్రపతి ధనకడ్ విస్మయం వ్యక్తం చేసారు. భోపాల్‌లోని నేషనల్ జుడీషియల్ అకాడమీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మనదేశంలో ఏదైనా ప్రజాస్వామ్యంలో సిబిఐ డైరెక్టర్‌ఎంపిక వంటి కార్యనిర్వాహక నియామకాల ప్రక్రియలో చట్టప్రకారం సిజెఐ ఎలా పాల్గొంటారని, హేతుబద్ధత ఏంటి, దీనినిపునఃసమీక్షించాలి. కచ్చితంగా ఇది ప్రజాస్వామ్యంలో అమలుకాని అంశం. కార్యనిర్వాహక వ్యవస్థనియామకాల్లో సిజెఐను ఎలా భాగస్వామిచేస్తాం అని ధనకడ్ ప్రశ్నించారు. అయితే ఎంపికలో సిజెఐ ఉండటం వల్ల నియామకాలు మెరుగ్గా ఉంటాయని సీనియర్‌న్యాయవాది షోయబ్ ఆలం అన్నారు. సిజైఐ ఉండాలని అప్పుడే న్యాబద్ధంగా జరుగుతుందని న్యాయవాది మోహిత్‌మాథుర్ అన్నారు. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామక ప్యానెల్‌నుంచి సిజెఐని తప్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అంశం ఇప్పటికే సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది. సిబిఐ డైరెక్టర్ తోపాటు ఇతర నియామకాల ఎంపిక కమిటీలో సిజెఐ ఉండవద్దని సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది చెపుతూ జ్యూడిషియల్ ట్రిబ్యునళ్ల ద్వారా జరిగే నియామకాల్లో సిజెఐ ప్రమేయం ఉండవచ్చని అన్నారు. అయితే అధికశాతం సిజెఐ ఉంటేనే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

## ఇతర ప్రాజెక్టులకు మళ్లిస్తున్న ఆర్మీ ఆహారనిధులు!

**ఆర్మీ డాట్‌కామ్ సంచలన ఆరోపణలు**

**వాషింగ్టన్, ఫిబ్రవరి 16:** అమెరికా ఆర్మీ ఆహారం కోసం సైనికులనుంచి సేకరించిన నిధుల్లో అత్యధికశాతం ఇతర ప్రాజెక్టులకు మళ్లిస్తున్నట్లు ఆదేశ మిలిటరీ డాట్‌కామ్ తీవ్రస్థాయిలో విమర్శించింది. నిధుల్లో సగంకంటే తక్కువ మాత్రమే సైనికులభోజనాలకు వినియోగిస్తున్నట్లు వెల్లడించింది. వారి ఆహారంకోసం మొత్తం 225 మిలియన్ డాలర్లుసేకరించగా వాటిలో కేవలం 74 మిలియన్‌డాలర్లు మాత్రమే ఖర్చయిందని నివేదిక చూపించింది. బ్యారక్‌లలో ఉంటున్న ప్రతి సైనికుడి వేతనం నుంచి ప్రతినెలా 460 డాలర్లు కట్‌చేస్తారని, సిబ్బందికి ఆహారం అందించేందుకు ఈ నిబంధన విధించినట్లు అధికారి ఒకరు తెలిపారు. ఇందులో భాగంగా 2024లో దేశంలో పలుస్థావరాల్లోని సైనికులనుంచి 225 మిలియన్ డాలర్లు తీసుకున్నారని వాటిలో కనీసం 151 మిలియన్ డాలర్లు ఇతరప్రాజెక్టులకు మళ్లించారని మిలిటరీ డాట్‌కామ్ విశ్లేషించింది. వారినుంచి సేకరించిన వాస్తవనగదు మరింత అధికంగా ఉండే అవకాశం ఉన్నట్లు సందేహాలు వ్యక్తం చేసింది. జార్జియాలోని ఫోర్ట్ స్టీవర్ట్‌లో సైనికులనుంచి 17 మిలియన్ డాలర్లు వసూలుచేస్తే ఆ మొత్తంలో కేవలం 2.1 మిలియన్ డాలర్లు మాత్రమే ఖర్చు చేసినట్లు నివేదికలు తెలిపాయి. ఫుడ్‌కోసం కేటాయించిన నిధుల్లో సుమారు 87 శాతం ఇతర ప్రాజెక్టులకు మళ్లించినట్లు తెలిపాయి. సైనికుల ఆహారం నుంచి నిధులను దొంగిలిస్తూ సైనిక సంసిద్ధతను సాధించడం సాధ్యం కాదని రిపబ్లికన్స్ సభ్యుడు జుల్‌టోకుడ అన్నారు. సుమారు 151 మిలియన్ డాలర్లు సేకరించారని అవసరాలకు తగినట్లు మాత్రం ఆహారం అందించలేకపోయారన్నారు. సైనికులు ఆహార కొరతను ఎదుర్కొంటున్నారన్నారు. నాణ్యమైన ఆహారం అందడంలేదని అధికారులు కూడా ఫిర్యాదులు చేస్తున్నారు. ఉడికీ ఉడకని మాంసం, నాసిరకం కూరగాయలతో భోజనం పెడుతున్నట్లు తెలిపారు.

## నెపోలియన్‌తో పోల్చుకుంటూ ట్రూత్‌లో ట్రంప్ పోస్ట్!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 16:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి పాలనలో సంస్కరణల జోరును పెంచిన విషయం తెలిసిందే. నిత్యం పదులసంఖ్యలో కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేస్తున్నారు. వీటిలో అక్రమ వలసలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలు, ట్రాన్స్‌జెండర్లు, యుఎస్ సైన్యంలోపనిచేయకుండా నిషేధం, ప్రభుత్వ నియామకాలపై నిషేధం, క్యాపిటల్ హిల్ కేసుల్లో క్షమాబిక్ష, మస్క్ నేతృత్వం వహిస్తున్న డోజ్‌కు కీలకబాధ్యతలు ఇవ్వడం ఫెడరల్ వర్క్‌ఫోర్స్ తగ్గించేప్రయత్నాలు జన్మతఃవచ్చే పౌరసత్వం రద్దు వంటి అంశాలపై పలు కేసులు ఎదుర్కొంటున్నారు. యుఎస్ రాజ్యాంగానికి విరుద్ధంగా ఆయన ఈ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఇప్పటికే ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై తన సొంత మీడియా ట్రూత్‌లో ఆయన మాట్లాడుతూ తన దేశాన్ని రక్షించేవాడు ఎటువంటి చర్యలు తీసుకున్నా అది చట్టాల్ని ఉల్లంఘించినట్లు కాదని ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ చేసిన వ్యాఖ్యలను షేర్‌చేసారు. దీనితో ఆయన తన చర్యలను సమర్థించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఫ్రాన్స్‌ను నపో లియన్ పాలిస్తున్న వేళ తన నిరంకుశపాలనను సమర్థిస్తూ తరచూ ఆయన వ్యాఖ్యలుచేసారు. ట్రంప్‌నకు బద్ధవిరోధి అయిన కాలిఫోర్నియా సెనేటర్ ఆడమ్ షిఫ్ ఎక్స్‌వేదికగా స్పందిస్తూ అమెరికా అధ్యక్షుడు నిజమైన నియంతలా మాట్లాడారని అన్నారు. అంతర్జాతీయ కార్యక్రమాలకు యుఎస్‌ఎయిడ సంస్థ అందిస్తున్న నిధులను కూడా నిలిపి వేస్తున్నట్లు ట్రంప్ సర్కారు ప్రకటించింది. ఈ ఆదేశాలపై ఫెడరల్ జడ్జి అమీర్ ఆలీ తాజాగా తాత్కాలిక స్టే ఉత్తర్వులు ఇచ్చారు. తన ఉత్త ర్వులు అమలుచేస్తున్నదీ లేనిదీ కూడా ఐదురోజుల్లో తెలపాలని ట్రంప్ సర్కారును ఆదేశించారు.

## ఆర్జేడి ఎమ్మెల్యే సోదరులు కిడ్నాప్ చేసి కొట్టారని జెడియునేత ఫిర్యాదు



**పాట్నా, ఫిబ్రవరి 16:** ఆర్జేడి ఎమ్మెల్యే ఆతడి సోదరులు తనను కిడ్నాప్‌చేసి కొట్టారని, బలవంతంగా మూత్రం తాగించారని జెడియునేత ఆరోపించారు. అంతేకాకుండా ఆయన ఇదే అంశాన్ని వివరిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీనితో ఆర్జేడి ఎమ్మెల్యేపై కేసు నమోదుచేసారు. అయితే ఈ ఆరోపణలను ఆయన ఖండించారు. బీహార్‌లోని పూర్ణియా జిల్లాలో ఈసంఘటన జరిగింది. అధికార జెడియుకు చెందిన బైసీబ్లాక్ ఉపాధ్యక్షుడు మహ్మద్ రెహాన్ ఫజల్, ఆర్జేడికి చెందిన బైసి ఎమ్మెల్యే సయ్యద్ రుక్నుదీన్ అహ్మద్‌లపై పలు ఆరోపణలుచేసారు. దళిత మహిళకు చెందిన భూవివాదంలో తనను కిడ్నాప్‌చేసినట్లు తెలిపారు. తనను బైక్‌పై ఎక్కించుకుని ఎమ్మెల్యే నివాసానికి తీసుకెళ్లి రాడ్లు కర్రలతో దారుణంగా కొట్టారని తాగేందుకు నీళ్లు అడిగితే బలవంతంగా మూత్రం తాగించారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదుచేసారు. తీవ్రంగా గాయపడిన జెడియు నేత మహ్మద్ రెహాన్‌ఫజల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తుచేసారు. సేకరించిన ఆధారాల మేరకు ఆర్జేడీ ఎమ్మెల్యే సయ్యద్ రుక్నుద్దీన్ ఆతడి ఐదుగురు సోదరులపై పలు సెక్షన్లకింద పూర్ణియా పోలీసులు కేసు నమోదు చేసారు. ఆర్జేడి ఎమ్మెల్యే అరెస్టుకోసం వారంట్‌జారీచేస్తామని ఎస్పీ చెప్పారు. జెడియు నేత మహ్మద్ రెహాన్ ఫజల్ ఆరోపణలను ఆర్జేడి సయ్యద్ రుక్నుద్దీన్ తోసిపుచ్చారు. ఈ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితం, నిరాధారమైనవని అన్నారు. తానుకూడా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసానని చెప్పారు. మజ్లిస్ పార్టీ నుంచి 2022లో ఆయన ఆర్జేడిలో చేరారు.

## అమెరికా మద్దతులేకుంటే మనుగడ కష్టమే..

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ




**క్యీవ్, ఫిబ్రవరి 16:** అమెరికా మద్దతు లేకుండా రష్యాదాడులను ఢీకొనడం ఉక్రెయిన్‌కు కష్టమేనని అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. అమెరికా రష్యా అధ్యక్షుల మధ్య ఇటీవలచోటుచేసుకున్న ఫోన్ సంభాషణ నేపథ్యంలో ఒక అంతర్జాతీయ వార్తాసంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో మాట్లాడుతూ అమెరికా మద్దతులేకుండా ఉక్రెయిన్‌మనుగడ చాలాకష్టం అసాధ్యం కూడా. వారి మద్దతు లేకుండా మేంజీవించే అవకాశాలు కూడా చాలా తక్కువ అని ఆయన అన్నారు. యుద్ధాన్ని ముగించాలని పుతిన్ కోరుకోవడం లేదన్నారు. విరామసమయంలో మరింతసిద్ధం కావడం, సైనిక బలగాల శిక్షణ, రష్యాపై విధించిన కొన్ని ఆంక్షలను తొలగింపచేసుకోవడంకోసం పలు ఒప్పందాలుచేసుకోవాలని ఆయన భావిస్తున్నట్లు చెప్పారు. మ్యూనిచ్‌లో జరిగిన భద్రతా సదస్సుల్లోమాట్లాడిన జెలెన్‌స్కీ ఐరోపాగురించి కీలక వ్యాఖ్యలుచేసారు. రష్యాతో ఐరోపాకు ప్రమాదం పొంచి ఉందని, ఐరోపా ఇప్పటికైనా మేలుకొని సొంతంగా సైన్యం సిద్ధంచేసుకోవాలనిసూచించారు. గతంలోలా ఐరోపాకు అమెరికా అండగా నిలవదన్న ఆయన త్వరలో ఐరోపాపై రష్యా దాడిచేసే అవకాశం ఉందన్నారు. మరోవైపు రష్యాతోట్రంప్ జరుపుతున్న చర్చల్లో ఉక్రెయిన్ భాగస్వామ్యం లేకపోవడంపై జెలెన్‌స్కీ అసంతృప్తి వ్యక్తంచేసారు. యుద్ధం ముగింపుకోసం తీవ్రప్రయత్నాలు చేస్తున్న డొనాల్డ్‌ట్రంప్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీలతో వేరువేరుగా సంప్రదింపులు జరిపారు. పుతిన్‌తో దాదాపు గంటన్నరపాటు చర్చలు జరిపినట్లు స్వయంగా తెలిపారు. నాటోలో ఉక్రెయిన్ చేరిక ఆచరణాత్మక సాధ్యం కాదని భావిస్తున్నట్లు చెప్పిన ట్రంప్ గతంలో కోల్పోయిన భూభాగాన్ని తిరిగిపొందే అవకాశం కూడా ఉక్రెయిన్‌కు లేదన్నారు.

## బాణాసంచా కర్మాగారంలో పేలుడు: ఇద్దరు మృతి



**ముంబై, ఫిబ్రవరి 16:** బాణసంచా కర్మాగారంలో పేలుడు జరిగి భవనం కూలిపోయింది. ఈ సంఘటనలో ఇద్దరు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసుకువచ్చేందుకు సహాయక చర్యలు చేపట్టారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఆదివారం కొత్వాల్‌బుడిలోని ఓ బాణసంచా కర్మాగారంలో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి అక్కడి బిల్డింగ్ కూలిపోయింది. శిథిలా కింద కొందరు చిక్కుకున్నారు. భయాందోళన చెందిన కార్మికులు అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. కాగా, ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా, మరికొందరు గాయపడ్డారు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## భారత్‌లో ఓటింగ్ పెంపునకు అమెరికా నిధులు

### 21 మిలియన్ డాలర్లు నిలిపివేసిన డోజ్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 16:** అమెరికా ప్రభుత్వ వ్యవస్థలో వృథా వ్యయం కట్టడే లక్ష్యంగా రూపొందించిన డోజ్ (డిఒజిఈ) విభాగం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా వివిధ దేశాలకు అమెరికా అందించే నిధులకు కోత విధిస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లో జరిగే ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్లను రద్దు చేసినట్లు పేర్కొంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డోజ్) ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. డోజ్ విభాగం తాజా నిర్ణయంపై బిజెపి నేత అమిత్ మాలవీయ స్పందించారు. 'ఓటర్ల సంఖ్య పెంచేందుకు 21 మిలియన్ డాలర్లా? ఇది భారతదేశ ఎన్నికల ప్రక్రియలో ప్రత్యేక భాగంకాదు. దీని నుంచి ఎవరు లాభపడుతున్నారు? అధికార పార్టీ మాత్రం కాదు' అని మాలవీయ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

**బంగ్లాదేశ్‌కు 29 మిలియన్ డాలర్లు:** బంగ్లాదేశ్‌లో రాజకీయ స్థిరత్వాన్ని మెరుగుపరిచేందుకు అందిస్తున్న 29 మిలియన్ డాలర్లకు కూడా డోజ్ కోత విధించింది. ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజీనామా తర్వాత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఇక నేపాల్, కంబోడియా, ఆసియా వంటి పలు దేశాలకు కూడా వివిధ రూపాల్లో అమెరికా అందించే సాయాన్ని నిలిపివేశారు.

17-2Pg6exHMNWJQE.qxd:17-2Pg6exHMNWJQE.qxd 01/01/01 9:18 AM Page 1



# సామాన్యభక్తులకు రెండు క్యూలైన్లు ఏర్పాటు

## హోంశాఖ మంత్రి వంగల పూడి అనిత



ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాయలంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అనిత

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో సామాన్యభక్తులకు రెండుక్యూలైన్లలో సుదర్శనం కల్పించుటకు చర్యలు తీసుకున్నామని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగల పూడి అనిత అన్నారు. ఆది వారం హోంశాఖ మంత్రి ఆలయంలో సమగ్రంగా పరిశీలించారు.మార్పులు చేర్పులను పరిశీలిం చారు.ఈ శివరాత్రికి గతంలో ఒకే క్యూలైన్లో సామాన్యభక్తులకు అనుమతించే వారని ఈ సారి ఆ విధానాలకు స్వస్తి చెప్పామని మంత్రి అనిత ప్రకటించారు.గతం కన్నా భిన్నంగా కూటమి పాలనలో ధార్మిక కార్యక్రమాలు నిర్వహించుటకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించా రన్నారు. అందుకే తాము అన్ని శివాలయాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అనిత వివరించారు. శ్రీకాళహస్తిలో జరిగే ప్రధాన ఉత్సవాలు 5 రోజులలో వచ్చిన భక్తుల భద్రతకు పెద్ద పీట వేస్తున్నామని మంత్రి వివరించారు. వచ్చిన భక్తుల వాహనాలను పార్కింగ్‌కు 11 పాయింట్లు ఏర్పాటు చేసామన్నారు. అన్ని కూడా 700 మీటర్ల లోపలే ఉండేటట్లు వివరించారు. అలాగే భద్రత దృష్ట్యా అంబులెన్సులు అందులో ఆక్సిజన్, వైద్యసిబ్బందిని నియ మిస్తున్నట్లు మంత్రి వివరించారు. మూడు డ్రోన్లను ఏర్పాటు చేసుకున్నామన్నారు. 450 సిసి కెమెరాలు పార్కింగ్‌ల వద్ద పోలీసులు,విచారణ కేంద్రాలు, సమాచార కేంద్రాలు ఏ ర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. భక్తులకు సుదర్శనంతో పాటు సత్వర దర్శనానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు మంత్రి అనిత వివరించారు. రాత్రి 2 గంటల నుంచి రెండవ రోజు కార్యక్ర మాలు పూర్తి అయ్యే వరకు దర్శనాలకు అనుమతిస్తామన్నారు. గతం లో సామాన్య భక్తులకు ఒకే క్యూలైన్ ఏర్పాటు చేసేవారన్నారు. సుమారు 50వేల కుపైగా సామాన్యభక్తులు వస్తున్నట్లు ఆలయ రికార్డులను బట్టి తెలుస్తుం దన్నారు.కాబట్టి రూ.50ల టిక్కె ట్లును రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.రెండు లైన్లలో సామాన్య భక్తుల్ని అను మతిస్తామన్నారు. ఇక రూ.200ల టిక్కెట్లును రూ.250 టిక్కెట్లుగా మార్చా మన్నారు.

మిగిలిన టిక్కెట్లు యథాతథంగా ఉంటాయని మంత్రి అనిత వివరించారు. ఉత్స వాలు జరిగే 13రోజులు భక్తులకు ఉచిత లడ్డు, మహిళలకు జాకెట్,పసుపు కుంకుమ అందిం చుటకు నిర్ణయించినట్లు మంత్రి వివరించారు. చిన్నపిల్లలకు జియోట్యాగ్ ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ విలేకరుల సమావే శంలోశాసనసభ్యుడు బొజ్జల వెంకటసు ధీర్‌రెడ్డి, ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి, ఎఎస్‌పి రవి మనోహా రాచారి, ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, డియ స్‌పి నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నవ వధువుకు కట్నం వేధింపులు..

# 5 కోట్లు ఇచ్చినా తప్పని తిప్పలు


**విజయవాడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో కట్నం కోసం నవ వధువుకు వేధింపుల గురిచేస్తున్న ఘటన బయటపడింది. రూ.5 కోట్లు ఇచ్చినా. పెళ్లైన రెండు రోజులకే కట్నం వేధింపులు మొదలయ్యాయి. వేధింపులు తాళలేని వధువు భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. భర్త, మామపై ఐపీసీ సెక్షన్ 498ఎ వరకట్న నిషేద చట్టం సెక్షన్ 3,4 ల కింది కేసు నమోదు చేసి పోలీసులు కోర్టుకు హాజరుపరిచారు. తండ్రీ కొడుకులకు 14 రోజుల డిమాండ్ విధించి నెల్లూరు సెంట్రల్ జైలుకు పంపించారు. ఈ కేసును గమనిస్తే చెరుకూరి లక్ష్మణరావు విజయవాడ ఆర్టీసీలో కంట్రోలర్‌గా పనిచేస్తున్నారు. ఆయన కుమారుడు హేమంత్ అజయ్ అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. కర్ణాటక రాయచూర్‌లోని ఏక్లాస్పూర్ చౌదరీస్ కాలనీలో ఉండే వెలిసేటి ప్రసన్నకుమార్ చౌదరి పెద్ద ఆసామి ఆయన కుమార్తె లక్ష్మి కీర్తన చౌద రికి అజయ్‌తో పెళ్లి నిశ్చయించారు. కూతురు సుఖపడుతుందని వివాహానికి ముందు నగదు, స్థిరాస్థులు, బంగారం వెండి మొత్తం కలిపి సుమారు రూ.5 కోట్లు కట్నంగా ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ నెల 7న రాయచూర్‌లో కీర్తన, అజయ్ పెళ్లి ఘనంగా జరిగింది. ఈ నెల 9 న నిడమానూరులో ని ఓ ఫంక్షన్ హాల్లో రిసెప్షన్ కూడా ఘనంగా జరిగింది. వివాహం జరిగిన రెండు రోజులకు లక్ష్మి కీర్తన చౌదరికి కట్నం వేధింపులు మొదలయ్యాయి. మరో రూ.50 లక్షలు తేవాలని అజయ్, లక్ష్మణరావు ఆమె వత్తిడి తెచ్చారు. కట్నం కోసం నవ వధువును తండ్రి, కొడుకులు బంధించారు. ఆమె తప్పించుకుని భవానీపురం పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసింది.ఈ ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపిన పోలీసులు నిందితు లపై. ఐపీసీ సెక్షన్ 498ఎ , వరకట్న నిషేధ చట్టం సెక్షన్లు 3,4 కింద కేసు నమోదు చేశారు. తండ్రి కొడుకులను కోర్టుకు హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించింది.



రైల్వే తెలుగు మీడియం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** రాయలసీమకే తలమానికమైన దక్షిణ మధ్య రైల్వే తెలుగు మీడియం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఆనందోత్సహాలు,భావోద్వేగాల మధ్య జరిగింది. సా ధనిక రైల్వే తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో 1983-84విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు,నాలుగు దశాబ్దాలకు తమ అలనాటి బాల్య మిత్రులను కలుసుకొని అలనాటి తమ తీపి,మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి,తమ ఉన్నతికి పాఠశాల ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం వందశాతం ఉండేదని విద్యార్థుల హర్షద్వానాల మధ్య వెల్లడించారు. అయిన చెదరని బెదరని చెలిమే తమది..చెరగని తరగని స్నేహం తమది..జీవితమంతా విడదీయలేని వాడని వీడని బంధం తమది అంటూ ఆటపాటల్లో పోటీలే మరిచిపోయి చక్కగా ఒక్కటిగా తిరగలేదా అంటూ తమ ఉన్నతికి మూలకారణమైన తెలుగు మీడియం ఉన్నత పాఠశా లను కాలక్రమేణా రైల్వే యాజమాన్యం వ్యవస్థలో మార్పుల ప్రభావంతో 2021ఏప్రిల్ 30నుంచి మూసివేయడం పట్ల పలువురు విద్యార్థులు బరువెక్కిన వేదనాభరిత హృదయంతో భావోద్వేగానికి లోనుకావడం చూప రులను కంటతడి పెట్టించింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహక కమిటీ సభ్యులు డాక్టర్ జి.ఏ ఖాదీర్ జానీ,రాజశేఖర్, శ్రీనివాసరెడ్డి, సయ్యద్, బబ్లూ,కుమార కోటప్ప ,ఖాదర్ వలీ,నౌషాద్, జఫ్రూల్లా ఖాన్‌లతో పాటు దేశ విదేశాలలో నివసిస్తున్న తమ సహవిద్యార్థు లను కలుసుకుని ఆనందోత్స హాలతో గడిపారు. బతుకు తెరువుకై వెళ్తున్నాం మళ్లి ఎప్పుడో..ఎక్కడో. కలుసుకుందా మంటూ టాటా చెప్పుకుంటూ కార్యక్రమాన్ని ముగించారు.





ఐఐటి వేదికపై మాట్లాడిన వక్తలతో ప్రొఫెసర్ సత్యనారాయణ

# ఐఐటిలో సింపనీస్ ఆఫ్ సెరెండిపిటీ కార్యక్రమం

## హాజరైన పలువురు ప్రొఫెసర్లు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిసన టెడ్ మరియు ఈవెంట్, సింపనీస్ ఆఫ్ సెరెండిపిటీని నిర్వహిం చారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి ప్రొపెసర్ సత్యనారాయణ ప్రారంభో పన్యాసంతో ప్రారంభమైంది. అనిశ్చితిని స్వీకరించే శక్తిని నొక్కిచెప్పడం ద్వారా ఈరోజుకోసం టోన్‌సెట్ చేశారు. ప్రముఖ వక్తలలో డాక్టర మారల్ యూజర్లు, ఇరాన్ జన్మించిన మోటార్‌బైకింగ్ ప్రపంచ రికార్డు హోల్డర్. ఆమె వేదికపైకి తన చైతన్యవంతమైన ఉనికిని తెచ్చిపెట్టింది. ప్యాషన్ డిజైనర్, ఆర్టిస్ట్, మార్కెటింగ్ ప్రొపెషనల్ మరియు మహిళల హక్కుల న్యాయవాది. ఆము మోటార్ సైకిల్‌లో ఆమె అసమానమైన వియాలుసాధించినందుకు 'క్వీన్ ఆఫ్ సూపర్‌బైక్స్ ఆఫ్ ఇండియా' బిరుదును పొందింది. మైండ్‌పై పట్టు సాధించడమే అతిపెద్ద సవాలని ఆమె నొక్కి చెప్పారు. బైకింగ్‌ను ఆమె ధ్యానం యొక్క రూపంగా అభివర్ణించారు.మరియు ఒకరి కలలను మార్గదర్శక కాంతిగా అనుసరించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఆమె ఆ కలల యొక్క తిరుగులేని అన్వేషణను ప్రొత్స హించింది. డాక్టర్ ధృవ్ ఛౌహాన్ పిజిషియన్ మరియు ఇండియన మెడికల్ అసోసియేషన్ కోఆర్డినేటర్ కూడా కీలక వక్తగా ఉన్నారు. వైద్యులకోసం సంస్కరణలను ప్రోత్సహించడంలో చురుగ్గా పాల్గొన్నాడు. ఆయన శక్తివంతమైన ఆయుధంగా మానవ మనస్సు గురించి మాట్లాడుతూ తన జీవిత అనుభవాల నుంచి అంతర్దృష్టులను పంచుకుంటూ మగ మానసిక ఆరోగ్యం యొక్క సహజశాంతి స్థితి మరియు మానవత్వం సృష్టించిన గందరగోళం మధ్య వ్యత్యాసాన్ని ప్రతిబింబించాడు. ఈఎస్‌డిఎస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు పీయూష్ సోమాని మొదటి తరం వ్యవస్థాపకుడిగా తన ప్రయాణం నుంచి అంతరదృష్టులను పంచుకున్నారు. ఇంగ్లీష్‌వేల్ సర్ అని పిలవబడే మిస్టర్ శివ్‌వాట్స్ కూడా ఫీచర్ చేసిన వక్తలలో ఉన్నారు. సివిల్ సర్వెంట్‌గా మారిన మాజీ డెంటిస్ట్ డాకర్టర్ తనూజైన్ వేదికను అలంకరించారు. కార్యక్ర మానికి తిరుపతిలోని ఐఐటి విద్యార్థులు, వివిధ కళాశాలల నుంచి హాజరైన విద్యార్థులు, ప్రజాప్ర తినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్ఫూర్తి దాయకమైన చర్చలు అర్థవంతమైన చర్యలకు దారితీశాయి.



మంత్రి లోకేష్,ప్రభాస్‌లకు ఆహ్వాన పత్రికలు అందిస్తున్న ఎంఎల్ఎ బొజ్జల సుధీర్‌రెడ్డి

# శివయ్య ఉత్సవాల్లో భాగస్వాములు కండి: ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి చరిత్రలో లేని విధంగా ఈ ఏడాది స్వామి అమ్మవార్లకు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రియే పట్టు వస్త్రాలను అందించుటకు రావటం ప్రాధాన్యత సంతరించుకకుంది. ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రంలో రెండు సార్లు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఒక సారి ఉన్నారు.అంతేకాక ఆయన సొంత జిల్లా. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న శ్రీకాళహస్తీశ్వరుడు వెలసిన దివ్యక్షేత్రం.1999 నుంచి శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలను అందించే సంప్రదాయాన్ని అప్పటి మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రవేశ పెట్టారు. ఆయన తనయుడు సాక్షాత్తు ముఖ్యమంత్రిచే అందించే ప్రయత్నంలో విజయం సాధించారని చెప్ప వచ్చు.ఈ నెల 25న సాయంత్రం 4.30గంటలకు అందిస్తారని చెబుతున్నారు.


**లోకేష్, ప్రభాస్‌లకు ఆహ్వానం:**

యువ నాయకుడు సాంకేతిక శాఖ మంత్రి నారాలోకేష్ నెల్లూరుజిల్లా పర్యటనకు వచ్చిన పుడు ఆయనకు రేణిగుంట విమానాశ్రయంల ఆహ్వానం అందించారు.అలాగే సుధీర్‌రెడ్డి స్నేహితుడు, శ్రీకాళహస్తిలో వ్యాపార సంబంధాలున్న సినీ నటులు యువతరం హీరో ప్రభాస్‌ను ఆహ్వానించారు.

## మంగంపేట బరైటీస్ ఖనిజం బల్క్ టెండర్లతో

# రాష్ట్ర ఖజానాకు రూ.967కోట్ల ఆదాయం

## ఎ.బి గ్రేడ్ టెండర్లు తెరిస్తే మరో 1300కోట్లు



**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా కనీసం 5వేల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకొని అందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో 20శాతం నిధులు ఒక్క బరైటీస్ బల్క్ టెండర్లలోనే ఆదాయం లభించింది. ఉమ్మడి కడప జిల్లా ఓబుళవారి పల్లె మండలంలో ఏపీఎండీసీకి బరైటీస్ ఆదాయమే ప్రధాన వనరు. గత నెలాఖరున ఏపీఎండీసీ మంగంపేట ప్రాజెక్టులో కోటి మెట్రిక్ టన్నులు పైబడి నిల్వ ఉన్న లో గ్రేడ్(సీ+, డీ+, డబ్ల్యూ)లో ఖనిజానికి బల్క్ టెండర్లు నిర్వహించింది. ఈ టెండర్లలో ఎంప్రెడా, జింటెక్స్ కంపెనీలు పోటీ పడ్డాయి. అయితే ప్రతి ఏటా టెండర్లో ఖనిజం ఆర్డర్ దక్కించుకునే సంస్థలు 120కోట్లు ప్రతి సంవత్సరం ఎక్స్‌మైన్ ట్యాక్స్ కట్టాలని నిబంధన పెట్టారు. అంతేకాకుండా 24కోట్లు ఫెర్‌పార్మెన్స్ సెక్యూరిటి డిపాజిట్‌ను కూడ చెల్లించేలా శరతు పెట్టారు. దీంతో ఎంప్రెడా సంస్థ 60లక్షల టన్నుల బల్క్ టెండర్‌ను కైవసం చేసుకుంది. టన్ను 1198 రూపాయలు చొప్పున కొనుగోలు చేసేందుకు టెండర్‌లో కోడ్ చేసింది. దీంతో ఎంప్రెడాకే బరైటీస్ లో గ్రేడ్ బరైటీస్ ఖనిజం టెండర్ దక్కింది. ఒక మెట్రిక్ టన్ను 1198రూపాయలతో పాటు వివిధ ట్యాక్సులు సినరేజ్ చార్జీ, సీజీఎస్టీ, ఎస్‌జీఎస్టీ ఇతర ట్యాక్స్ లతో కలిపి మెట్రిక్ టన్ను 1612రూపాయలు చెల్లించాల్సి వస్తుంది. దీంతో 60లక్షల మెట్రిక్ టన్నుల లో గ్రేడ్ ఖనిజం బల్క్ టెండర్లు అయిదేళ్లలో విక్రయించేందుకు ఏపీఎండీసీ పిలిచిన టెండర్ల ద్వారా 967కోట్ల ఆదాయం ఏపీఎండీసీకి లభించనుందని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఎంప్రెడా సంస్థ ఏపీఎండీసీ నిబంధన మేరకు 120కోట్లు చెల్లించి అగ్రిమెంట్ కూడ కుదర్చుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా మంచి రోజు కావడంతో శనివారం నుంచే బల్క్ టెండర్లలలో భాగంగా లో గ్రేడ్ ఖనిజం తరలింపు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇకపోతే ఏపీఎండీసీ మరో 26లక్షల హై గ్రేడ్ బరైటీస్ ఖనిజం టెండర్లను కూడ తెరవాల్సి ఉంది. టెండర్ల ప్రక్రియ పూర్తి అయినా కోర్టు ఆదేశాలతో ఇంకా టెండర్ ఓపన్ చేయునట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఖజానాకి ఈ ఖనిజం ద్వారా 1300కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఈ నెలా ఖరులోగా హై గ్రేడ్ ఖనిజం టెండర్లు ఓపెన్ చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# పసిప్రాయంలో ప్రసవిస్తూ.. పైలోకాలకు!

## పలమనేరులో అమానుషం..

**పలమనేరు,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** ఓ మైనర్ బాలిక పసిప్రాయంలో ప్రసవిస్తూ..పైలోకాలకు పోయిన అమానుష సంఘటన పలమనేరు రూరల్ మండలంలో చోటుచేసుకుంది.ఈ బాలిక గుట్టుచప్పుడు కాకుండా 9 నెలల గర్భాన్ని మోసింది. ఈ సంఘటన చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం,పలమనేరు రూరల్ మండలం టి.వడ్డూరు గ్రామంలో చోటు చేసుకుంది. పలమనేరు సిఐ నరసింహరాజు కథనం మేరకు టి.వడ్డూరు గ్రామానికి చెందిన ఓ బాలిక (15)పెంగరగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది.ఈ నేపథ్యంలో బాలిక గతవారం రోజుల క్రితం బంగారుపాళ్యం మండలం గుంతూరు గ్రామంలోని తన సోదరి ఇంటికి వెళ్లింది.అయితే శనివారం బాలిక మూర్ఛవచ్చి పడిపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడి వైద్యులు బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా బాలిక 9నెలల గర్భిణీ అని పురిటినొప్పులు వస్తున్నాయని, బాలిక పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శనివారం రాత్రి బాలిక చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ మగబిడ్డకు జన్మనిచ్చి కోమాలోకి వెళ్లగా పుట్టిన బిడ్డ పరిస్థితి కూడా విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు.చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కోమాలో ఉన్న బాలిక ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లు సిఐ తెలిపారు. దీనిపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఆయన పేర్కొన్నారు.

# పూలే దంపతుల ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

## హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, మంత్రి నారాయణ



ఆదివారం నెల్లూరులో జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాన్ని ఆవిష్కరించిన హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రే, మంత్రి నారాయణ

**నెల్లూరు,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం:** జ్యోతి రావుపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని హర్యాన గవర్నర్ దత్తాత్రేయ, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణలు పేర్కొ న్నారు. హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయతో కలిసి మహాత్మ జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహానికి ఆవిష్కరించిన మంత్రి నారాయణ. బండారు ఈశ్వరమ్మ పొదుపు గ్రూపు వారి సౌజన్యంతో జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని పుప్పల వీదిలోని సత్రం బడి(యడ్లపల్లి వెంకటేశ్వర్లు నగర పాలక ఉన్నత పాఠశాల) ఆవరణలో ఏర్పాటు చేసిన పూలే దంపతుల విగ్రహాలను హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర పురపాలక శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దులన అజీజ్, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆర్డీఓ అనూష, భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, బీసీ సంఘ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు పొదుపు గ్రూపు సభ్యులు పాఠశాల విద్యార్థులు వారికి ఘన స్వాగతం పలికి గరవ్నర్ దత్తాత్రేయను, మంత్రి నారాయణను సత్క రించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి సారిగా మహిళలు చదువుకోవాలని సంకల్పించిన ఆదర్శమూర్తులు పూలే దంపతులు అని అన్నారు. పూలే దంపతుల విగ్రహాలను మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సమానత్వానికి పూలే దంపతులు ఎనలేని కృషి చేశారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నది ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తుందన్నారు. గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ పూలే దంపతుల విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశానికి ఎనలేని సేవలందించి ఆదర్శంగా నిలిచిన మహాత్మ పూలే రావు సావిత్రిబాయి పూలే దంపతులు అని అన్నారు. దేశ ప్రజల ఐక్యమత్యంతో సామాజిక న్యాయం సాధ్యమన్నారు.

# వేదోక్తంగా దుర్గమ్మ ఆలయంలో సంకటహర చతుర్థి

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** దుర్గమ్మ వారి ఆలయంలో ఆదివారం సంకటహర చతుర్థి హోమం వేదోక్తంగా నిర్వహించారు. గణేశునికి పంచద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి దూప



గణేశునికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకస్వాములు

దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన సులోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక స్తోత్ర పారాయణలను నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకురాలు శైలజ తో పాటు పలు ప్రాంతాలకు చెందిన మహిళా భక్త బృందాలు పాల్గొని శ్రీ లలితా సహస్ర నామం, ఖడ్గమాల, తదితర శ్రీ అమ్మవారి స్తోత్రాలను భక్తితత్పరతతో పారాయణ చేశారు.

# హెల్త్ కార్డుపై వైద్య సేవలు ఎక్కడ?

## జెఎసి నేతలు కెవి.శివారెడ్డి, ఎ.విద్యాసాగర్




ఆదివారం ఆంధ్రప్రదేశ్ ల్యాబ్ టెక్నీషియన్స్ రాష్ట్ర సమావేశంలో జేఏసీ నేత కేవీ శివారెడ్డి

**విజయవాడ.ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులు, ఉపాధ్యాయ, పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలకై నిర్దేశింపబడిన హెల్త్ కార్డులు నిరర్థకంగా ఉన్నాయని జేఏసీ చైర్మన్ ఏపీ ఎన్జీజిఓ అసోసియేషన్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు కేవీ శివారెడ్డి తెలిపారు. విజయవాడ గాంధీనగర్లోని ఎన్జీ జిఓ హోమ్‌లో ఆదివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ ల్యాబ్ టెక్నీషియన్స్ రాష్ట్ర సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శివారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉన్నాయని గత ప్రభుత్వంలో ఉద్యోగులు సంబంధించిన ప్రతి విషయం పెండింగ్‌లో ఉన్నదని, కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఎన్జీజీవో రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి ఏ. విద్యాసాగర్ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్స్ జీవితకాలంలో ఒక్క ప్రమోషన్ కూడా నోచుకోలేదని కనీసం ఒక ప్రమోషన్ వచ్చేటట్లు ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయవలసినదని దీనిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం చేసేటట్లు ఎన్జీవో సంఘం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే 100 గ్రాఫ్ కి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. వేతన సవరణ కమిటీ ఏర్పాటు, పెండింగ్ లో ఉన్న డీఏ ల విడుదల, జిపిఎఫ్ సరెండర్ లీవ్ మరియు ఎపిజిఎల్ఐ బకాయిల చెల్లింపు వంటి అంశాలపై ఉద్యోగులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం దృష్టి సారించి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. లాప్ టెక్నీషియన్స్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు వేణు ప్రధాన కార్యదర్శి ఎంఎస్ మూర్తి ల్యాబ్ టెక్నీషియన్స్ మరియు కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ సంబంధించిన వివిధ సమస్యలను ఎన్జి జీవో జేఏసీ రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్జీజీవో సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు దస్తగిరి రెడ్డి, జగదీశ్వరరావు, రంగారావు, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నాయకులు ఘంటా కిషోర్,శ్రీధర్‌బాబు, కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు అజయ్ కుమార్ ఫార్మసీ టెక్నీషియన్ అసోసియేషన్ నాయకులు శ్రీ రత్నాకర్ రాష్ట్రంలో 26జిల్లాలనుంచి రెగ్యులర్ ల్యాబ్ టెక్నీషియన్స్,కాంట్రాక్ట్‌ల్యాబ్ టెక్నీషియన్స్, ఔట్సోర్సింగ్‌ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

# హరీశ్‌రావు పిఎ వంశీకృష్ణ అరెస్ట్

**హైదరాబాద్ (పంజగుట్ట), ఫిబ్రవరి 16, ప్రభాత వార్త:** రాష్ట్ర రాజకీయాల్లో సంచ లనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పిఎ వంశీకృష్ణతోపాటు ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేయడంతోపాటు బెదరింపులకు పాల్పడిన ఆరోపణలతో వంశీకృష్ణతో పాటు సంతోష్‌కుమార్, పరశురాములును అదుపులోకి తీసుకున్నారు. చక్రధర్‌కు బెదరింపు కాల్స్, మెసేజ్‌లు చేస్తూ డబ్బులు వసూలుచేశారని ముగ్గురు నిందితులపై ఆరోపణలు ఉన్నాయి. కేసులో ఏ1గా హరీశ్ రావు,ఏ2గా రాధాకృష్ణన్‌రావుఉన్నారు. సిద్దిపేట జిల్లాలో చక్రధర్‌గౌడ్ ఎలాం టి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా వంశీకృష్ణ, సంతోషకుమార్, పరశురాములు కలిసి ఓరైతు గుర్తింపు కార్డులతో సిమ్ కార్డు కొనుగోలు చేసి బెదరింపులకు గురిచేస్తున్నారని ఆరోపణలున్నాయి. ఆరోగ్యశాఖ మంత్రిగా హరీశ్ రావు ఉన్నప్పుడు ఆయన పేషీలో వంశీకృష్ణ పనిచేశారు.

# లైంగిక నేరాల నియంత్రణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు: డిజిపి హరీష్‌కుమార్ గుప్తా




**విజయవాడ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలు చిన్నారులు, వృద్దులపై జరిగే లైంగిక నేరాల నియంత్రణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటుచేస్తున్నట్లు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రకటించారు. నేరగాళ్ల నుంచి ఎలాంటి ముప్పు ఎదురైనా వెంటనే ఘటనా స్థలానికి చేరుకునేలా సత్వర స్పందన దళాలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఆయా నేరాల నియంత్రణకు సంబంధించి పోలీసు చేపడుతున్న చర్యలు కార్యాచరణపై ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.అన్నమయ్య జిల్లాలో యువతిపై యాసిడ్ దాడి, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇటీవల హేయమైన నేరాలకు పాల్పడ్డవారికి జీవితఖైదు లేదా మరణశిక్ష విధించేలా పోలీ సు శాఖ పరంగా అన్ని చర్యలూ తీసుకుం టున్నా మన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీ సుల సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబర్లు 100 లేదా 112కు కాల్‌చేయండి, పోలీసులు నిమిషాల్లో మీ వద్దకొచ్చి కాపాడతారు. నేరం జరిగే అవకాశముందని భావిస్తే ఎవరైనా పోలీసులకు ఫిర్యాదు చేయొచ్చునన్నారు. ఇటీవల రాష్ట్రంలో హేయమైన నేరాలకు పాల్పడినవారిని గమనిస్తే 20-75 ఏళ్ల వయసు వారున్నారు.

17-2P□g7exHMNWJQE.qxd:17-2P□g7exHMNWJQE.qxd 01/01/01 9:39 AM Page 1



## రైల్వే ప్రమాదఘటన మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

### దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో సుమారు 18 మంది మృతి చెందడం పట్ల దేవాదాయ, ధర్మాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన ఆమె వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాద ఘటనలో మరణించిన వారి కుటుంబీకులను, గాయడ్డవారిని కేంద్ర ప్రభుత్వంతోపాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది.

## కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతుంటే ఏం చేస్తున్నారు?

### సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌ను ప్రశ్నించిన మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 16:** తెలంగాణ నీటి ప్రయోజనాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గండి కొడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుండటం దుర్మార్గమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు విమర్శించారు. కృష్ణా జలాలను ఏపీ అడ్డూ అదుపూ లేకుండా తరలించుకుపోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని నిలదీశారు. ఈ వాటర్ ఇయర్ లోనే 646 టీఎంసీలు తరలిస్తే ఎందుకు నోరు మెదపడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్‌కు పట్టవా అని నిలదీశారు. సాగర్ ఆనకట్ట కేంద్ర బలగాల ఆధీనంలో ఉందని.. వారి పర్యవేక్షణలో మాత్రమే నీటిని విడుదల చేసుకోవాల్సి ఉన్నప్పటికీ ఏపీ మాత్రం ఇష్టారాజ్యంగా నీటిని తరలిస్తున్నదని విమర్శించారు. తెలంగాణ తాగునీటి అవసరాలకు శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నిలువ ఉంచాల్సిన కోటాను ఏపీ తీసుకెళ్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని మండిపడ్డారు. శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో మిగులు నిల్వలు లేకున్నా పోతిరెడ్డిపాడు, సాగర్ కుడి కాల్వ ద్వారా ఇప్పటికే ఏపీ నీటిని తరలిస్తూ మొండిగా వ్యవహరిస్తుందని హరీశ్‌రావు విమర్శించారు. ప్రతి సంవత్సరం ఉమ్మడి ప్రాజెక్టులకు సంబంధించి నీటి వినియోగానికి కేఆర్ఎంబీ పరిధిలోని త్రిమెన్ కమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. కానీ ఈ ఏడాది ఇంతవరకు త్రిమెన్ కమిటీ మీటింగ్ పెట్టలేదని.. అంటే బోర్డు వ్యవహారం ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. బోర్డుపై ఒత్తిడి చేయడంలో, నీటి తరలింపు చేయకుండా ఏపీని నిలువరించడంలో తద్వారా తెలంగాణ నీటి హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ సర్కారు ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఏపీ దూకుడు, తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే నాగార్జున సాగర్, శ్రీశైలం రిజర్వాయర్లు ఖాళీ అయిన పరిస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. ఏపీ నీటి తరలింపును ఇప్పటికైనా అడ్డుకోకపోతే సాగర్ ఆయకట్టుకు ప్రమాదం ఏర్పడనుందని తెలిపారు. సాగర్ లో నీటిమట్టం పడిపోతే హైదరాబాద్ నగరానికి తాగునీటి సమస్య సైతం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాలని, ఈమేరకు కృష్ణ బోర్డుపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

## కేంద్ర పన్నుల్లో పెరిగిన రాష్ట్ర వాటా రూ. 5,359.34 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఒంద్ర పన్నుల్లో తెలంగాణ వాటా పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరం కంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి అదనంగా 21.83 శాతం మేర 5,359.34 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. వాస్తవానికి కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా కింద కొత్త బడ్జెట్‌లో 14,22,444 కోట్ల రూపాయలను కేంద్రం ప్రతిపాదించింది. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు కేంద్ర పన్నుల్లో 41 శాతం వాటాను రాష్ట్రాలకు పంచుతోంది. ఇందులో రాష్ట్రానికి 2.102 శాతం నిధులు రావాల్సి ఉంటుంది. ఆమేరకు 14,22,444 కోట్ల రూపాయల్లో తెలంగాణకు 29,899.77 కోట్ల రూపాయలను కేటాయించింది. ఇందులో కార్పొరేషన్ ట్యాక్స్ కింద 8,349,04 కోట్ల రూపాయలు, ఆదాయ పన్ను కింద 11,140.06 కోట్ల రూపాయలు, సెంట్రల్ జీఎస్టీ కింద 8,704.59 కోట్ల రూపాయలు, కస్టమ్స్ డ్యూటీ కింద 1,376.22 కోట్ల రూపాయలు, యూనియన్ ఎక్సైజ్ డ్యూటీ కింద 285.91 కోట్ల రూపాయలు, సర్వీస్ ట్యాక్స్ కింద 0.86 కోట్ల రూపాయలు, ఇతర ట్యాక్సులు, సుంకాల కింద 43.09 కోట్ల రూపాయలను కేటాయించింది.

## 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిల ఓటు బిసిలకే

### అభ్యర్థులకు మద్దతుగా నేడు కరీంనగర్ నుండి బిసిల టూర్

### సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 27న జరగనున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలుపించు కోవడానికి.. బీసీల ఓటు బీసీలకే అనే నినాదంతో ముందుకెళ్లనున్నటుటన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నేటి(17వ తేదీ) నుంచి 26 వరకు బీసీ అభ్యర్థులకు మద్దతుగా సభలు, సమావేశాలు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో నల్లగొండ -ఖమ్మం -వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి పూల రవీందర్, కరీంనగర్ -నిజామాబాద్ -అదిలాబాద్ -మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమురయ్యకి ఇదే నియోజకవర్గం పట్టభద్రుల నుండి ప్రసన్న హరికృష్ణలకు బీసీ సంక్షేమ సంఘం నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాల ఆధిపత్యంను ఓడించి బడుగుల ఆత్మగౌరవంను నిలబెట్టడానికి రాజకీయాలకు అతీతంగా బీసీలు ఏకం కావాలని, చట్టసభల్లో బీసీల ప్రాతినిధ్యం పెరిగి బీసీల వాణి వినిపించడానికి ఎమ్మెల్సీ ఎన్నికలను వేదిక చేసుకోవాలని జాజుల విజ్ఞప్తి చేశారు.

## ఆధార్‌కార్డు లేదని వైద్యం నిరాకరణ ఘటనపై వైద్యమంత్రి దామోదర రాజనర్సింహ సీరియస్

### మెరుగైన వైద్యం అందించాలని ఉస్మానియా వైద్యులకు ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఉస్మానియా ఆసుపత్రి వైద్యులపై సీరియస్ అయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా మారేడుపల్లి కి చెందిన ప్రమీల అనే మహిళ అనారోగ్యంతో ఉస్మానియా ఆసుపత్రికి వెళ్తే .. ఆమెకు ఆధార్ కార్డు లేదని వైద్యం చేయడానికి నిరాకరించిన ఘటనపై పత్రికలో వార్త కథనం రావడంతో ఉస్మానియా ఆస్పత్రి వైద్యులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనారో గ్యంతో బాధపడుతున్న ప్రమీలకు వెంటనే మెరుగైన వైద్యాన్ని అందించాలని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రమీలకు మెరుగైన వైద్యాన్ని ఆదివారం ఉదయం నుంచి అందించడం ప్రారంభించారు ఉస్మానియా వైద్యులు.

ప్రమీల ఆరోగ్యం క్రమంగా మెరుగైందని ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు ఆదివారం సాయంత్రం మంత్రి దామోదర రాజనరసింహకి తెలియజేశారు. ఇకపై ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఉస్మానియా ఆసుపత్రి వైద్యులతోపాటు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాని వారికి మరో అవకాశం

### 18 నుంచి 22 వరకు అవకాశమిచ్చిన ఇంటర్ బోర్డు

### ప్రభుత్వ కాలేజీ సెంటర్లలో పరీక్షల నిర్వహణ

### ఉత్తర్వులు జారీ చేసిన బోర్డు సిఒఇ

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 3 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మొదటిసారిగా సీసీ కెమెరాల మధ్య ఇంటర్ బోర్డు పరీక్షలను నిర్వహిస్తోంది. ఈ నెల 22 వరకు కొనసాగనున్న ప్రాక్టికల్ పరీక్షలను నాలుగు విడతలుగా నిర్వహిస్తున్నారు. నేటి(సోమవారం)తో మూడో విడత పరీక్షలు ముగియనున్నాయి. ఈ నెల 18 నుంచి చివరి విడత పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అయితే ఇప్పటి వరకు మూడు విడతల్లో జరిగిన ప్రాక్టికల్ పరీక్షలకు వివిధ కారణాలతో హాజరుకాని విద్యార్థులకు మరో అవకాశంగా ఈ నెల 18 నుంచి 22 వరకు జరగనున్న చివరి విడతలో అవకాశం ఇవ్వాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులు(డీఐఈవో), నోడల్ ఆఫీసర్లకు ఇంటర్ బోర్డు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జానేషన్స్ (సీవోఈ) జయప్రద బాయి ఆదేశాలు జారీ చేశారు. పరీక్షలకు హాజరుకాని వారి కోసం ప్రతి జిల్లాలో ఒకటి లేదా రెండు ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ఎంపిక చేసి వాటిల్లో ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డీఐఈవోలు, నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాని వారి చివరి విడతలో అవకాశం కల్పించారు. ఈనెల 3 నుంచి ప్రారంభమైన ప్రాక్టికల్ పరీక్షలు నాలుగు స్పెల్స్‌లో కొనసాగుతూ 22 వరకు కొనసాగనున్నాయి. మొదటి స్పెల్ ఈ నెల 3 నుంచి 7 వరకు.. సెకండ్ స్పెల్ ఈ నెల 8 నుంచి 12 వరకు, మూడో స్పెల్ 13 నుంచి 17(నేటి) వరకు కొనసాగాయి. చివరగా నాలుగో స్పెల్ ఈ నెల 18 నుంచి 22 వరకు కొనసాగ నున్నాయి. చివరి స్పెల్‌లో గత మూడు విడతల్లో పరీక్షలకు హాజరుకాని వారికి కూడా అవకాశం కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాక్టికల్ పరీక్షలకు 33 జిల్లాల్లో 2008 కేంద్రాలను ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసింది. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఒక సెషన్.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు మరో సెషన్‌ను నిర్వహిస్తున్నారు.

## మానవ మేధోశక్తి ఎంతకీ తరగని గని

### గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ



సభలో ప్రసంగిస్తున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ, వేదికపై బాలకిష్టారెడ్డి, నర్సింహారెడ్డి, రాజ్యలక్ష్మి, రాజ్‌మోహన్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ప్రపంచవ్యాప్తంగా ప్రకృతిలో ఎన్నో రకాల గనులున్నాయని, వాటిని తవ్వుతూపోతే ఏదో ఒకరోజు తరిగిపోతాయని, కానీ ఎంత కాలమైనా వినియోగించుకుంటూ పోయినా ఏనాటికి తరగని గని మానవ మేథోశక్తి ఒక్కటేనని గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. అయితే ఈ మేథోశక్తిని పదునుపెట్టేది గణితశాస్త్రమని ఆయన అన్నారు. ప్రముఖ విజ్ఞాన సంస్థ స్మార్ట్‌జీనియస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్, హ్యాండ్ రైటింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థుల ఆయా పోటీలు, వారికి బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ విశిష్ట అతిథులు డా. వి.బాల కిష్టారెడ్డి, ఇ.వి. నరసింహారెడ్డి, వెంకట నర్సమ్మ, పి.కార్తిరావన్, సంస్థ డైరెక్టర్ ఎం.రాజ్ మోహన్, ఛైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి రాజ్‌మోహన్ తదితరులతో కలిసి జ్యోతి ప్రకాసనం చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. గణితం కేవలం ఒక సబ్జెక్ట్ మాత్రమే కాదు రకరకాల ఆలోచనలను రేకెత్తిస్తుం దన్నారు.

అంతేకాక మెదడు చురుకుగా పనిచేసేందుకు, భౌతిక తార్కికతను బలోపేతం చేయడం, ఏకాగ్రతను పెంచడం, సమస్యల పరిష్కార శక్తిని పెంచి పరిష్కరించేందుకు తోడ్పడుతందని తెలిపారు. సంస్థ నిర్వహించిన పోటీల్లో మొత్తం 15వేలమంది పిల్లలు అంతర్జాతీయంగా పాల్గొనడం, అందులో 1500మంది బహుమతులను పొందడమే కాకుండా 230మంది నూటికి నూరుశాతం సాధించి భారత పూర్వ రాష్ట్రపతి డా. ఎ.పి.జె.అబ్దుల్‌కలాం పేరున ఛాంపియన్స్‌గా నగదు బహుమతులను పొందడం శ్లాఘనీ యమన్నారు. ఈ విజయం పిల్లల్లోని అంకితభావం, క్రమశిక్షణ, లక్ష్యసాధనపట్ల ఆసక్తిని తెలుపుతూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని విజేతలను ఎంతగానో అభినందించారు. గణితం బుద్ధివర్ధనమ్ అంటాం౯న్నారు. ఇక్కడ పిల్లల ప్రదర్శన అద్భుతం మేథాశక్తికి తార్కాణమని కొనియాడారు. నేడు కొత్తగా వచ్చిన కృత్రిక మేథస్సుతో కూడా మానవ మేథాశక్తి పోటీపడుతూనే ఉందని అన్నారు. సెర్చ్ రిసెర్చ్‌లలో విజ్ఞానంతో జ్ఞానం పోటీపడుతుందని, అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జైజవాన్. జైకిసాన్, జైవిజ్ఞాన్, జైఅనుసంధాన్ నినాద మిచ్చారని గుర్తుచేశారు.

నేడు భారతదేశం ఎన్నోరంగాలతోపాటు మానవ మేథాశక్తిలో అగ్రస్థానంలో ఉందని గవర్నరు చెప్పారు. చివరిగా విద్యార్థులు నానాటికీ మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొంటూ గొప్పగా రాణించాలని సూచిస్తూ ఆ దిశగా ప్రోత్సహిస్తున్న స్మార్ట్‌జీనియస్ యాజమాన్యాన్ని, పాల్గొన్న విద్యార్థులను, అందుకు తోడ్పాటునందించిన తల్లిదండ్రులను ఎంతగానో అభినందించి విజేతలకు ఇతర అతిథులతో కలిసి బహుమతులను అందజేశారు. సంస్థ డైరెక్టర్, ఛైర్‌పర్సన్‌లు విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తీరును విశదీకరించారు.

## గురుకులాల్లో దరఖాస్తులు 80వేలు కూడా దాటలేదు

### రేవంత్ సర్కార్‌పై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ధ్వజం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 16:** కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రానికి పట్టిన ఒక శని అని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. ఒకప్పుడు గురుకులాల్లో చదవడానికి లక్షల మంది పిల్లలు పోటీపడేవారని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి అడ్మిషన్ల కోసం సెక్రటరీ ఆఫీసు ముందు అర్ధరాత్రి వరకు పడిగాపులు కాసే వారని గుర్తుచేశారు. తమ పిల్లల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడం కోసం, ప్రైవేట్ సంస్థలకు లక్షలాది రూపాయలు ఖర్చుచేయకుండా నాణ్యమైన విద్య పొందేవారని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలలో విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకుంటూ అద్భుతమైన ఫలితాలు సాధించేవారని చెప్పారు. కానీ ఇప్పుడు గురుకులాల్లో ప్రతిరోజూ ఏదో ఒక సమస్య కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజన్ కేసులు, విద్యార్థి ఆత్మహత్యలు, పాము కాటు సంఘటనలు,ఎలుకల బెడద.. ఫలితంగా చివరి తేదిని ఎన్ని సార్లు పొడిగించినా ఐదో తరగతి దరఖాస్తులు 80వేలు కూడా దాటలేదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. ఇవన్నీ కేవలం ఒక ఏడాదిలోనే జరగడం గమనార్హమని పేర్కొన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో విద్యార్థుల జీవితాలు ఆగమైనయని.. భవిష్యత్తుకు భరోసా లేదని.. ఏం తినాలన్నా, ఏ అనారోగ్యం పాలవుతారోనని ఆందోళన నెలకొందని మండిపడ్డారు. ఏ సమయంలో ఏ సంఘటన జరిగి ఆత్మహత్య చేసుకుంటారోననే భయం, పిల్లలు తల్లితండ్రులలో నెలకొందని అన్నారు. ఈ దుస్థితిపై అడిగితే కేసులు పెడుతున్నారని భయం ఉందన్నారు. ఇదంతా కేవలం నిర్లక్ష్యం, వివక్ష, అనాలోచిత విధానాల వల్ల జరుగుతున్నవేనని పేర్కొన్నారు.రాష్ట్రంలోని గురుకులాల్లో ఇంత జరిగినా కాంగ్రెస్‌కు పట్టింపులేదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క సమీక్ష కూడా చేయలేదని.. చేసినా అది కేవలం ఫోటోల కోసమే అని అన్నారు. కేసీఆర్ అద్భుతంగా అభివృద్ధి చేసిన గురుకులాలను, ఆగం చేయాలనే కోరిక, పేదలకు నాణ్యమైన విద్యను దూరం చేయాలనే దుర్మార్గపు ఆలోచన నిజం అవుతున్నదనే సంతోషం వారిలో ఉండవచ్చని మండిపడ్డారు. కానీ ఈ పేద ప్రజలు మిమ్మల్ని విడిచిపెట్టరని.. మీరు చేస్తున్న ఈ దారుణాలను మరిచిపోరని, పేదల వ్యతిరేక పాలన అంతమయ్యేవరకు కేసీఆర్ నాయకత్వంలో పోరాడుతామని.. తెలంగాణను కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

## భర్త కులమే భార్యకు వర్తింపు

### రాహుల్ కుటుంబం కులమతాలకు అతీతం

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** హిందూ సాంప్రదాయ ప్రకారం భర్తది ఏకులమైతే భార్యది అదే కులం అవుతుందని హిందూ ధర్మంపై రాజకీయం చేసి ఓట్లు అడిగి బతికే బండి సంజయ్‌కు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, రాహుల్‌గాంధీ కులం ఏదో తెలియకపోతే ఎట్లా అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి నిలదీశారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాహుల్‌గాంధీ కుటుంబం కులమతాలకు అతీతంగా ఉందని జగ్గారెడ్డి వివరించారు. రాహుల్‌గాంధీ కుటుంబం బ్రహ్మణ,హిందువులు అని జగ్గారెడ్డి ధృవీకరించారు. నేను రెడ్డిని నాభార్య గౌడ్ ఇప్పుడు మా ఆవిడ రెడ్డి అని పిలుస్తారు కదా అని ఆయన చెప్పారు. సోనియాగాంధీ భర్త బ్రాహ్మణుడు అని జగ్గారెడ్డి ప్రకటించారు. రాహుల్‌గాంధీ కుటుంబం ఎప్పుడు రాజకీయంగా కులాన్ని వాడలేదని అన్నారు. ఇందిరాగాంధీ భర్త అసలు పేరు ఫిరోజ్ జహంగీర్ గాంధీ మన దేశ సాంప్రదాయ ప్రకారం సోనియాగాంధీ రాజీవ్‌గాంధీని వివాహం చేసుకున్నాక సోనియాగాంధీగా మారారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజి వెంట ఫిరోజ్ ఉంటేవాడు ఆ క్రమంలో ఆయన పేరు ఫిరోజ్‌గాంధీగా ప్రజలు ఆయన పేరు మార్చినారు. రాహుల్‌గాంధీ అంటే చరిత్ర అని అన్నారు. వాజపాయి తరువాత ప్రధాని అద్వాని కావాల్సి ఉంది కానీ ఆయనను పక్కనబెట్టి మోడీ ప్రధాని అయ్యారు. అద్వాని లేకుంటే బిజెపికి దిక్కేలేదు అని ఆయన అన్నారు. అద్వాని రథయాత్ర చేయకపోతే బిజెపికి ఉనికిలేదని ఆనాడు మోడీ అద్వాని వెనుక ఉన్నారని అన్నారు. యుపిఎ భాగస్వామ్య పక్షాలు సోనియాగాంధీ ప్రధాని కావాలని కోరినా వదిలేసుకున్నారు. కిషన్‌రెడ్డిలు సంజయ్ మోడీ దగ్గర అద్వాని గురించి మాట్లాడే ధైర్యం ఉందా అని అన్నారు.

## యాసంగిలో సన్నాలదే హవా

### రికార్డు స్థాయిలో సాగు..65 శాతానికి చేరువలో నాట్లు

### ఉత్తర తెలంగాణలో అధికం


**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణలో సన్న రకాల వరి హవా కొనసాగుతోంది. ప్రస్తుత యాసంగి సీజనులో గతంలో ఎన్నడూ లేని విధంగా సన్న రకాలకు చెందిన వరి నాట్లను వేసేందుకే రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. దీంతో రాష్ట్రంలో సన్న రకాల సాగు జోరందుకుంది. రాష్ట్రంలో ప్రస్తుత యాసంగిలో సాగవుతున్న వరిలో 65 శాతం మేర సన్న రకాలే ఉన్నట్లు వ్యవసాయ శాఖ స్పష్టం చేస్తోంది. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇస్తుండటంతో రైతులు ఆ దిశగా మళ్లారు. రాష్ట్రంలో వానాకాలం వరి పంటకు సంబంధించి 23 లక్షల టన్నుల సన్న రకాలకు చెందిన ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 చొప్పున 1,154 కోట్ల రూపాయల మేర రైతులకు బోనస్‌గా చెల్లించింది. ఈ నేపథ్యంలో ఇటీవల వరకూ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాసంగిలో 106 శాతం మేర 52 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 41 లక్షల ఎకరాలకే పరిమితమైన వరి నాట్లు, ఈ సారి దానికి కంటే అదనంగా మరో 11 లక్షల ఎకరాల్లో సాగు చేయడం జరిగింది. బోనస్‌తో పాటు, ప్రధానంగా సాగు నీరు అందుబాటులో ఉండటం, వాతావరణం కూడా అనుకూలించడంతో సన్నాలపై రైతులు దృష్టిసారించారు. ఇప్పటి వరకూ సాగైన వరి నాట్లలో 65 శాతం మేర అంటే రికార్డు స్థాయిలో దాదాపు 34 లక్షల ఎకరాల్లో సన్నా రకాలు ఉన్నట్లు వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. రాష్ట్రంలో సాధారణంగా వానాకాలం సీజనులో సాగయ్యే వరిలో 38 శాతం వరకు, రబీలో 10-15 శాతం వరకు సన్న రకాలు ఉంటాయి. ఇప్పుడు రికార్డు స్థాయిలో, అది కూడా యాసంగిలో 65 శాతం వరకూ ఇంత భారీ ఎత్తున సన్న రకాలు సాగవడం ఇదే తొలిసారని అంటున్నారు.

## ఎసిబి పేరుతో వచ్చే ఫోన్‌కాల్స్ నమ్మొద్దు

### ఎసిబి డిజి విజయ్‌కుమార్ వెల్లడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఎసిబి పేరుతో కొందరు నేరగాళ్లు ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ఉదంతంపై ఎసిబి డిజి వి జయ్ కుమార్ స్పందించారు. దీనిపై ఆయన ఆదివారం నాడు మాట్లాడుతూ ఈ తరహా ఫోన్ కాల్స్‌ను ఎవరూ నమ్మవద్దని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులను ఎసిబి అధికారుల పేరిట బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్న అంశం తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ తరహా కేసులను తాము తీవ్రంగా పరిగణిస్తామని ఆయన తెలిపారు. ఎవరైనా ఎసిబి పేరు చెబుతూ డబ్బులు వసూలు చేయాలని ప్రయత్నిం చినా, ఫోన్‌లో బెదిరించినా వెంటనే ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ 1064 లేదా సమీప పోలీసు స్టేషన్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఈ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు జాగ్రత్తగా వుండాలని ఆయన కోరారు. ఈ తరహా ఫోన్ కాల్స్‌ను ఎవరూ నమ్మవద్దని ఎసిబి డిజి విజయ్‌కుమార్ కోరారు.

## జాతీయ ఒబిసి సెల్ ఛైర్మన్‌తో మంత్రి పొన్నం భేటీ


అజయ్‌సింగ్‌యాదవ్‌ను సత్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, నూతి శ్రీకాంత్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరానికి విచ్చేసిన జాతీయ ఒబిసి సెల్ ఛైర్మన్, హార్యానా రాష్ట్ర మాజీ మంత్రి కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బిసి కార్పోరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ ఒక హోటల్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారు అజయ్‌సింగ్‌యాదవ్‌ను శాలువతో సత్కరించారు.

## మేడ్చల్‌లో పట్టపగలే దారుణ హత్య

### సోదరుడే హత్యచేశాడనే అనుమానాలు

**మేడ్చల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మేడ్చల్‌లో నడిరోడ్డుపై పట్టపగలే ఓ వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. తీవ్రసంచలనం రేపిన ఈ ఘటన పోలీసుల వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా మాచారెడ్డికి చెందిన గన్యా మేడ్చల్ బస్ డిపోలో ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఉద్యోగరీత్యా మేడ్చల్‌లో పని చేస్తున్న అతను కుటుంబసభ్యులతో కలిసి మేడ్చల్‌లో నివాసముంటున్నాడు. ఆదివారం మధ్యాహ్నం మేడ్చల్ డిపో ముందు నుండి గన్యా రెండో కుమారుడు ఉమేష్(30) 44వ జాతీయ రహదారిపై వెళుతుండగా ఇద్దరు వ్యక్తులు అకస్మాత్తుగా వచ్చి రోడ్డుపైనే కత్తితో కడుపులో పొడిచారు. అతను అక్కడికక్కడే కుప్పకూలి పోయినా ఆ తర్వాత వెంటవెంటనే ఇరువై, ముప్పైసార్లు పొడిచి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే ఈ దారుణ హత్యను స్థానికులు విడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో దావణంలా వ్యాపించడంతో ప్రజలు బస్‌డిపో వద్దకు చేరుకుని గుమిగూడారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అప్పటికే అతను ప్రాణాలు వదిలాడు. కాగా కుటుంబకలహాల కారణంగా మృతుడి తమ్ముడే మరో వ్యక్తితో కలిసి కత్తితోపొడిచి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు సమాచారం. కాగా పూర్తి వివరాల కోసం సిఐ సత్యనారాయణ, సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి విచారణ చేపట్టారు.

## అంగరంగ వైభవంగా సమతాకుంభ్ ఉత్సవాలు

### నిత్య సుప్రభాతం, అష్టాక్షరీ మంత్రం, విష్ణు సహస్రనామాలతో మార్మోగుతున్న ముచ్చింతల్

### వేలాదిగా తరలివస్తున్న భక్తజనం



**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాల్లోని ముచ్చింతల్‌లో సమతాకుంభ్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. ఆదివారం రెండు విశేష ఉత్సవాలు జరిగాయి. ఒకటి వసంతోత్సవం కాగా మరొకటి తెప్పోత్సవం. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు సాకేత లక్ష్మీరామచంద్రులకు వసంతోత్సవం జరిగింది. ఈ ఉత్సవాలను భక్తులు కల్యాణదాయంగా భావిస్తారు. ఈ ఉత్సవాలను నిర్వాహకులు విగ్రహలపై పలురకాల రంగులను చల్లి ప్రారంభించగా అనంతరం వారు ఆయా రంగులను భక్తు లకు పంచగా వాటిని వారు పరస్పరం చల్లుకుంటూ. సీతారామచంద్రులకు సంబంధించిన కీర్తనలను పాడుతూ నృత్యాలు చేశారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 3వేల మంది చిన్నారులు, గోదాదేవి వేషధారణతో చేసిన నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అటు.. బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన తెప్పోత్సవం సాయంత్రం జరిగింది. ముచ్చింతల్‌లో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో వైదిక కార్యక్రమాలతోపాటు మరెన్నో విశేష కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. రోజుకో ప్రత్యేక వాహన సేవలు జరుగుతున్నాయి. సమతాస్ఫూర్తి కేంద్రంలో ప్రతీదృశ్యం రమణీయం.. ప్రతీ ఘట్టం మహాద్భుతం. ఒకేచోట శ్రీరామానుజాచార్య - 108 దివ్య దేశాధీశుల కల్యాణం అంటే రెండు కళ్లూ చాలవు. వెయ్యి సంవత్సరాల క్రితం జరిగిన జ్ఞానయజ్ఞం చేసిన భగవద్రామానుజుల స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రతీయేటా నిర్వహిస్తున్న సమతాకుంభ్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వైభవాన్ని కళ్లకు కడుతోంది. కులం, మతం మనిషిని గొప్పవారిని చేయవని, ఆధ్యాత్మికత, అంకితభావం, కట్టుబాట్ల వల్లే మనిషి గొప్పవాడవుతాడంటారు శ్రీరామానుజాచార్య. సమతాకుంభ్ ఉత్సవాలు అలాంటి సందేశాన్నే ఇస్తుంది.

వెయ్యేళ్లు దాటినా సమతాభావం సమాజానికి పాఠాలు బోధిస్తూనే, వార్షికోత్సవాల రూపంలో ఆ స్ఫూర్తిని రగిలిస్తూనే ఉంది. 10 రోజులుపాటు పలు రకాలు ఉత్సవాలు, విశేష సేవలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 10న సూర్యప్రభ వాహనసేవ, 12వ తేదీ రామానుజ నూత్తందాది సామూహిక పారాయణం, 13న ఆచార్య వరివస్య, 15న శాంతికళ్యాణ మహోత్సవాలు జరగ్గా ఆదివారం ఉదయం వసంతోత్సవం, సాయంత్రం తెప్పోత్సవం, 18వతేదీ రథోత్సవం, చక్రస్నాన ఘట్టాలు జరిగాయి. ఈ పది రోజుల వేడుకల్లో నిత్యం సుప్రభాతం, అష్టాక్షరీ మంత్రజపం, విష్ణు సహస్రనామ పారాయణం, 18 దివ్యదేశ మూర్తులకు గరుడసేవ..ఇలా ఆధ్యాత్మిక శోభతో ముచ్చింతల్ శ్రీరామనగరం పరవశిస్తున్నది.

తృతీయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేం దుకు భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. త్రిదండి చినజీయర్ స్వామి పర్యవేక్షణలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శ్రీరామానుజాచార్య 108 దివ్యదేశాల తృతీయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 9వ తేదీన ఉత్సవారంభ స్నపనం, అంకురారోపణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు 19వ తేదీ వరకు జరగనున్నాయి. తృతీయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేం దుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు.




## హాకీ ఫెడరేషన్ ప్రో లీగ్‌లో..
# ఇంగ్లండ్‌పై అమ్మాయిలు గెలుపు
### స్పెయిన్ చేతిలో ఓడిన అబ్బాయిలు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఎఫ్ఐహెచ్) మహిళల ప్రొ లీగ్‌లో భారత్ అమ్మాయిలు అదరగొట్టగా, పురుషుల ప్రొలీగ్‌లో భారత్ అబ్బాయిలు పేలవ ప్రదర్శన చేశారు. దీంతో హోరా హోరీ పోరులో అమ్మాయిలు విజయం సాధించగా, అబ్బాయిలు పరాజయం పాలయ్యారు. ఎఫ్ఐహెచ్ మహిళల ప్రొలీగ్‌లో భారత మహిళల జట్టు శుభారంభం చేసింది. భారత అంచె పోటీల్లో భాగంగా భువనేశ్వర్‌లో హోరాహోరీగా సాగిన తొలి పోరులో భారత్ 3-2 పాయింట్ల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. కళింగ స్టేడియంలో జరిగిన పోరులో తమకన్నా మెరుగైన ర్యాంక్ ఉన్న ఇంగ్లండ్ జట్టుపై భారత్ స్ఫూర్తిదాయకమైన ప్రదర్శన కనబర్చింది. భారత్ తరఫున వైష్ణవి (6వ నిమిషంలో), దీపిక (25వ నిముషంలో) నవ్నీత్ కౌర్ (59వ నిముషంలో) తలా ఒక గోల్ చేశారు. వైష్ణవి, దీపిక పెనాల్టీ కార్నర్లను గోల్స్‌గా మలచగా, ఆట ఆఖరి నిమిషంలో అదిరిపోయే ఫీల్డ్ గోల్‌తో నవ్‌నీత్ జట్టుకు విజయాన్ని అందించింది. ఇంగ్లండ్ తరఫున డార్సీ బౌర్నె (12వ నిమిషంలో), ఫియానా క్రాక్లెస్ (58వ నిముషంలో) చెరో గోల్ కొట్టారు. ఎఫ్ఐహెచ్ ర్యాంకింగ్స్‌లో తొమ్మిదో స్థానంలో ఉన్న భారత్ వైష్ణవి గోల్‌తో తొలి క్వార్టర్లోనే ఖాతా తెరిచింది. అయితే కాసేపటికే ఏడో ర్యాంక్‌లో ఉన్న ఇంగ్లండ్ స్కోరు సమం చేసింది. రెండో క్వార్టర్లో దీపిక గోల్‌తో ఆధిక్యంలోకి వెళ్లిన భారత్ సునాయాసంగానే మ్యాచ్ గెలిచేలా కనిపించింది. ఈ క్రమంలో గోల్‌కీపర్ సవిత పూనియా కొన్ని చక్కటి సేవ్‌లతో ప్రత్యర్థికి స్కోరు చేసే అవకాశం ఇవ్వలేదు. చివర్లో ఇంగ్లండ్ స్కోరు సమం చేసినా, నిమిషం వ్యవధి లోనే మరో గోల్ కొట్టిన భారత్ విజయం సాధించింది. ఇక పురుషుల ప్రొ లీగ్ అంచె పోటీల్లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో హర్మన్ ప్రీత్ సింగ్ సారథ్యంలోని భారత్ 1-3 గోల్స్ తేడాతో స్పెయిన్ చేతిలో ఓడింది. దీంతో 2024 పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక పోరులో భారత జట్టు చేతిలో ఎదురైన పరాజయానికి స్పెయిన్ బదులు తీర్చుకున్నట్లయింది. భారత్ తరఫున సుఖ్‌జీత్ సింగ్ (25వ నిమిషంలో) ఏకైక గోల్ సాధించాడు. స్పెయిన్ తరఫున బోర్జా లాకల్లె (28వ నిమిషంలో), ఇగ్నాషియా కొబొస్ (38వ నిముషంలో), బ్రూనో అవిలా (56వ నిముషంలో) తలా ఒక గోల్ చేశారు. భారత జట్టు పదే పదే దాడులు చేసినా స్పెయిన్ రక్షణ పంక్తి సమర్థవంతంగా అడ్డుకుంది. తొలి క్వార్టర్లో ఇరు జట్లు ఎంత ప్రత్నించినా గోల్ చేయలేకపోయాయి. రెండో క్వార్టర్‌ను ఇరు జట్లు మరింత దూకుడుగా ప్రారంభించాయి. ఈ క్రమంలో సుఖ్‌జీత్ సింగ్ గోల్‌తో భారత్ ఆధిక్యంలోకి వెళ్లగా, మూడు నిమిషాల వ్యవధిలోనే గోల్ కొట్టిన స్పెయన్ స్కోరు సమం చేసింది. ఆ తర్వాత వరుసగా రెండు క్వార్టర్స్ లో ఒక్కో గోల్ బాదిన స్పెయిన్ మ్యాచ్‌ను చేజిక్కించుకుంది.



## ఇండియన్ సూపర్ లీగ్‌లో..
# చెన్నై రెండో విజయం
### 2-1తో పంజాబ్ చిత్తు

**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో చెన్నైయిన్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్సీ) వరుసగా రెండో విజయం నమోదు చేసుకుంది. చెన్నైలో జరిగిన ఈ పోరులో చెన్నైయిన్ ఎఫ్సీ 2-1 గోల్స్ తేడాతో పంజాబ్ ఎఫ్సీపై విజయం సాధించింది. చెన్నైయిన్ జట్టు తరఫున విల్మార్ జోర్డాన్ గిల్ (19వ నిమిషంలో), డానియల్ చిమ చుకువా (84వ నిమిషంలో) చెరో గోల్ చేశారు. పంజాబ్ జట్టు తరఫున లూకా మాజ్సెన్ (48వ నిమిషంలో) ఏకైక గోల్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు చెరో 12 షాట్లు ఆడాయి. అందులో ఐదేసిసార్లు ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై దాడి చేశాయి. అయితే మ్యాచ్ ఆరంభంలోనే జోర్డాన్ గిల్ గోల్‌తోచెన్నైయిన్‌జట్టు ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత పంజాబ్ జట్టు స్కోరు సమం చేసినా మ్యాచ్ మరికాసేపట్లో ముగుస్తుందనగా, చెన్నైయిన్ మరో గోల్‌తో విజయం సాధించింది. తాజా సీజన్లో 21 మ్యాచ్‌లు ఆడిన చెన్నైయిన్ 6 విజయాలు, 9 పరాజయాలు, 6 డ్రాలతో 24 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో 10వ స్థానంలో ఉంది. మరో మ్యాచ్ మోహన్ బగాన్ జట్టు 3-0 గోల్స్ తేడాతో కేరళా బ్లాస్టర్స్‌పై గెలుపొందింది. జేమీ మెక్లారెన్ (18వ, 40వ నిమిషాల్లో) డబుల్ గోల్స్‌తో విజృంభించగా, అల్బర్టో రోడ్రిగో డ్రిజ్ (66వ నిమిషంలో) మరో గోల్ సాధించాడు. తాజా సీజన్‌లో 21 మ్యాచ్‌లు ఆడిన మోహన్ బగాన్ జట్టు 15 విజయాలు, 2 పరాజయాలు, 4 డ్రాలతో 49 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక టాప్‌లో సాగుతోంది.

# ఈ స్టార్లకు ఇదే లాస్ట్ టోర్నీ
### ఐసిసి టోర్నమెంట్‌తో ఫ్యూచర్
### రోహిత్, కోహ్లీ, జడేజాలపైనే దృష్టి




**న్యూఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మరో రెండు రోజులే మిగిలి ఉన్నాయి. ఈ మినీ వరల్డ్ కప్ గెలిచేందుకు భారత్‌తో సహా ప్రపంచంలోని 8 అత్యుత్తమ జట్లు పోటీ పడుతున్నాయి. దీనికి సంబంధించి శనివారం రాత్రి టీమిండియా ఆటగాళ్లు దుబాయ్ చేరుకున్నారు. అయితే టీమిండియాలోని కొందరు దిగ్గజాలకు ఇదే ఆఖరి ఐసీసీ టోర్నమెంట్ అని తెలుస్తోంది. ఐసీసీ ఛాంపియన్స్ టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమవుతుంది. టీమిండియాలోని ముగ్గురు సీనియర్ క్రికెటర్లకు ఇదే చివరి ఐసీసీ టోర్నమెంట్‌గా చర్చ సాగుతోంది. ఇందులో చూపించే ప్రదర్శనపైనే వీరి భవిష్యత్ ముడిపడి ఉంటుందనేది స్పష్టమవుతోంది. 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా అంతర్జాతీయ టీ20 క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. ఇప్పుడు ఈ ముగ్గురు దిగ్గజాలు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడుతున్నారు. రోహిత్, విరాట్, జడేజా టీ20 నుంచి రిటైర్ అయ్యారు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి) ఫైనల్ జూన్‌లో జరగాల్సి ఉంది. అందులో భారత్ ఆడడం లేదు. వచ్చే ఏడాది, 2026 టి20 ప్రపంచ కప్ జరుగుతుంది. అప్పుడు కూడా ఈ ముగ్గురిని అక్కడ చూసే అవకాశం ఉండదు. దీని తర్వాత, 2027లో వన్డే ప్రపంచ కప్ జరుగుతుంది. అప్పటికి పరిస్థితులకు అనుగుణంగా టీమిండియా కూర్పు ఉంటుందని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇది వారికి చివరి ఐసీసీ టోర్నమెంట్ కావచ్చు అని భావిస్తున్నారు. దీనికి బలమైన అవకాశాలు కన్పిస్తున్నాయి. 2024-25 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా, ఈ ముగ్గురు భారతీయ ఆటగాళ్ల భవిష్యత్తు గురించి చాలా చర్చలు జరిగాయి. అభిమానుల మనస్సుల్లో ఉన్న అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే, ఈ ముగ్గురూ 2027 వన్డే ప్రపంచ కప్ ఆడతారా? ముగ్గురి వయస్సును పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, ఈ ప్రశ్న అభిమానుల మనస్సుల్లోనే ఉంది. ముగ్గురూ 36 ఏళ్లు పైబడిన వారు. రోహిత్ 2025 ఏప్రిల్ నాటికి 38 ఏళ్లు నిండుతాయి. అయితే, ఈ ముగ్గురి ఫిట్‌నెస్ అద్భుతంగా ఉంది, కాబట్టి వయస్సు ఇకపై సమస్య కాదు. అయితే, ఈ దిగ్గజ త్రయం 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఉంటుందో లేదో భారత్ క్రికెట్ బోర్డు నిర్ణయిస్తుంది.

# చివరి స్థానంలో గుకేశ్



### గ్రాండ్‌స్లామ్ చెస్ టోర్నమెంట్‌లో ఒక్క మ్యాచ్‌లోనూ గెలవని గ్రాండ్ మాస్టర్

**ఢిల్లీ:** ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ చెస్ టూర్ టోర్నమెంట్‌లో ప్రపంచ చాంపియన్, భారత గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ నిరాశ పరిచాడు. జర్మనీలోని హాంబర్గ్‌లో ముగిసిన ఈ టోర్నీలో గుకేశ్ ఆఖరి స్థానంతో సరిపెట్టుకున్నాడు. ప్లే ఆఫ్ పోరులో గుకేశ్ 0.5-1.5 పాయింట్ల తేడాతో అలిరెజా ఫిరౌజా (ఇరాన్) చేతిలో పరాజయం పాలయ్యాడు. క్వార్టర్ ఫైనల్లో ఫాబియానో కరువా నా (అమెరికా) చేతిలో ఓడిన గుకేశ్, ప్లే ఆఫ్ రౌండ్‌లోనూ ఆకట్టుకోలేక పోయాడు. తొలి రౌండ్‌ను డ్రా చేసుకున్న గుకేశ్, రెండో రౌండ్‌లో తెల్ల పావులతో ఆడినా సత్తా చాటలేక పోయాడు. 30 ఎత్తుల్లో పరాజయం పాలయ్యాడు. ఓవరాల్‌గా విన్సెంట్ కైమెర్ (జర్మనీ) అగ్రస్థానం దక్కించుకోగా, ఫాబియా కరువానా (అమెరికా), మాగ్నస్ కార్ల్సన్ (నార్వే) వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఆ తర్వాత వరుసగా జవోఖిర్ సిందరోవ్ (ఉజ్బెకిస్తాన్; 4వ స్థానం), హికారు నకమురా (అమెరికా; 5వ స్థానం), నొడ్రిబె డ్రిక్ అబ్దుసత్తరోవ్ (ఉజ్బెకిస్తాన్; 6వ స్థానం), అలిరెజా ఫిరౌజా (7వ స్థానం) నిలిచారు. ఎనిమిది మంది గ్రాండ్ మాస్టర్లు పాల్గొన్న ఈ టోర్నీలో గుకేశ్ ఎనిమిదో స్థానంతో ముగించాడు. ఈ టోర్నీ మొత్తంలో గుకేశ్ ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించలేకపోయాడు.

## ఇన్విటేషనల్ టోర్నీ రేసులో..
## భారత్ యువ అథ్లెట్ గుల్వీర్ సింగ్
# జాతీయ రికార్డు




**న్యూఢిల్లీ:** భారత యువ అథ్లెట్ గుల్వీర్ సింగ్ బోస్టన్‌లో జరిగిన ఇన్విటేషనల్ టోర్నీలో జాతీయ రికార్డు నెలకొల్పాడు. 3000 మీటర్ల ఇండోర్ రేసులో 26 ఏళ్ల గుల్వీర్ సింగ్ 7 నిమిషాల 38.26 సెకన్లలో లక్ష్యాన్ని చేరాడు. తద్వారా 16 ఏళ్ల క్రితం సురేందర్ సింగ్ (7:49.47) నెలకొల్పిన రికార్డును గుల్వీర్ బద్దలు కొట్టాడు. 2022 హాంగ్జూ ఆసియా క్రీడల 10,000 మీటర్ల పరుగులో కాంస్య పతకం సాధించిన గుల్వీర్, ఈ సీజన్ ఆరంభంలోనే రికార్డు నెలకొల్పడం విశేషం. ఇదేటో ర్నీలో పాల్గొన్న భారత మరో రన్నర్ రాహుల్ 8 నిమిషాల 8.27 సెకన్లలో లక్ష్యాన్ని చేరాడు. ప్రస్తుతం గుల్వీర్ పేరిటే 5000 మీటర్లు, 10,000 మీటర్ల జాతీయ రికార్డులు ఉన్నాయి. 5000 మీటర్ల పరుగును 13 నిమిషాల 11.82 సెకన్లలో పూర్తిచేసిన గుల్వీర్, 10,000 మీటర్ల రేసును 27 నిమిషాల 14.88 సెకన్లలో లక్ష్యా న్ని చేరాడు.

# బంగారం రుణాలపై కేంద్రం కొత్త రూల్స్

**ముంబై, ఫిబ్రవరి 16:** గోల్డ్ లోన్ చెల్లించలేని కారణంగా బ్యాంకులు ఇష్టారీతిన ప్రజల సొమ్మును వేలం వేయడానికి వీల్లేదని కేంద్రం ప్రకటన చేసింది. బంగారం వేలం వేసే విషయంలో బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు నిబంధనలు కచ్చితంగా పాటించాలని హెచ్చరించింది. కమర్షియల్ బ్యాంకులు సామాన్యుల సొమ్మును వేలం వేసే పక్షంలో కచ్చితంగా సమయంలో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు ఒకేలాంటి నియమాలుపాటించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ బ్యాంకులు ఆర్బీఐ పరిధిలోకి రాకున్నప్పటికీ బిడ్డింగ్ విషయంలో వీరు కచ్చితంగా నియమాలు పాటించాల్సి ఉంటుంది. ఇలా కష్టమర్లు తాకట్టు పెట్టిన బంగారం వేలం వేసే ముందు వారికి నోటీసులు పంపించాల్సి ఉంటుంది. ఆభరణాల లేదా ఎన్ ఎఫ్ బీసీ వేలానికి వెళ్లవలసివస్తుంది. కానీ దానిని కస్టమర్‌కు సరిగ్గా తెలియజేయాలి. ఈ ప్రక్రియలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. లేదంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ఆర్థిక శాఖ చర్యలు తీసుకుంటుంది. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలు, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు ఈ విషయంలో ఒకే విధమైన నిబంధనలను పాటించాల్సి ఉంటుంది.



ఆర్బీఐ నిబంధనలను పాటించి తీరాలనే రూల్స్ ఉన్నాయి. అయితే, కొందరు సాధారణ పాన్ షాపుల్లో తమ బంగారాన్ని తాకట్టు పెడుతుంటారు. అయితే వీరు ఎలాంటి రూల్స్ పాటించరు. కస్టమర్లకు గడువు ముగిసిన తర్వాత ఎలాంటి హెచ్చరికలు లేకుండా వారి బంగారాన్ని వేలం వేసేస్తుంటారు. ఇకపై ఎవరైనా ఇలా చేస్తున్నట్టు తేలితే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని కేంద్ర మంత్రి హెచ్చరించారు. లోక్ సభలో ప్రశ్నోత్తరాల సొమ్మును రుణ గ్రహీతలు తిరిగి చెల్లించడంలో విఫలమైతే బ్యాంకు


# 'ఇవి' స్కూటర్లదే హవా!

**ముంబై, ఫిబ్రవరి 16:** భారతీయ ద్విచక్ర వాహన మార్కెట్‌ను మోటార్ సైకిల్స్ విభాగంలో ఐసీఈ మోటార్ సైకిల్స్ శాసిస్తుంటే స్కూటర్ల విభాగాన్ని మాత్రం రెండేళ్ల నుంచి ఎలక్ట్రిక్ వాహనాలు శాసిస్తున్నాయి. ముఖ్యంగా యుటిలిటీ, విస్తృత శ్రేణి మోడల్స్‌పై పెరుగుతున్న ఆసక్తి నేపథ్యంలో ఈవీ స్కూటర్ల కొనుగోలును ఇష్టపడుతున్నారు. అయితే స్కూటర్ల వినియోగం విషయానికి వస్తే నిల్వ సామర్థ్యం వినియోగదారులు పరిశీలిస్తున్నారు. ప్రయాణ ప్రయోజనాల కోసం ఎలక్ట్రిక్ స్కూటర్‌లు అనువుగా ఉన్నా కుటుంబంతో బయటకు వెళ్లినప్పుడు వారి లగేజీ మెయిన్‌టెయిన్ చేయడానికి అండర్ సీట్ స్టోరేజీను కొనుగోలుదారులు చూస్తున్నారు. షాపింగ్ బ్యాగులు, ఇతర చిన్న బ్యాగులు, మొబైల్ ఫోన్ ఛార్జర్, ల్యాప్‌టాప్ మొదలైన వాటిని తీసుకెళ్లగల సామర్థ్యం ఉన్న స్కూటర్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా హెల్మెట్ సరిపోయేంత స్థలం ఉన్న స్కూటర్ల కోసం కొనుగోలుదారులు వెతుకుతున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్లో 30 లీటర్ల కంటే ఎక్కువ నిల్వ సామర్థ్యాన్ని అందించే ఎలక్ట్రిక్ స్కూటర్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఏథర్ 450 సిరీస్ ఎలక్ట్రిక్ స్కూటర్లతో విజయం సాధించిన తర్వాత ఏథర్‌కంపెనీ రిజ్టాను ఫ్యామిలీ స్కూటర్ పేరుతో రిచయం చేసింది. ఈ ఫ్యామిలీ స్కూటర్‌గురించి చెప్పుకుంటే ప్రాక్టికాలిటీ, యుటిలిటీ అంశాలు కొనుగోలు నిర్ణయాలలో కీలక పాత్ర పోషిస్తాయి. ఏథర్‌రిజ్టా 56 లీటర్ల భారీ నిల్వ సామర్థ్యాన్ని అందిస్తోంది. ఇందులో 34 లీటర్ల అండర్‌సీట్ స్టోరేజ్ ఉంటుంది, అయితే పెద్ద ఫ్రంట్ ఆప్రాన్ కూడా 22లీటర్ల నిల్వను అందిస్తుంది. ఆథర్ రిజ్టా ధర రూ.1.10 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఓలా ఎస్1 ప్రొ ప్లస్ జెన్ 3 ఎలక్ట్రిక్ స్కూటర్ కొన్ని రోజుల క్రితం భారతదేశంలో లాంచ్ చేశారు. ఈ స్కూటర్ మెరుగైన పనితీరు, భద్రతా లక్షణాలతో ఆకట్టుకుంటుంది. ఓలా ఎస్1 ప్రొ ప్లస్ 34 లీటర్ల అండర్ సీట్ స్టోరేజ్ సామర్థ్యాన్ని అందిస్తుంది. అలాగే ఈ ఎలక్ట్రిక్ వాహనం ముందు భాగంలో క్యూబీ హెల్స్‌తో రావడం వల్ల ఫోకస్డ్ స్టోరేజ్ ఎంపికగా వస్తుంది. ఓలా ఎస్1 ప్రొ ప్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.1.55 లక్షలు (ఎక్స్ షోరూమ్)గా ఉంది. బెంగళూరుకు చెందిన 'ఇవి' రివర్ ఇండీ ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక ప్రత్యేకమైన డిజైన్‌తో వస్తుంది.



# స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టేలా ట్రాయ్ చర్యలు..

**ముంబై, ఫిబ్రవరి 16:** టెలికం వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి, అలాగే వినియోగదారుల భద్రతను పెంచడానికి టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నిబంధనలను సవరించింది. స్పామ్ కాల్స్ గుర్తింపును మెరుగుపరచడంతో పాటు టెలికం ఆపరేటర్లను జవాబుదారీగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. ట్రాయ్ టెలికం కమర్షియల్ కమ్యూనికేషన్స్ కస్టమర్ ప్రిఫరెన్స్ రెగ్యులేషన్స్, 2018ను ఇటీవల సవరించారు. ముఖ్యంగా పది అంకెల ఫోన్ నెంబర్స్‌తో చేసే మోసాల అరికట్టేలా రూల్స్‌ను సవరించింది. ఈ సవరణలు నమోదుకాని టెలిమార్కెటర్ల (యూటీఎం)పై నిబంధనలను కఠినతరం చేస్తాయి. ముఖ్యంగా వినియోగదారుల ఫిర్యాదు మేరకు టెలికం కంపెనీలు వెంటనే చర్యలు తీసుకోవాల్సిందేనని ట్రాయ్ స్పష్టం చేసింది. ట్రాయ్ తాజా సవరణల ప్రకారం ప్రామాణిక 10 అంకెల మొబైల్ నంబర్ల ద్వారా వాణిజ్య వినియోగాన్ని పరిమితం చేసింది. టెలిమార్కెటర్లు నియమించిన నంబర్ల శ్రేణిని ఉపయోగించాల్సి ఉంటుంది. అలాగే '140' సిరీస్ ప్రమోషనల్ కాల్స్ కోసం, కొత్తగా కేటాయించిన '1600' సిరీస్ లావాదేవీలు, కాల్స్ సర్వీస్ కోసం ఉపయోగించాలి. అలాగే స్పామ్ కాల్స్‌కు వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసే ప్రక్రియను కూడా సరళీకరించారు. గతంలో మూడు రోజుల్లోపు ఫిర్యాదు చేయాల్సి ఉంటే ఇప్పుడు దానిని ఏడు రోజులకు పెంచారు. గతంలో టెలికం ఆపరేటర్లు యూసీసీ ఫిర్యాదులపై 30 రోజుల్లోపు చర్య తీసుకోవాల్సి ఉండేది. ఇప్పుడు వారు 5 రోజుల్లోపు కచ్చితంగా ఫిర్యాదులను పరిష్కరించాలి. టెలికం కంపెనీలకు జరిమానా విధించే పరిమితిని ఏడు రోజుల్లో 10 ఫిర్యాదుల నుంచి 10 రోజుల్లోపుకేవలం ఐదు ఫిర్యాదులకు తగ్గించారు. ముఖ్యంగా టెలికం కంపెనీలు ఇప్పుడు వినియోగదారులు తమ మొబైల్ యాప్‌లు మరియు వెబ్‌సైట్‌లలో ఫిర్యాదునమోదు చేసే సౌకర్యాన్ని కూడా అందించాలని ట్రాయ్ స్పష్టం చేసింది.



# వాణిజ్యం

# నకిలీ కరెన్సీ ఉంటే ఇలా చేయాల్సిందే..లేదంటే ఏడేళ్ల జైలు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ఇటీవల ఢిల్లీ కోర్టు నకిలీ 2000 రూపాయల నోట్లను కలిగి ఉండడంతో పాటు ఉపయోగించిన ఇద్దరి వ్యక్తులకు శిక్ష ఖరారు చేసింది. ఐపీసీ సెక్షన్ 489 బి (నిజమైన, నకిలీ, నకిలీ కరెన్సీ నోట్లు, బ్యాంకు నోట్లను ఉపయోగించడం), సెక్షన్ 489 సి కింద కోర్టు చర్యలు తీసుకుంది. వీరిద్దరి నుంచి పోలీసులు 2000రూపాయల 29 నకిలీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ నోటును ముద్రించడం ఎంత నేరమో? అవి ఉన్నాయని తెలిసి వాటిని సైలెంట్‌గా చలామణి చేయడం కూడా అంతే నేరమని భారతీయ చట్టాల ద్వారా తెలుస్తుంది. భారతదేశంలో నకిలీ కరెన్సీని ఉపయోగించడం, తయారు చేయడం, చలామణి చేయడం లేదా కలిగి ఉండటం వంటి వాటిని తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తారు. నకిలీ నోటు తయారు చేసినా, చలామణి చేసినా భారత శిక్షాస్మృతి (ఐపీసీ) ప్రకారం పలు శిక్షలను విధించడంతో పాటు జరిమానా కూడా కట్టాల్సి ఉంటుంది. ఐపీసీలోని సెక్షన్ 489 ఏ ప్రకారం నకిలీ నోట్లను తయారు చేస్తే జీవిత ఖైదు, 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. అలాగే సెక్షన్ 489 బీ ప్రకారం నకిలీ నోట్లను ఉపయోగించడం లేదా చలామణి చేయడానికి ప్రయత్నించినా జీవిత ఖైదు, 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. సెక్షన్ 489 సీపీ నకిలీ నోట్లు అని తెలిసి ఎవరైనా వ్యక్తి వాటిని వారి దగ్గరే ఉంచుకుంటే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. అలాగే సెక్షన్ 489డీ ప్రకారం నకిలీ నోట్లను ముద్రించడానికి పరికరాలు లేదా ప్లేట్లను తయారు చేయడం లేదా కలిగి ఉంటే దీనికి జీవిత ఖైదు లేదా 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. అయితే సెక్షన్ 489 ఈ నిజమైన కరెన్సీ నోట్లను పోలిన ప్రకటనలు, పత్రాలు లేదా సామగ్రిని ముద్రిస్తే దీనికి 6 నెలల వరకు జైలు శిక్ష, జరిమానా రెండూ విధించవచ్చు. దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో నకిలీ నోట్లను ఉపయోగిస్తుంటే ఉగ్రవాద నిరోధక



చట్టాల (యుఎపిఎ, పిఎంఎల్ఎ) కింద కూడా చర్యలు తీసుకోవచ్చు. నకిలీ కరెన్సీకి సంబంధించిన కేసులను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)చట్టం, 1934 కింద దర్యాప్తు చేయవచ్చు. అనుకోకుండా మీ దగ్గర ఉన్న సొమ్ములో నకిలీ నోట్ వస్తే వెంటనే సమీపంలోని బ్యాంకు లేదా పోలీసులకు తెలియ జేయాల్సి ఉంటుంది. నకిలీ నోటును మరెవరికీ ఇవ్వడం, ఉపయోగించడం మానుకోవాలి. ఎందుకంటే ఇది కూడా నేరం. బ్యాంకు ఆ నకిలీ నోటును స్వాధీనం చేసుకుని పోలీసులకు, ఆర్‌బీఐకు తెలియ జేస్తుంది.

# బీమాపై పెరుగుతున్న ధీమా..

**ముంబై, ఫిబ్రవరి 16:** ఇటీవల ఓ తెలుగు సినిమాలో చెప్పినట్టు రోడ్డు ప్రమాదం అంటే ఓ వ్యక్తి రోడ్డుపై పడడం కాదు. ఓ కుటుంబం రోడ్డున పడడం అని. ఇంటి పెద్ద లేకపోతే ఆ కుటుంబ పరిస్థితి ఎంత దుర్భరంగా ఉంటుందో? అందరికీ తెలుసు. ఇలాంటి సందర్భంలో వారికి భరోసా కల్పించేందుకు వివిధ బీమా పాలసీలు అందుబాటులో ఉంటున్నాయి. ముఖ్యంగా వాహనం కొనుగోలు చేసినప్పుడే తప్పనిసరిగా ఇన్సూరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ క్లెయిమ్స్ చేసే వారి సంఖ్య పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. దేశంలో పెరిగిన డిజిటల్ విప్లవంతో మోటార్ బీమా విషయంలో ఆన్‌లైన్ క్లెయిమ్ సెటిల్మెంట్ పాలసీదారులకు అదనపు సౌకర్యాన్ని అందిస్తుంది. ఆన్‌లైన్ ప్రక్రియలో మీ స్మార్ట్‌ఫోన్‌లో కొన్ని క్లిక్‌లతో మీరు మీ వాహన ప్రమాద విషయాన్ని బీమా కంపెనీకు నివేదించవచ్చు. మీ వాహన, ప్రాణ నష్టం ఫోటోలు, మీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, మీ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చు. బీమా సంస్థలు కూడా మీ క్లెయిమ్ ను డిజిటల్‌గా ప్రాసెస్ చేస్తాయి. మిమ్మల్ని సమీపంలోని నెట్‌వర్క్ గ్యారేజీకి వెళ్లమని, మరమ్మతులు వెంటనే ప్రారంభించేలా బీమా కంపెనీలు ఇటీవల చర్యలు తీసుకుంటున్నాయి. భారత ప్రభుత్వం కూడా బీమా రంగంలో డిజిటలైజేషన్ ప్రయోజనాలను గుర్తించింది. 2024లో ఆన్‌లైన్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి అనేక నియంత్రణ కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. బీమా నియంత్రణ, అభివృద్ధి అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) బీమా సంస్థలు సజావుగా డిజిటల్ పరిష్కారాలను అందించాలని, వేగవంతమైన క్లెయిమ్ ప్రాసెసింగ్, కస్టమర్ సంతృప్తిని నిర్ధారించాలని మార్గదర్శకాలను రూపొందించింది. ఈ నిబంధనలు బీమా సంస్థలు డేటా విశ్లేషణలు, ఏఐ ఆధారిత సాధనాలను నష్ట అంచనా కోసం స్వీకరించడానికి, మానవ తప్పిదాలను మరింత తగ్గించడానికి మరియు పరిష్కారాలను వేగవంతం చేయడానికి ప్రోత్సహిస్తాయి. 2024లో మోటారు బీమాలో సంస్కరణలు సర్వే నివేదిక అందిన ఏడు రోజుల్లోపు క్లెయిమ్‌ల పరిష్కారాన్ని తప్పనిసరి చేయడంతో 24 గంటల్లోపు సర్వేయర్లను కేటాయించడం వంటివి ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps